THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 25th September, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at nine of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

1. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS

Restrictions on admissions into lower forms

248.

*295 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have placed any restrictions on admissions into the lower forms of the Secondary Schools;

(b) if so, what are the details of those restrictions; and

(c) whether the same restrictions apply to students in Higher Elementary Schools also?

THE HON. Dr. B. GOPALA REDDI:—

(a) The answer is in the affirmative.

(b) A copy of G. O.* Ms. No. 192, Education dated the 28th January 1956 in which restrictions on admissions into the lower forms of the secondary schools have been imposed is placed on the table of the House.

(c) These restrictions do not apply to admissions into the Higher Elementary Schools.

SRI VAVILALA GOPALA KRISHNAYYA:— రాష్ట్రము లో Higher Elementary Schools లో ఎవరైతే 8 వ తరగతి వరకు చదివి, Public Examination కు వెళ్ళి fail అయినారో, వారు ఇక లాభములేదని Secondary Education కు వెళ్ళితే, మరల I form చదువవలసిందని కొన్ని చోట్లలో నిర్బంధము చేస్తున్నారు. ఇది చాలాఅన్యాయముగా ఉంటున్నది. అందు వల్ల వారు regularly organised Government Schools లో III form లో చేరి

* Vide appendix I at page 165 infra.

చదువటానికి వీలుగా, రూల్సును మార్పుచేస్తూ, ఏదైనా ఆర్డరు ప్రభుత్వం పంపిస్తుందా ? లేకపోతే యింకా ఏదైనా వేరే ఆర్డర్లు పంపిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— Higher Elementary Schools లో కొన్నిచోట్ల English ఉన్నది. కొన్ని చోట్లలో లేదు. బహుశః ఆ విద్యార్థులు ఇంగ్లీషు లేని స్కూల్సులో చదివిఉంటారనుకుంటాను. I form నుంచి ఇంగ్లీషు చదువవలసి ఉంటుంది గనుక, వారు ఇంగ్లీషు చదివిఉండరు గనుక, I form నుంచి చదువమని కోరిఉంటారు. ఆయన ఇంగ్లీషుభాష చదివిఉన్నట్లయితే, ఒకవేళ fail అయినప్పటికినీ, III form లో చేర్చుకుంటారు. Fail అయినవారిని III form లో చేర్చుకుని ఉన్నారు.

SRI N. K. LINGAM :—అధ్యక్షా, High Schools లో III form యొక్క standard కంటె, Higher Elementary Schools లో 8th standard ఎక్కువగా ఉంటున్నది. అందుచేత వాళ్లు fail అయినంత మాత్రాన మరల Ist form లో చేరమని చెప్పడము ఏమంత సమంజసముగా లేదు. కాబట్టి వారిని III form లోనే చేర్చుకుని, కావాలంటే ఇంగ్లీషు నేర్చుకోవలసిందిగా ఒక G. O. ను pass చేసిపంపిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—నేను చెప్పినట్లు వాళ్లు ఇంగ్లీషు ఉన్న స్కూల్సు నుంచి వస్తే, III form లో చేర్చుకుంటారు. ఇంగ్లీషు లేనటువంటి స్కూల్సు నుంచి వస్తే, I form లో చేర్చుకోవలసి ఉంటుంది. అంతే కాని fail అయిన వారిని, ఇంగ్లీషు రానివారిని III form లో చేర్చుకుని, ఇంగ్లీషు private గా చెప్పడానికి వీలు ఉండదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ విధానము చాలా అన్యాయము కలుగ జేస్తున్నది. ఆ విద్యార్థి పైదాకా వెళ్లి, Public Examination లో తప్పితే వారికి ఇంగ్లీషు లేదనే కారణముతోటి, మరల I form నుంచి చదువమని అంటే, అది చాలా అన్యాయమనే అంటాను. కావాలంటే మరొకటి చెప్పవచ్చును. అది యేమిటంటే, I form పూర్తి చేసేటప్పటికి, ఆ standard కు రాకపోతే, మేము ఆపవలసి వస్తుందేమోనని చెబితే, అప్పుడు ఆ విద్యార్థి ఏ ప్రైవేటు ట్యూషనో చెప్పించుకుని తంటాలు పడుకుంటాడు గదా ! (Interruption)

Mr. SPEAKER :—You are speaking; You are not putting a question. Please put a question. Don't putforth an argument and a plea.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నేను చెప్పేది నా opinion కాదు. ఆ విధంగా ప్రభుత్వం చేస్తుందా అనే, నా point.

25th September 1956]

Mr. SPEAKER :—The question has already been answered. Those who have not studied English cannot be admitted to III Form and it is a categorical answer by the Hon. Chief Minister.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నేను చెప్పేది యేమిటంటే, ఆ విద్యార్థి ఇంగ్లీషు చదువుతానంటే, ఆ షరతుమీదనైనా I form లో చేరమనే question లేకుండా, III form లో చేర్చుకోటానికి వీలు కలుగజేస్తారా? నా point అదే.

(No answer)

SRI A. KALESWARA RAO :—పల్లెటూళ్ళలో చాలామంది పేద విద్యార్థులు Higher Elementary Schools లో చదువుతున్నారు. దానికి పై విద్య కావలసినవారు ఎవరైనా ఇంగ్లీషు private గా చదువుకుని ఉంటే అట్టివాళ్ళకు ఒక పరీక్ష పెట్టించి, వారికి తగిన standard ఉంటే, అప్పుడైనా వారిని III form లో చేర్చుకోటానికి ప్రభుత్వము ఆలోచిస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—కావలసిన Conditions అన్నీ fulfil చేస్తే, అప్పుడు అలాంటి విద్యార్థిని III form లోనే చేర్చుకునితీరాలి. అసలు ఆ విద్యార్థి 8th standard pass అయివస్తే, అతనిని న్యాయముగా IV form లో చేర్చుకోవాలి. English తోటి 8th Standard pass అయివుంటే, IV form లోనే చేర్చుకుంటున్నారు. Fail అయిఉంటేమాత్రము III form లో చేర్చుకుంటారు. కాని ఇంగ్లీషుమాత్రము వచ్చి ఉండాలి. ఆ విధముగా కాకుండా, ఇంగ్లీషులో బొత్తిగా ఎ, బి, సి, డి లే రాకుండాఉండి 8th Standard pass అయి వస్తే కూడా, అతనిని I form లోనే చేర్చుకుంటారు.

Mr. SPEAKER :—The Member wants whether a private examination can be held for English alone.

THE HON Dr. B. GOPALA REDDI :— అది వీలు కాదండి.

SRI S. VEMAYYA :— ఇంగ్లీషు చదువుకున్నవారు మాత్రము III Form లోగాని, IV Form లోగాని చేరటానికి వీలు అవుతున్నది. కాని ఇంగ్లీషు రానివారు 8th Standard తోటి ముగించు కుంటున్నప్పుడు Higher grade వారి కొరకు, అనగా ఇంగ్లీషు రానివారికొరకు దీర్ఘకాలముగా continue చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON Dr. B. GOPALA REDDI :— Higher grade అనేది లేకుండా ఏవో కొన్నిచోట్లలోతప్ప అన్నీ abolish అయిపోయినట్లే. ఇంకా అక్కడక్కడ కొద్దిగా ఉన్నవి. తెనాలిలో ఒకటి, అనంతపురంలో ఒకటి, యింకా Agency ప్రాంతాలలోనూ ఉన్నవి. గుంటూరులో ఒకస్కూలు మహమ్మదీయులకు

ఉన్నది. ఈ విధంగా అన్నీచేరి అయిదారుకన్న ఎక్కువ లేవు. కాబట్టి ఈ Higher grade అనేది abolish చేసినప్పుడు, మరల దానిని తెచ్చిపెట్టటానికి గౌరవ సభ్యులు ప్రయత్నించడము సబబు కాదు.

SRI K. SUBBA RAO :—ఈ సంవత్సరము విద్యార్థులకు III form వరకు School fees లేకుండా చేసిన విధానము ప్రారంభించి చేస్తున్నారు. కాబట్టి యీ Higher Grade Elementary Schools, Middle Schools అనేవి యీ రెండూ కూడా లేకుండా పూర్తిగా abolish చేసి రెంటినీ ఒకటిగా ఉండే పరిస్థితి లోనికి తీసుకుని రావటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇది చాలా పెద్ద విషయము. దాదాపు 700 పైచిల్లర యిటువంటి Higher Elementary Schools ఉన్నవి. వాటి నన్నింటినీ ఒకేసారిగా Middle Schools గా మార్చాలంటే, వాటికి ఇంగ్లీషు వచ్చిన ఉపాధ్యాయులు, కావలసి ఉంటారు. కాబట్టి యీ Higher Elementary Schools నే ఉంచి, అందులో తెలుగు ఎక్కువగా చెప్పటానికి, syllabus కూడా మార్చడం ప్రభుత్వ ఆలోచన ఉన్నది. ఏమైనప్పటికినీ, యిది చాలా పెద్ద సమస్య. కాబట్టి ప్రస్తుతము నేను off-hand గా ఏమీ చెప్పలేకుండా ఉన్నాను.

SRI T. JIYYAR DAS :— అధ్యక్షా, ఈ Higher Elementary Schools లో చెప్పే విద్యాబోధనగురించి standard పెంచాలని, ఎక్కువ పటిష్టము చేయాలనే ముఖ్యమంత్రిగారి యొక్క ఆశయము. అయితే దానికి ఒక ప్రతిబంధకము ఉన్నది. High Schools లో III form వరకు school fees లేకుండా చేసే ఉద్యమము ప్రారంభిస్తూ, దానికి VIII std. అంతిమ పరీక్షకు Public Examination అనేది ఏర్పాటుచేశారు. ఈ Examination కు భయపడి విద్యార్థులు రాకుండా High Schools కే వెళ్లుతున్నారు. ఈ నిర్బంధము లేకుండా, యీ Public Examination అనేది abolish చేసి, వారు అనుకున్న ప్రకారము పూర్వమున్న ఇంగ్లీషుభాషాభ్యసనముతో 8th standard pass చేసి వస్తే, వారు సరాసరి IV form లో direct గా చేరేటట్లుగా సదుపాయము ప్రభుత్వము కల్పిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— గౌరవసభ్యులు అడిగేది చూస్తే యీ Higher Elementary Schools అన్నింటినీ Middle Schools గా మార్చమనేనా ?

SRI T. JIYYAR DAS :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇటీవల యీ Higher Elementary Schools లో కనీసము 19 periods గాని, లేకపోతే 12 periods గాని తెలుగు subject కొరకు ప్రవేశపెట్టాలని, అక్కడ తెలుగు చెప్పే

ఉపాధ్యాయులకు గాని, తెలుగు నేర్చుకునే విద్యార్థులకుగాని తెలుగుభాషే స్పష్ట ముగాచెప్పేటట్లుగా ఏర్పాటుచేయాలని సంకల్పించారు. అదే గనుక వారి ప్రధాన సంకల్పము అయితే III form వరకు తెలుగు మాత్రమే చదువుకొనటానికి వచ్చే వారికి English భాషలో Public Examination అనేది లేకుండా రద్దుచేసి, వారికి సరాసరి యీ విద్యాజ్ఞానముతోనే IV form లో చేర్చుకునేటట్లుగా ఏర్పాటు చేస్తారా ?

Mr. SPEAKER :— The question is not regarding Secondary Schools and Higher Elementary Schools. The question is about the restriction on admissions into the lower forms of the Secondary Schools.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇది చాలా పెద్దసమస్య. దీనిని చాలా దీర్ఘంగా ఆలోచించవలసి యున్నది.

Channel from Pulikalava to Toopli tank.

249.
* 120 Q. SRI P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to excavate a new supply channel from Pulikalava to Toopli tank in Gudur taluk ;

(b) whether the Government have received any Mahazar requesting the Government to excavate supply channel from Pulikalava to Yellaseri tank in Sullurpet taluk (Nellore district) ; and

(c) if the answer to clause (b) is in the affirmative, the action taken by the Government so far ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Government considered the scheme and dropped it as it would adversely affect the existing ayacut under the Pulikalva, to a tune of 4000 acres.

(b) The answer in the affirmative.

(c) It has been proposed to gauge the flow in the Pulikalva and Swarnamukhi for two or three years befere the scheme is taken up for detailed investigation.

Increase of kists on lands.

250.
* 272 Q : SRI S. RANGANATHA MUDALIAR :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that orders were recently issued to increase the kists on certain lands owned by the ryots of Bokkisampalayam and

other villages in Chittoor district, taken over by the Government under Madras Act XXVI of 1948, with retrospective effect from the fasli 1360;

(b) if so, the provision of law under which the rents were ordered to be so enhanced;

(c) Whether any notice was given to the ryots concerned regarding the proposed enhancement;

(d) whether there was any enquiry held about the propriety or legality of such an enhancement; and

(e) whether the demand for enhanced kist now made is not against the provisions of section 2, clause 3, Explanation I of Act XXX of 1947?

THE HON. SRI. K. CHANDRAMOULI :—

Clauses (a) and (b) :—The answer is in the negative. The lands n question being post-settlement minor inams, no assessment under section 23 of the Estates Abolition Act read with section 17 thereof, was collected on them since fasli 1360, pending disposal of an appeal in the Supreme Court against the decision of the High Court in C. M. P. No. 8302/50, dated 4-4-1952, disallowing such a levy. The appeal was disposed of in October 1955, upholding the right of levy of the assessment, and hence collection of the assessment on such inams was resumed this year resulting thereby in the collection cf several years' arrears.

Clauses (c) and (d) :—No notice or enquiry is necessary in such cases.

Clasuse (e) :—The answear is in the negative.

SRI S. RANGANATHA MUDALIAR :— Will the Government be pleased to order collection of these arrears in easy instalments instead of in a lumpsum, having regarded for the hard condition of the ryots?

TAE HON SRI K. CHANDRAMOULI :— We will consider the matter. There are cases of arrears of 6 years' and 7 years' collections or something like that. We wlll consider that matter and see what help could be given.

SRI S. RANGANATHA MUDALIAR :— Will the Hon. Chief Minister also look into this matter and sanction colleetion of arrears in easy instalments?

(No reply)

SRI R. B. RAMAKRISHNA RAJU :— 1957 ఫసలీ మొదలుకొని అడుగుతున్నారంటే Supreme Court తీర్మానము అయినతరువాత, 1965 ఫసలీ

వరకు అడుగు తున్నారు. అంటే 9 సంవత్సరాల శిస్తు, మామూలు శిస్తులు ఒక్క సారి కట్టమని నిర్బంధము చేస్తున్నారు. ఆవిషయమై గవర్నమెంటువారు ఏదైనా సదుపాయము చేస్తే బాగా ఉంటుంది. సంవత్సరం, సంవత్సరం ఒకటొకటిగా తీసుకొంటే ఆక్షేపణ ఉండదు. ఈ సంవత్సరం కిస్తుతోకూడా ఒక సంవత్సరముది తీసుకోండి.

THE HON SRI K. CHANDRA MOULI :— 3 instalments అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది ఆలోచన చేస్తాము.

Drinking water wells in Rural areas.

251.

* 205 Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the work turned out by the Sanitary Engineering Department so far from its inception in the State for the provision of drinking water wells in Rural areas?

THE HON. SRI K. VENKATRAO :—A notice * is placed on the table of the House.

వివరములు అన్నీ బల్లమీద పెట్టబడ్డాయి.

SRI S. VEMAYYA :— ఇక్కడ ఇచ్చిన వివరాలలో విశాఖపట్నం, మాచర్ల, పత్తికొండ మాత్రమే ఇచ్చారు. రాష్ట్రములో అన్ని చోట్లాకూడా దీనిని విస్తరింప జేసి పురోగమించడానికి ప్రభుత్వము ఎంత కైము తీసుకుంటుంది ?

THE HON. SRI K. VENKATA RAO :—చాలా రోజులు పడుతుంది.

SRI S. VEMAYYA :—అక్కడ Boring wells తీస్తున్నారని తెలుస్తున్నది. అంతకు ముందు ఉన్న Boring wells material అంతా ఉపయోగపడడము లేదు. దానిని గురించి ఏమైనా చర్య తీసుకుంటుందా ప్రభుత్వము ?

THE HON. SRI K. VENKATA RAO :—తీసుకునే చర్యలు అన్నీ దానిలోనే ఉన్నవి. బాగా ఉన్న Bore wells ఇదివరకే ఉంటే కొంచెం boring చేసి అయినా బాగుచేస్తారు.

Insurance Scheme in Industrial Centres.

252.

* 577 Q :—SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) the number of Industrial Centres in the State wherein Insurance Scheme is implemented;

---

* Vide appendix II at page 167 infra.

[25th September 1956.

(b) the names of those Centres; and

(c) the number of labourers who will be benefitted by this Scheme?

THE HON. SRI G. LATCHANNA :

(a) Seven.

(b) 1. Guntur
2. Mangalagiri
3. Vijayawada
4. Eluru
5. Visakhapatnam
6. Chittivalasa
7. Nellimarla

(c) About 15,000.

(ఎ) 7.

(బి) గుంటూరు, మంగళగిరి, బెజవాడ, ఏలూరు, విశాఖపట్నం, చిట్టివలస, నెల్లిమర్ల.

(సి) సుమారు 15,000 మంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఏ ఏ సౌకర్యములు ఇస్తూఉన్నారు?

TEE HON. SRI G. LATCHANNA :— Medical benefits అంటే వారికి ఏమైనా జబ్బులు వస్తే ఉచితముగా మందులు, ఉచితముగా పరీక్షలు చెయ్యబడుతవి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— విశాఖపట్నంలో intorduce చెయ్యడానికి ప్రయత్నం చేసి మానుకున్నారు. నిజమేనా?

THE HON. SRI G. LATCHANNA :— ఇప్పుడు చదివిన ఏడు పేర్లలో విశాఖపట్టణం ఉంది. విశాఖపట్నంకు లేకుండా మానుకోనడము కాదు.

SRI P. KOTIAH :—ఈ ప్రణాళిక ఏఏ పరిశ్రమలకు వర్తిస్తుంది.

THE HON. SRI G. LATCHANNA:–మొత్తం Industrial Labour కు అంతకు వర్తిస్తుంది. Notify చేసిన వాటికి వర్తిస్తుంది.

SRI S. VEMAYYA :— అన్ని జిల్లాలలో వర్తింపచెయ్యడానికి selection ఏ ఏ ప్రాతి పదికల మీద జరిగింది?

THE HON. SRI G. LATCHANNA :— ప్రాతిపదిక దీనికి ప్రత్యేకముగా ఏమీ లేదు. ఇది క్రొత్తగా వచ్చిన బిల్లు. కొన్ని సెంటర్లకు ఇప్పుడుఅమలుచేసి

2t5h September 1956]

వాటి అనుభవము తీసుకొని, ఇంకా కొన్ని సెంటర్లలో అమలు జరిపే అలోచన ఉన్నది. రాజమండ్రి, అనకాపల్లి, గుంతకల్లు, కర్నూలు, ఆదోనిలలో కూడా ఇది వచ్చే ఏడాది ప్రవేశ పెట్టవలెనని ఆలోచిస్తున్నాము.

SRI B. APPA RAO :—ఈ స్కీము సింధియావర్కర్సు అక్కర లేదని చెప్పారు. అట్లాగనే ఇంకా కొన్నిచోట్లనుంచి agitation రావచ్చును. నిర్బంధముగా అమలు పరచేదానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—Industrial Labour అంతకూ వర్తించాలని కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సలహా సంప్రతింపులతో దానిని విస్తరింప చెయ్యడము దీని విధానము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—వారు కోరలేదంటే నడుస్తున్న పద్ధతికి ఇబ్బంది వస్తుందని, అటువంటిదేమైనా ఉంటే తొలగిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— తొలగించతగ్గవి ఏమైనా ఉంటే ప్రభుత్వం తప్పకుండా తొలగిస్తుంది.

Extension of Gujjanagundla-Old Guntur City Bus Service up to Uppalapadu village.

253.

* 755 Q: SRI B. V. SIVAIAH :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state:

(a) whether the Government have received any representation for extension of Gujjanagundla-Old Guntur City Bus Service up to Uppalapadu village on Guntur-Tenali Road;

(b) whether it is a fact that the Regional Transport Authority, Guntur sanctioned the extension and subsequently dropped the proposal;

(c) if so, the reasons therefor; and

(d) whether the Government propose to sanction the said extension in view of the assurance given by the Hon. Minister?

THE HON. SRI D. SANJEEVAYYA :—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) As the Chairman. Central Road Traffic Board did not accord his prior approval for the proposal of the Regional Transport Authority, Guntur, for varying the route, Gujjanagundla to Old Guntur upto Uppalapadu as the said route was varied by that time in some other

direction, the proposal of the Regional Transport Authority did not materialise and accordingly it had to be dropped.

(d) As sufficient transport facilities have been provided between Uppalapadu village and Guntur town and as additional transport facilities have been afforded from 27-7-1956 by allowing 2 more buses running on the route, Guntur-Tenali to do shuttle trips betwcen Guntur-Uppalapadu, there is no need to sanction the extension for the present.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—తెనాలి - గుంటూరు Buses పూర్తిగా వెళుతాయి. ఖాళీ ఉండదు. ప్రూడు మైళ్ళు ఉన్నపుడు Passengers కు కష్టముగానే ఉంటూఉన్నది. Town Bus extend చేస్తే convenience ఉంటుందని స్పష్టపడుతున్నది. అది ఆలోచిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— అసలు తెనాలి-ఉప్పలపాడుకు 4 బస్సులు run చేస్తున్నవి. Each Bus has got. capacity of 45 seats. 27-7-56 నుంచి ఇంకో రెండు బస్సులు ఇచ్చినాము. కాబట్టి 6 Buses run అగుచున్నవి. కావలసివస్తే ఆలోచన చేస్తాము.

Temporary Presidents to the Village Panchayats in Razole taluk.

254.

* 446 Q: SRI A. VENKATRAMA RAJU :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) whether the Government have received any complaints alleging partiality against the District Panchayat Officer in nominating temporary Presidents to the Village Panchayats in Razole taluk of East Godavari district ;

(b) whether any suggestions have been received either by the Government or the District Panchayat Officer that it is advisable to nominate the ex-Presidents as temporary Presidents in case they are re-elected as members ; and

(c) whether the Government are aware of the fact that, though the District Panchayat Officer, East Godavari, agreed that the above procedure was good, issued orders to the contrary ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) A cryptic telegram was received on 27-5-56 but was not followed by any detailed petition.

(b) A suggestion was received by the Government. Government had taken adequate steps to ensure proper selection. A copy of the instructions *(G. O. Ms. No. 931 L. A. dated 27th June, 1956) issued by the Government regarding the appointment of temporary Presidents by the District Panchyat Officers is placed on the table of the House.

* Vide appendix III at page 169 infra.

(c) The Government have no information.

SRI M. VENKATA RAJU :— తమరు చదివిన G. O. కు భిన్నంగా పొన్నూరులో appoint చేశారు. ఎందువల్ల చేశారు ?

TAE HON SRI A. B. NAGESWARA RAO :— ఇది రాజోలు తాలూకాకు సంబంధించిన ప్రశ్న. అందుచేత వేరే ప్రశ్న వేయండి.

SRI M. VENKATA RAJU :— G. O. అంటే రాష్ట్రం మొత్తానికి ఒకటేకదా ? ఆ G. O. కు భిన్నంగా ఎందుకు చేశారని అడగడానికి రాజోలు తాలూకా కాకపోతే ఏమి ?

THE HON SRI A. B. NAGESWARA RAO :—పొన్నూరు కాబట్టి వేరే ప్రశ్న వేయాలని అంటున్నాను.

SRI P. KOTAYYA :— Temporary Presidents గురించి G. O. లో చెప్పినది చెల్లదని హైకోర్టువారు చెప్పారు. ఈ విషయమై పరిశీలన చేస్తున్నారా ?

THE HON SRI A. B. NAGESWARA RAO :—చెల్లదని మాకు information లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఒకసారి temporary President ను appoint చేస్తే, ఆయన charge తీసుకోకూడదని పొన్నూరు విషయంలో హైకోర్టు stay ఇచ్చిన సంగతి తెలుసునా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—పొన్నూరు విషయమై వేరేప్రశ్న వేయాలని చెప్పాను.

SRI P. N. APPA RAO :—పిఠాపురంలో temporary president ను వేసి తిరిగి మార్చారు. దానిమీద writ వచ్చింది. ఏ action తీసుకున్నారు ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—వేరే ప్రశ్న వేయండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఒక రూలుప్రకారం నడుస్తున్నాము అని చెప్పారు. ఆ rule పొన్నూరు విషయంలో Violate అయినది అంటే పొన్నూరు విషయం వేరు అంటే ఎట్లా ?

THE HON. SRI A. B. NAGESWARARAO :— దీనికి supplementary గా కాకుండా వేరే ప్రశ్న వేయాలని చెబుతున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఒక ప్రశ్న వచ్చింది. ఆ ప్రశ్న విషయంలో వచ్చిన rule violate అయినది కనుక similiarity ఉన్నదని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :— It is for me to decide whether a supplementary question is necessary or not. It is not for the Member to give a ruling.

THE HON. SRI A. B. NAGESWARARAO :— Supplementaries కూడదని కాదు. జవాబు ఇపుడు difinite గా కావాలంటే వేరే ప్రశ్న వేయాలి అన్నాను. వచ్చిన petitions అన్నీ ఆలోచిస్తాము.

Selection of members for Marketing Committees.

255.

* 378 Q : SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) the basis on which the members of the Marketing Committees in the districts have been selected ; and

(b) the functions of those Committees ?

THE HON. K. OBULA REDDI :—

(a) Members are nominated to Market Committess by taking into consideration their reputation, antecedents etc., and also their experience in the production of and trading in notified commercial crop or crops in the district.

(b) The main functions of the Committees are to enforce the provisions of the Madras Commercial Crops Markets Act, 1933 and the rules and by-laws made thereunder and to establish markets providing facilities for the purchase and sale of the notified crops in the district.

SRI P. VENKATASUBBAYYA :— మార్కెటింగ్ కమిటీలలో ప్రసిడెంటుగా ఉన్నవారు ఆఫీసులు, జవానులు పెట్టుకుని ఉన్నారు. వారికి ఇచ్చే remuneration ఎట్లా meet అవుతారు ?

THE HON. SRI K. OBULA REDDI :— వేరే ప్రశ్న వేయండి.

SRI S. NARAYANAPPA :— అనంతపురం జిల్లా మార్కెటింగ్ సొసైటీ non-official మెంబరుగా ప్రభుత్వం తరఫున ఎవరిని నియమించారు ? పేర్లు చెబుతారా ? ఏ పద్ధతిమీద వేశారు ?

THE HON. SRI K. OBULA REDDI :— వేరే ప్రశ్న వేయండి.

25th September 1956]

Study of Sanskrit in High Schools.

256.

* 296 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state the special facilities created to encourage the study of Sanskrit in High Schools and the names of the High Schools where those facilities are provided?

THE HON. Dr. B. GOPAL REDDI:—A statement * is laid on the table of the House.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— వారికి ఏ సౌకర్యాలు ఇస్తున్నారని అడిగాము. జాబితా మాత్రం ఉన్నది. ఏ సౌకర్యాలు ఇచ్చినది అందులో కనిపించడం లేదు.

THE HON. Dr. B. GOPALA REDDI:—గవర్నమెంటుకుకు సంబంధించినంతవరకు విజయనగరం Sanskrit College కి మాత్రం scholarships ఇవ్వడానికి రు. 1000 లు మంజూరై వున్నది. అంతకు మించి ప్రత్యేకంగా ఏమీ ఇవ్వడం లేదు. తిరుపతి దేవస్థానంవారు సంస్కృతం చదివేవారికి scholarships యిస్తూ భోజనంకూడా పెడుతున్నారు.

Mr. SPEAKER:— What concessions the Government have provided is contained in the last paragraph of the statement.

SRI A. KALESWARA RAO:— సంస్కృతం మీద మంత్రులు emphasis చేస్తున్నారు. భోజనం కూడా పెడతాం అంటున్నారు. ఆ statement సరిఅయినది అవునో కాదో తెలియదు. అంతా తమాషా కావచ్చు. ఏమైనా చాలా ప్రాముఖ్యం ఇస్తున్నారు. ప్రతి High School లోను సంస్కృత పండితుడు ఉండి తీరాలనే నిర్బంధం ప్రభుత్వం చేస్తే ఇక ముందు సంస్కృతం గట్టిగా చెప్పడానికి అవకాశం వస్తుందేమో ప్రభుత్వం యోచిస్తారా?

THE HON. Dr. GOPALA REDDI:— ఇప్పుడు ౬౬౩ High Schools ఉన్నాయి. ౯౩ High Schools లో సంస్కృత పండితులున్నారు. అన్ని స్కూళ్లలోను పండితులను పెట్టాలి అంటే ఆర్థిక సంక్షేపంవల్ల జిల్లా బోర్డులకు ప్రభుత్వానికి కష్టంగా ఉంటుంది. ఆ విధంగా పెడితే సంస్కృతం నేర్చుకునే విద్యార్థులు ఒకసారి దొరక్కపోనూ వచ్చుకూడా. అందుచేత క్రమంగా చేయాలని చూస్తున్నాము. ఈ సంవత్సరం 11 స్కూళ్లలో సంస్కృత పండితులను పెట్టాలని, దానికి అయ్యేఖర్చు మూడు సంవత్సరాలవరకు ప్రభుత్వమే భరిస్తుందని వ్రాశాము.

* Vide appendix IV at page 170 infra.

SRI T. JIYYAR DAS :— Study of Sanskrit in High Schools అన్నారు. మామూలు High Schools కాకుండా Oriental High Schools కూడా ఉన్నాయి. వారికి ఇచ్చే difference of tuition fees 50% pay చేయాలని మిగతాది ఆమోదించడానికి వీల్లేదని ఉత్తరువులు వేశారు. దానిని పూర్తిగా యిస్తే మడి మాన్యాలు ఇచ్చినట్లు భావిస్తాం. Oriental High Schools లో కూడా First form నుంచి fees కట్టనవసరంలేదని అన్నారు. 5 వ ఫారంవరకు చేయవచ్చుననే ఉద్యమం బయలుదేరింది. Single handed గా manage చేసే సంస్థలు చాలా ఉన్నాయి. పంతుళ్ళ జీతాలు ఇచ్చుకోవటమే కాకుండా School fees కూడా collect చేయడం లేదు. 50% tuition fees మాత్రం monthly pay చేయాలని అన్నారు. cent per-cent monthly pay చేస్తారా ?

THE HON Dr. B. GOPALA REDDI :— ఆలోచిస్తాము.

SRI S. VEMAYYA :— Optional subject గానో లేక compulsory గానో కొన్ని Institutions లో పెట్టడానికి ఆలోచిస్తారా ?

THE HON Dr. B. GOPALA REDDI :— ఇదిఅంతా Compulsory scheme, Oriental Schools వారికి compulsory గానే ఉంటుంది.

Mr. SPEAKER :—Questions 257 and 258 relate to the same subject and they may be taken up together.

Study of Sanskrit in the State

257.

* 366 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state the schemes which the Andhra Government propose to implement for encouraging the study of Sanskrit in Andhra ?

THE HON. Dr. B. GOPALA REDDI :—The attention of the Member is invited to the Statement laid on the Table of the House in reply to starred question 296 by Sri Vavilala Gopalakrishnayya, M. L. A., regarding the special facilities provided to encourage the study of Sanskrit in the High Schools in the State. The Andhra University has started Honours Courses in Sanskrit from the Academic year 1956-57. This Government have agreed to pay half grant to the Andhra University in respect of the staff to be employed for the Hons. course.

Honours Course in Sanskrit in Andhra University

258.
*547 Q: SRI M. NAGI REDDI:—Will the Hon. the Chief Minister be pleased to state whether the Government propose to introduce Honours Course in Sanskrit in the Andhra University for this Academic Year?

THE HON. Dr. B. GOPALA REDDI:—The Andhra University had introduced Sanskrit Honours Course from 1956-57 with financial assistance from Government.

SRI A. KALESAWARA RAO:—సంస్కృతం compulsory చేయాలని పెద్ద controversy లేవదీసి వద్దన్న వారందరిని శత్రువులుగా పరిగణించారు. అటువంటి సంస్కృతాన్ని compulsory చేయడానికి ఏమి steps తీసుకున్నారు? ప్రత్యేకమైన ఏస్కీము లేకుండ ఎందుకు ఈ controversy? యావత్తు రాష్ట్రానికి apply అయ్యే స్కీము ఏదైనా తయారు చేయిస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI:—దీనికి public opinion create చేసి, తగిన వాతావరణం కలిగిన తరువాత స్కీమును apply చేయాలి. లేకపోతే వ్యతిరేకత వస్తుందనే భయం ఉంది. Controversy వల్ల నష్టం ఏమీలేదు. దానివల్ల public opinion crystallise అవుతుందని ఆశిస్తున్నాము.

SRI G. NARSIMHA MURTHY:—అధ్యక్షా! అస్మిన్ సందర్భే ఏతావత్పర్యంతం రాష్ట్రాంతర్గత సంస్కృత పండితానాం ఆహ్వానంతు ప్రభుత్వం కిం ప్రయత్నం క్రియతేవ?

Mr. SPEAKER:—ప్రశ్న సంస్కృతంలో వేశినారేమిటి? ఒక విద్యామంత్రిగారికి తప్ప మరెవ్వరికి అర్థం కాలేదు.

SRI G. NARSIMHA MURTHY:—మంత్రిగారు సెలవు ఇచ్చిన ప్రయత్నాలలో ముఖ్యమైన ప్రయత్నం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సంస్కృత పండితులందరిని ఆహ్వానించి వారి సలహాలు ఏమైనా తీసుకోవడం కోసం ప్రయత్నం చేసిందా? లేకుంటే చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI:—పండితులందరిని ఒక్కసారిగా రావిస్తే జీతాలు ఎక్కువ చేయమని కోరుతారేమోనని భయంగా ఉంది. ఆభయం లేకుంటే వారందరిని ఆహ్వానించవచ్చును.

[25th September 1956

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు Sanskrit తీసుకొని Hons. Course pass అయిన వారికి ఉద్యోగాల విషయంలో సమానమైన ప్రతిపత్తి చూపిస్తారా ? లేక ఏమైన Discrimination ఉంటుందా?

THE HON. Dr. B. GOPALA REDDI :—Telugu (Hons), English (Hons) చదువుకొనేవాళ్లు అన్ని ఉద్యోగాలకు రావచ్చును. అట్లాగే Sanskrit (Hons) వారు Colleges లో Sanskrit Lecturers గ పోవచ్చును. లేక గవర్న మెంటు service లో ఏ service కు అయినా అందరి Hons. తో పాటు వారూ రావచ్చును.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Sanskrit లేక యితర Oriental languages లో Lecturers గా వెళ్ళినప్పుడు discrimination చూపిస్తున్నారు. ఆ discrimination లేకుండా చేస్తారా ?

THE HON Dr. B. GOPALA REDDI :— బహుశా గౌరవనీయులైన సభ్యులు Pandits సంగతి చెప్పుతున్నారేమో. Lecturer గ appoint అయినపుడు వాళ్లు, English గాని Telugu గాని లేక Sanskrit lecturer అయినా ఒకటే జీతం ఇస్తున్నారు. Telugu లో పండితులు అయినవారికి గాని, tutors కు గాని, వారందరకూకూడా వేర్వేరు జీతము లిస్తున్నారు.

SRI A. VENKATRAMA RAJU :— ప్రజాభిప్రాయం కోసం వేచి చూస్తున్నామని చెప్పారు. ఇప్పటికి వచ్చిన ప్రజాభిప్రాయం, మీ పథకానికి అనుకూలంగా ఉందా ? లేక వ్యతిరేకమా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—గౌరవనీయులైన సభ్యులు ఏమి అనుకొంటున్నారో దానికి వ్యతిరేకంగా ఉంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— University Course ప్రారంభించాం అని అన్నారే, ఆ students కు ప్రత్యేకంగా ఏమైనా సౌకర్యాలు ఇస్తున్నారా ? University లో ప్రత్యేకంగా Sanskrit (Hons) Course ఏర్పాటు చేస్తామని అన్నారు. వారికి ఏమన్నా ప్రత్యేకంగా సౌకర్యాలు ఇచ్చారా ? ఇప్పుడు ఈ సౌకర్యం క్రింద ఎంతమంది చేరారు ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అది University కి సంబంధించినది. ఏమిచేస్తున్నారో వారిని అడగవలెను. గవర్నమెంటుకు ఏమి ప్రత్యేకంగా లేదు. Andhra University కి దానికి అయ్యే ఖర్చులో సగం ఇస్తామని చెప్పి ఒప్పుకొన్నామని చెప్పినాను. తక్కిన విషయాలన్ని University వారే చూచుకొంటారు.

25th September 1956]

Sharing of the waters of the Tungabhadra High Level Canal.

259.

* 337 Q: SRI P. BASI REDDI:

SRI P. VENKATA SUBBAIAH:

SRI P. PARTHASARATHY:

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether any agreement has been reached between the Mysore and the Andhra Governments regarding the sharing of the High Level Canal waters of the Tungabhadra Reservoir;

(b) if so, the ratio in which the waters are to be shared between the two Governments;

(c) the original proposal of the Government in the matter, and the extent of ayacut in the two States thereunder;

(d) the extent of ayacut in the two States as per the agreement now reached between them; and

(e) the areas in the districts of Anantapur and Cuddapah that are expected to be irrigated as per the new agreement?

THE HON. SRI N. SANJEEVA REDDI:

(a) Yes.

(b) 65 : 35 between Andhra and Mysore.

(c) The total areas proposed to be irrigated in the two States of Mysore and Andhra are 80,000 and 3,00,000 acres respectively.

(d) Approximate ayacut in Mysore is 1,02,900 acres and in Andhra State is 2,77,100 acres inclusive of about 86,000 acres to be commended by Pennar flows.

(e) The exact distribution of the ayacut in the districts of Anantapur and Cuddapah with reference to the agreement now reached has not yet been finalised.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు ఈ agreemenet కు రావడం వల్ల మన ఆంధ్రలో irrigate కావలసినటువంటి ఆయకట్టు ఏమైనా తగ్గిందా ?

THE HON. SKI N. SANJEEVAREDDI :—Original గా మైసూరు రాష్ట్రానికి 80 వేలు ఉంటుందను కొన్నాము. ఇప్పుడు యీ agreement వల్ల

లక్షా రెండు వేల ఎకరాలు వస్తుందన్నాం. కాబట్టి ఒక 22 వేల ఎకరాలు ఎక్కువ వస్తుంది. ఆ proportion లో మనకు తగ్గుతుందన్నమాట. కాని, పెన్నారు నది నుండి water utilise చేసికొని extent మాత్రం తగ్గించుకోకుండా ఉండేటట్లుగా తుంగభద్ర ఎగువకాలవను ఉపయోగ పెట్టుకోవలెనని ప్రభుత్వంవారి అభిప్రాయం.

SRI S. VEMAYYA :—కడప, అనంతపురం జిల్లాలలో విస్తీర్ణం finalise కాలేదన్నారు. అది ఎంత కాలంలో finalise అవుతుందో తెలుసుకో వచ్చునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇది ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చును. మొదట original గ finalise అయింది. ఈ shares ను బట్టి కొద్దిగా తేడా. 5 వేలో, 10 వేలో వస్తే వస్తుందని ఇదివరకే శాసన సభలో రెండు మూడుసారులు చెప్పాను. Extent ఎక్కడకూడా తగ్గించకూడదని చెప్పాను. 10 వేలో, పాతిక వేలో, తగ్గవలసివస్తే తాలూకాలలో నాలుగైదు వేలు తగ్గించుతామే గాని, ఒక area ను complete గ exclude చేసేది లేదని నేను assurance ఇచ్చాను. ఆ అయిదు వేలు ఎక్కడ తగ్గించాలనేది, నిర్ణయించుటకు ఇంకా investigation జరగాలి. ఇది మనం చేయవలసిందే కాదు. It takes time.

SRI K. VIJYABHASKARA REDDI :— అధ్యక్షా, High Level Canal వల్ల కడప, అనంతపురం గాక, కర్నూలు జిల్లాలోను, ధోన్ తాలూకా లోను, కొంతవరకు నీరు ప్రవహింపజేయుటకు అవకాశం ఉన్నదని విన్నాను. ప్రభుత్వం తగిన చర్య తీసుకొని ఆ విధంగా చేస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఆలూరు area కొద్దిగా commandable గ వున్నదన్నట్లు నాకు కొద్ది జ్ఞాపకం. కాని అక్కడ ఎంత నీళ్ళు ఇవ్వగలమనేది, - in view of the changes ; detailed investigation అయితేగాని - నేను చెప్పలేను. Commandable area కొద్దిగా ఉందనుకుంటా.

SRI D. KONDAIAH CHOWDARY :—తగ్గినటువంటి ఆయకట్టుకు పెన్నారు నీళ్లు tap చేస్తామని మంత్రిగారు అంటున్నారు. ఇప్పటికే పెన్నారు డెల్టా క్రింద నీళ్ళులేక బాధపడుతున్నారు. అదిగాక కావలి - కనుపూరు canal కు కూడా పెన్నారు tap చేసే స్కీము ఉంది.. కాబట్టి దానివల్ల పెన్నారు డెల్టాకి జరుగబోయే కావలి - కనుపూరు స్కీముకు ఇబ్బంది కలుగుతుందేమో మంత్రి గారు ఆలోచిస్తున్నారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—పెన్న నీళ్ళు కొంచెం తక్కువ కావడంవల్ల బాధపడుతున్నారని మాకు తెలుసును. కాని ఆ బాధతగ్గించ డానికే క్రిష్ణ నీళ్ళు ఎప్పటికైనా పెన్నలోకి కలపవలెనని, కావలి-కనుపూరు

canal శాశ్వతంగా పారేటట్లు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేక పోలేదు. కాబట్టి అక్కడి ప్రజల బాధ ఎక్కువ కాకముందే ఆ ప్రయత్నాలు కూడా జరుగుతాయి.

SRI S. NARAYANAPPA :—అధ్యక్షా, ఈ కాలవ పని ఎప్పుడు ప్రారంభిస్తారు ? ఈ ప్రశ్న వేసిన బసిరెడ్డిగారు ఈనాటి సభలో లేరు. పులివందల తాలుకాలో ఆయకట్టు ఏమైనా తగ్గుతుందా ? ఉపముఖ్య మంత్రిగారు జవాబు చెప్పవలెనని కోరుతున్నాను.

THE HON SRI N. SANJEEVA REDDI :—ఈ కాల్వపనికి రెండవ తేదీన dam site దగ్గర గవర్నరుగారు ప్రారంభోత్సవం జరుపుతారు. మైసూరు ముఖ్యమంత్రిగారు అధ్యక్షత వహించుతారు.

రెండవ ప్రశ్నకు సమాధానము. పులివందల తాలూకాలో మిగిలిన తాలూకాలలో తగ్గినట్లుగా, తగ్గితే తగ్గవలెనేగాని, ప్రత్యేకంగా, పులివెందల తాలూకాకు తగ్గించే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు. తగ్గడం అనేది వస్తే ప్రతి తాలూకాలోకూడా సమానంగా తగ్గడం జరుగుతుంది. పులివెందల, అనంతపురం, ఉరవకొండకు ప్రత్యేకంగా తగ్గడం ఉండదు. ఇక తుంగభద్ర dam site వద్ద రెండవ తేది ప్రారంభోత్సవం జరిగితే, ఉరవకొండ దగ్గరకూడా 6 వ తేదినాడు regulator కు ప్రారంభోత్సవం జరపాలనే అభిలాషకూడ ప్రభుత్వానికి ఉంది. ఆ ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.

SRI M. RAJA RAM :— అధ్యక్షా, తుంగభద్ర ఎగువ కాల్వ ప్రారంభోత్సవము 2 వ తేదీన జరుగుతుందని మంత్రిగారు సెలవిచ్చారు. ఇక్కడ శాసనసభ జరుగుతుంది. అక్కడ వెళ్ళడానికి శాసనసభ్యులకు కావలసిన సౌకర్యము లేమైనా ఉన్నాయా ?

THE HON SRI N. SANJEEVA REDDI :— అది కూడా ఆలోచించాం. బస్సులు, కార్లు ఏర్పాటు చేయలేము. Public Works Department లో ఉన్న లారీలు, van లు అలాంటివి పోవుటకు ఏర్పాటు చేస్తాము. వాటిలో బెంచీలు, కుర్చీలు, వేసి, లోపల curtain లు వగైరా వేసి, వీలైనన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎవరెవరు వస్తారో, దయచేసి తెలిపితే కావలసిన ఏర్పాట్లు చేస్తాము.

SRI P. GOPALU REDDI :— అధ్యక్షా, తుంగభద్ర ఎగువ కాలవలో మనకు రావలసినటువంటి కొంతభాగం తగ్గిన కారణాన, సభ్యులలో ఆందోళన ఉన్నదన్న విషయం మంత్రిగారికి తెలుసు. అయితే ఈ పరిస్థితులలో గోదావరి,

[25th September 1956

క్రిష్ణా, పెన్నారు ఈ మూడు నదులను కలిపి, అటు చిత్తూరుజిల్లాకు కూడ కొంత సదుపాయం కలిగే మార్గాన్ని ఆలోచిస్తున్నారని, మొన్న మద్రాసు Chief Minister, Sri Kamaraja Nadar గారితో, మద్రాసు రాష్ట్రానికి కొంత నీళ్లు తీసుకొనిపోవడానికి సదుపాయాలు కలుగచేస్తామని చెప్పారు. ఆ విషయమై ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకొని అటువంటిసదుపాయం కలుగచేసి చిత్తూరుజిల్లాకు కూడా మోతుం కలుగచేస్తుందా ?

• THE HON. N. SANJEEVA REDDI :— అది చాల పెద్ద స్కీము. తుంగభద్ర నీరు పెన్నలోకి మాత్రం వస్తుంది. గోదావరి నీరు క్రిష్ణలోకి కలిపి, క్రిష్ణ నీళ్లు పెన్నలోకి వచ్చి, పెన్న ద్వారా మద్రాసు దక్షిణప్రాంతానికి తీసుకో పోవడానికి అనుకూలాలు లేకపోలేదు. ఈ విషయం official గా కాకపోయినా, నేను ఈ మధ్య కామరాజ నాడారుతో మాట్లాడుతూ ఉన్నపుడు ఒక విషయం ఆలోచించాము. పెద్ద రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత ఏదైనాఅను కూలముగాఉంటే joint గ మద్రాసు ఇంజనీర్లు ఆంధ్ర ఇంజనీర్లు కొందరు కలిసి joint investigation ప్రారంభించి ఈ స్కీమును వీలుఅయినంత త్వరలో investigation పూర్తి చేస్తే దక్షిణప్రాంతం అంతా కలసి అన్ని రాష్ట్రప్రభుత్వాలు కలసి ఒత్తిడిచేస్తే ఢిల్లీ ప్రభుత్వం దానికి కూడ అంగీకరించవచ్చును. అప్పుడు గోదావరి నీటిని క్రిష్ణలో కలిపి, నందికొండ ప్రాంతం అంతా గోదావరి నీటితో పారించి ఆ క్రిష్ణ నీటిని పెన్నలో కలిపి ఇటు రాయలసీమలోను, అటు చిత్తూరు ప్రాంతంలో కూడ రాయలసీమలో భాగమే కాబట్టి— కాళహస్తి, పుత్తూరు అక్కడ ఏమైనా కొద్దిగా వస్తుందేమో తెలియదు. ఈ ప్రాంతానికి అంతా పారుదల చేయించాలనే బ్రహ్మాండమైన స్కీము లేకపోలేదు. అంతా ఇప్పుడు ఊహాగానంలో ఉంది. కాని ఇది realistic గా ఎప్పుడు అవుతుందో చెప్పలేను. దానికి అందరి తోడ్పాటువస్తే త్వరగానే కావచ్చును.

SRI M. RAJEESWARA RAO :—నేను అడుగవలెననుకొన్న ప్రశ్నకు కొంతసమాధానం మంత్రిగారు అప్పుడేచెప్పారు. పెన్న నీళ్లు తగ్గితే అక్కడ ఆయకట్టుకు బాధ కలుగుతుంది. కాబట్టి ముందు క్రిష్ణ నీళ్లు పెన్నలో కలుపుటకు ప్రయత్నిస్తున్నాం అన్నారు. ఈవిధంగా క్రిష్ణ నీళ్లు పెన్నాలోకి తీసుకొని వచ్చే టట్లయితే నాగార్జునసాగరు ప్రాజెక్టుకు ఇపుడు ఉన్నటువంటి existing ఆయకట్టుకు క్రిష్ణ నీళ్లు చాలవు అనే అనుమానం ఉన్నది. కాబట్టి ముందు గోదావరి నీరు తీసుకొని వచ్చి క్రిష్ణలో కలిపి తరువాత క్రిష్ణ నీళ్లు పెన్నలోకి తీసుకుని వెళ్లే దానికి ప్రయత్నిస్తారా అని అడుగుతున్నాను.

THE HON. SRI N. SAJEEVA REDDI :— ఇది integrated scheme. గోదావరిపైన Project కట్టినప్పుడీ నందికొండ దగ్గర area అంతా గోదావరి water తో irrigate చేస్తే, నందికొండ క్రింద ఉండే area ఒకటి, ఇపుడు క్రిష్ణా ఆనకట్ట క్రింద ఉండే area ఒకటి, దాదాపు 40, 50 లక్షల ఎకరాలు ఏమైనా అపుడు, గోదావరి scheme క్రింద క్రిష్ణలో irrigate చేస్తే ఈ 40 లక్షలకు మనము పారించుకొనే ఒటువంటి water అంతా కూడా surplus గ ఉంటుంది. క్రిష్ణా - పెన్నారు Reservoir, Siddeswaram Reservoir కట్టితే అప్పుడు ఆ surpluss నిరు సులభంగా పైకి తీసుకొని పోవడానికి వీలవుతుంది. Existing ఆయకట్టును ఎండబెట్టి తరువాత ఎక్కడకో నీటిని తీసుకొనిపోవలెననే ఉద్దేశంకాదు. వారికి assured supply వచ్చిన తర్వాతనే మిగిలిన స్కీములను ఆలోచించడానికి వీలవుతుంది.

Reorganisation of the subordinate staff of the Religious and Endowments Department.

260.

*697 Q: SRI P. GOPALU REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state :—

(a) whether the Government propose to reorganise the subordinate staff of the Religious and Charitable Endowments Department so as to bring all that staff on a par with Government servants;

(b) whether Government are aware that different scales of pay are in force for similar staff working in different temples in the State: and

(c) if so, whether the Government propose to enforce uniformity in the scales of pay?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(a) No.

(b) Yes.

(c) No..

Improvement in the Razole Government Hospital.

261.

*351 Q: SRI GANJI NAGESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there is any improvement in the Razole General Hospital after it was taken over by the Government on 1st July 1954, as regards:—

(1) appointing a lady doctor;

(2) increasing the number of beds; and

(3) the amount sanctioned for purchase of medicines as compared to the circumstances obtaining previously?

THE HON. SRI K. VENKATA RAO:

(1) A woman Assistant surgeon was appointed and she is working since 21st June, 1956.

(2) The answer is in the negative.

(3) The amounts allotted for medicines during the current year and the last two years are:

year	*Budget allotment*
1954-55	Rs. 9,500/-
1955-56	Rs. 7,500/-
1956-57	Rs. 3,000/-

(1) అక్కడ Lady Assistant Surgeon గారిని ఏర్పాటు చేయడంజరిగింది.

(2) జవాబు వ్యతిరేకం.

(3) గత రెండు సంవత్సరాలలో ఈరకంగా ఉంది. 1954–55 లో 9500. 1955–56 లో 7500 1956–57 లో మూడు వేల రూపాయలు.

SRI G. NGAESWARA RAO :—అధ్యక్షా ! ఎవరినో ఏర్పాటు చేశామన్నారు. అయితే వారు అసలు ఇంకా రాలేదు. ఈ లోగా Lady Doctor లేకపోవటం మూలాన అనేక కేసులు దెబ్బతింటూన్నాయి. అందుచేత వెంటనే appoint చేయడానికిన్ని రెండవది Bed-strength increase చెయ్యడం అన్నది వ్యతిరేకం అన్నారు. Bed strength ను కూడా increase చేయడానికి వెంటనే పూనుకొంటారా ?

THE HON. SRI K. VENKATA RAO :—రెండవ విషయం పూనుకొనేందుకు వీల్లేదు. మొట్టమొదటి విషయం ఇది వరకే appointment జరిగింది. ఏమన్నా సెలవు పెట్టితే ఇంకొకరు అక్కడికి మామూలుగానే వెడతారు.

Electricity supply for Nuzvid and Tiruvur taluks.

262.

* 759 Q: SRI M. R. APPA RAO:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the Government prepared a scheme to supply electricity for about sixty villages in Nuzvid and Tiruvur taluks; and

(b) if so whether it will be implemented soon?

25th September 1956]

THE HON SRI G. LATCHANNA :— (a) and (b) Proposals for extension of supply to Vissannapeta and 63 other villages are under formulation in the System office of the Electricity Department and the question of sanction can be taken up after a remunerative scheme is evolved.

A & B విస్సన్నపేట మరి 63 గ్రామాలకు సంబంధించిన స్కీము, Electricity Chief Engineer గారి పరిశీలనలో ఉన్నది. ఆస్కీము remunarative గా ఉండే సందర్భంలో ప్రభుత్వ ఆమోదానికి సిఫారస్సు చేయబడగలదు.

SRI V. VISWESWARA RAO :— ఈ రెండు తాలూకాలను కూడా C. D. Blocks లో చేర్చడం జరిగింది. ఈ స్కీము ఎంతకాలం నుంచి పరిశీలనలో వుంది ? ఎంతకాలంలో దీని పరిశీలన పూర్తి అవుతుంది ?

THE HON. SRI G. LATCHANNA :— ఈ స్కీము పరిశీలన క్రిందనే తీసుకోబడింది. ఇది 63 గ్రామాలకు సంబంధించిన స్కీము. దీని అంచనా సుమారు 68 లక్షలు ఉంటుంది. అందుచేత ఈ 68 లక్షలు గల స్కీమును పరిశీలనచేయడానికి మరికొంతకాలం పట్టుతుందని గౌరవ సభ్యులు తప్పకుండా అంగీకరిస్తారనుకుంటా.

SRI A. KALESWARA RAO :— ఇదివరకే Bezwada నుంచి తిరువూరుదాకా Electric lights ఏర్పాటు చేశారు. ఇంకా తక్కిన భాగానికి కూడా ఎంత త్వరలో అవుతుందో ప్రభుత్వం వారు చెప్పుతారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఇది నూజవీడు తాలూకా విస్సన్నపేటకు సంబంధించిన ప్రశ్న. తిరువూరు తాలూకాలో Electricity construction జరుగుతూన్నదని గౌరవ సభ్యులకు తెలుసుననుకొంటాను.

SRI V. VISESASWARA RAO :— అధ్యక్షా ! మంత్రిగారు సెలవిస్తూ 63 లక్షల రూపాయల స్కీము కాబట్టి ఎక్కువకాలం పరిశీలన పట్టుతుందంటున్నారు. ఇవి C. D. Blocks క్రింద గత రెండుసంవత్సరాలుగా ఉంటూన్నాయి. కాబట్టి ఇక్కడి ప్రజలంతా కూడా Electricity తోనే సాగు చేసుకోవాలనే ఉత్సాహంతో అనేకసార్లు applications ను పెట్టడం జరిగింది. కాబట్టి వెంటనే పరిశీలనను పూర్తిచేసి పని ప్రారంభిస్తారా ?

THE HON SRI G. LATCHANNA :— త్వరగానే పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సంగతి గౌరవసభ్యులకు తెలుసు.

SRI N K. LINGAM :— అధ్యక్షా ! ఈ electricity అన్ని తాలూకాలకు అన్ని పట్టణాలకు supply చేస్తామని స్కీములను వేస్తున్నారే గాని ఈ

supply చేస్తామన్న schemes ను అమలు జరిపేటప్పుడు పట్టణాల్లోగాని, పల్లెలలో గానీ ఉన్నట్టి మాలపల్లెలు, మాదిగ పల్లెలకు electricity ని ఇవ్వకుండా ఉన్నారు. Remunerative అని చెప్పి మంత్రిగారు సెలవిచ్చారు. కనుక ఈ remuneration ఇచ్చే పంచాయితీబోర్డు సభ్యులంతాకూడా other than Harijans గా ఉన్నారు గనుక, ఖచ్చితంగా మొదట మా-పల్లెలు, మాదిగ పల్లెలకు వీధకుటీరాలున్నటు వంటి ఇతరస్థలాలకు వేయడానికి ప్రభుత్వం ఏదైనా ఒక చట్టాన్ని తయారు చేస్తుందా ?

THE HON SRI G. LATCHANNA :— ఈ ప్రశ్న హారిజ లకు సంబంధించినప్పటికి remuneration అనేదానికి, Electricity కి సంబంధించి జరుగు తున్నటువంటి ఖర్చు యావత్తుకూడా మన ప్రభుత్వా అప్పుతెచ్చి దీనికి ఖర్చుపెడు తున్నది. తెచ్చిన అప్పుకు వడ్డీ ఇవ్వాలి అప్పులో కొంత వాయిదాల క్రింద ప్రతి ఏడాది చెల్లిస్తుండాలి Electricity సరఫరాలు జరుగుతూంటే సిబ్బందిని వేయాలి. ఈ సిబ్బందికయ్యే నెలఖర్చులు, ఈ వడ్డీ, దానిమీద చెల్లించవలసిన వాయిదాలు రాబట్టడానికే ఈ remunerative అనే principle వచ్చింది. అందువల్ల అవన్నీ లెక్కవేస్తే కనీసం 10%కు తక్కువ ఉంటే ఈ స్కీమును మనం అమలు చేయలే మనేది మనకు ఆర్థికంగా తేలినట్టి విషయం. అందువల్ల ఒక నూరురూపాయలు ఖర్చు పెట్టినటువంటి scheme లో 10 రూపాయలు ఆదాయం గల్గితే అది Remunerative అనే విధానం అవుతుంది ఇప్పుడు మనం అటువంటిది తప్పనిసరిగా అవలంబించవలసి వస్తున్నది. ఆ విధానాన్ని అనుసరించి ఈ స్కీములు జరుగుతూ ఉన్నాయి. అందుచేతనే ఇప్పుడు మాదిగపల్లెలు, హారిజన, ఇతర కూలీనాలీ ప్రజలున్నటువంటి పేటలు విడిచిపెట్ట బడుతున్నాయి. అది కూలీనాలీ ప్రజలున్నారన్న కారణం వల్ల కాదు. అది ఏ పేటల్లో వేస్తే ఈ పది రూపాయల ఆదాయాన్ని తెచ్చుకో గల్గుతుంది, అనే లెక్కల వల్లను. ఇండ్లకి సరఫరా ఉన్న చోట ఈ పది రూపాయల ఆదాయం వస్తున్నది కనుకను యిట్లా చెయ్యాల్సి వస్తోంది. ఇండ్లకు సరఫరాలను పుచ్చుకోలేని బజారులలో ఈ 10 రూపాయల ఆదాయం రాకపోవడం వల్ల ఇబ్బంది కల్గుతోంది. అయినప్పటికి ప్రభుత్వం వీటున్నింటినీ విచారించి ఇండ్లకు సరఫరా పుచ్చుకోలేని పేటలలో కనీసం ఆ పంచాయితీ బోర్డు స్తంభానికి నెలకు కనీసం రెండు రూపాయలు బాడుగ ఇచ్చు కొంటే వారికి కూడా ఇవ్వండి అని ఇటీవలనే మన ప్రభుత్వం ఉత్తరువులను జారీచేసింది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— పంచాయితీలకు వాటిని నిర్బంధంగా చెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువులను పంపించిందా ? హారిజన

పేటల్లో ఇండ్లలో పెట్టుకోలేని ప్రాంతాల్లో అక్కడ పంచాయితీలు నిర్బంధంగా ఈ స్తంభాలను వేయించాలని, ప్రతి స్తంభానికి రెండురూపాయల చొప్పున బాడుగ నివ్వాలని ప్రభుత్వం ఉత్తరవులను జారీ చేసిందా? చేయకపోతే ఇక ముందు చేయటానికి ఆలోచిస్తుందా?

THE HON. SRI G. LATCHANNA:— ప్రభుత్వం ఇక పైన ఏ పంచాయితీ బోర్డు అయినా Electricity అడిగితే అన్ని పేటలకు సరిపోయేటట్టుగా ఆ పంచాయితీ పుచ్చుకోగలదా? లేదా? దానిని పరిశీలన చేయడానికి మాత్రం Electricity Department సిద్ధపడినది. గాని పంచాయితీ బోర్డును నిర్బంధించడానికి ఆ పంచాయితీబోర్డు ఆదాయం దానికి ప్రాతిపదిక పంచాయితీబోర్డు తనకు వచ్చిన ఆదాయంలో నూటికి 15 వంతులకంటే అక్కువ వంతులు దీపాలక్రింద ఖర్చు పెడితే మిగతా పంచాయితీ బోర్డు వ్యవహారం అంతా కట్టిపెట్టి వేయవలసి ఉంటుందని Local Board Deparment అధికారుల యొక్క ఉద్దేశం.

SRI P. NARSIMHAPPA RAO:—అధ్యక్షా, పంచాయితీబోర్డు అడిగే లాగుంటే మేము తప్పకుండా అన్ని లైట్లు కూడా ఇస్తామని మంత్రిగారంటున్నారు. సుమారు 5 మాసాలు అయింది పాలకొండ పంచాయితీకి లైట్లు వేశారు. రమారమి రెండు, మూడు వందల లైట్లు కావాలని ఇంక్ల వాండ్లు వేరేగా applications పెట్టుకొన్నారు. కొన్ని Harijan streets, కొండ streets కూడ ఉన్నాయి. వాటికి వేయమని పంచాయితీ బోర్డువారు ఎన్నో resolutions ను pass చేసి పంపిస్తున్నారు. ఇంత వరకూ గవర్నమెంటుకు డబ్బు వచ్చేదైనా, ఆదాయం వస్తుందన్నాకూడా, staff లేదని గవర్నమెంటువారు చెపుతున్నారు. దానిని గురించి తొందరగా వచ్చేటట్లు యిప్పుడైనా చేస్తారా?

THE HON. SRI G. LATCHANNA:— ఈ సంగతులన్నీ గౌరవ సభ్యులకు ఎవరేమైనా చెప్పుతున్నారేమోగానీ ఇంతవరకు గవర్నమెంటుకు ఎవరూ చెప్పలేదు.

SRI P. SURYANARAYANA:— అధ్యక్షా, శ్రీకాకుళంలో హరిజన పేటలో 180 లైట్లకోసం, మంత్రిగారు ఒకటిరెండుదఫాలు వచ్చినప్పుడు కూడా చెప్పాం కొన్ని లైట్లే వేశారు. ఇంకా 180 లైట్లు వేయాలి. అప్పుడే సుమారు ఒక సంవత్సరం అయిపోయింది. మంత్రిగారు సెలవు ఇచ్చినప్పటికి కూడా department వారు దాని విషయమై action తీసుకోవడంలేదు. Municipality నుంచి చాలా డబ్బు వస్తుంది. ఊరికినే వేయడంకాదు. దాని విషయమై శ్రద్ధ తీసుకొని వెంటనే వేసేటట్లు అమలుపరుస్తారా?

[25th September 1956

THE HON. SRI G. LATCHANNA :— ఇవి individual cases. వెంటనే దానికి సమాధానం చెప్పడం చాల కష్టం.

Administration of Guntur and Vijayawada Municipalities.

263.

* 677 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state who are administrating the Guntur and Vijayawada Municipalities now?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—The Commissioners of the two municipalities who have been appointed also as Special Officers of the respective municipalities are administering these municipalities.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Questions వాయిదాలు వేస్తుంటే మరో శాసనసభలో వస్తాయి.

SRI A. KALESWARA RAO :—బెజవాడ మ్యునిసిపాలిటీని supersede చేయడంవల్ల అచ్చటి ప్రజలు చాలా సంతృప్తితో వున్నారనీ, ఇప్పుడున్న Special Officer గారు బాగా పనిచేస్తున్నారు; అందుచే వారిని transfer చేసే ఆలోచన చేయకూడదని అనుకొంటున్నారు. ఈ విషయం ప్రభుత్వంవారికి తెలుసునా ?

THE HON. SRI A. B. NAGESWARARAO :— వారి transfer విషయం తెలియదు. కాని వారు బాగా పనిచేస్తున్నారని ప్రభుత్వాని తెలుసును.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఒకరు తప్పుచేస్తే యింకొకరిని శిక్షించినట్లుగా అంతకు ముందున్న Municipal Councillors తప్పు చేశారనే అభిప్రాయంతో ఇకముందు ఎన్నుకోడానికి వీలులేకుండా చేయడం సబబుగా వుండదని ప్రభుత్వంవారు గుర్తిస్తారా ?

THE HON. SRI A B. NAGESWARA RAO :— Mal-administration అనే విషయాన్ని ప్రభుత్వంవారు గుర్తించారు కాబట్టే గుంటూరు, బెజవాడ మునిసిపాలిటీలను రెంటినీ కలిపి supersede చేశారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా ! అసలు మునిసిపాలిలటీలను పరిపాలన చేయవలసిన వారు మునిసిపల్ కౌన్సిలర్లు. ఇప్పుడు ఆ కౌన్సిలర్లు చేస్తున్నారా లేక ఎవరైనా చేస్తున్నారా అనే అనుమానం కల్గడం వల్ల ఈ ప్రశ్న వచ్చింది. మునిసిపాలిటీకి కౌన్సిల్లరు లేరు. Special Officer ను appoint చేశామంటున్నారు. Special Officer ను ఎందుకు appoint చేయవలసి వచ్చింది ?

25th September 1956]

Mr. SPEAKER :— Are you aware of the question before the House?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Special Officers మునిసిపాలిటీకి ఛైర్మన్‌లుగాను, కౌన్సిలర్లుగాను, కమిషనర్‌గాను, ఈ మూడు హోదాలతో పనిచేస్తున్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— గుంటూరు, బెజవాడ మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగబోయేముందు Special Officers ను ఎందుకు appoint చేశారు ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఎన్నికలు జరిగిన తరువాత నియమించమంటారా ? (నవ్వులు)

THE HON. SRI A. B. NAGESWARA RAO :— Supersede చేశారు కాబట్టి ఎన్నికలు జరగబోయే ముందె appoint చేశారు.

Starting of a game sanctuary in Mamandur Forest.

264.

* 458 Q: SRI P. VENKATASUBBAYYA :

SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) whether the Government propose to start a game sanctuary in the Mamandur Forest in Chittoor-Cuddapah district;

(b) if so, the estimated cost of the scheme; and

(c) the financial aid the Central Government would give for the purpose?

THE HON. SRI K. OBULA REDDI :—(a) Yes, Sir.

(b) and (c) The estimated cost of the scheme is Rs. 10 lakhs for the Second Five Year Plan period, consisting of Rs. 3·84 lakhs on Revenue Account and Rs. 6·16 lakhs on Capital Account. The scheme is eligible for central assistance to the extent of Rs. 3·08 lakhs i. e. 50% of the capital cost of the scheme.

SRI P. VENKATASUBBAYYA :— ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు పూర్వమే ఈ games sanctuary ను ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI K. OBULA REDDI :— ఈ సంవత్సరం (1956-57) Budget లో 1,50 వేల రూ॥లను ఖర్చు పెట్టడానికి ఒక స్కీము వుంది.

Opening of B.Sc. Classes in Government Arts College, Cuddapah

265.

* 509 Q: SRI Y. ADINARAYANA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government propose to open B.Sc. classes in Government Arts College, Cuddapah; and

(b) if so, when?

THE HON. Dr. B. GOPALA REDDI:

(a) The answer is in the negative.

(b) Does not arise.

Car accident in Bantumalli village of Bandar taluk

266.

* 778 Q: SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether it is a fact that a criminal case in respect of car accident imperilling the life of a Harijan girl in Bantumalli village of Bandar taluk was hushed up by the Bantumalli police in the year 1955;

(b) whether it is a fact that petitions were sent to Government against the Police, Bantumalli in the year 1955 and 1956 regarding the accident referred in clause (a) by the villagers of Bantumalli;

(c) if so, what are the contents; and

(d) what action was taken thereon?

THE HON. SRI N. SANJEEVA REDDI:

(a) No, Sir. There was no car accident in Bantumalli village in the year 1955, but a car accident occurred in the year 1954 resulting in the death of a girl aged 7 years. The case registered in this connection was investigated and the accused was prosecuted but he was acquitted by the Sub-divisional Magistrate, Bandar.

(b), (c) & (d) No petition was received by the Government during 1955. Some petitions were received in 1954 citing one P Venkateswara Rao an unlicensed driver as the accused and expressing an apprehension that the authorities might hush up the case. Another petition was received in May 1956 from the father of the deceased girl alleging that the accused charged in that case was not the real culprit, that it was the wife of the owner of the car who was responsible for the accident and that the investigation of the police was perfunctory and requesting that the judgment should be taken up in revision. The matter is under consideration.

25th September 1956]

Provision of more amenities in the Rajampet Government Hospital.

267.

* 490 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether it is a fact that a Memorandum was submitted to the Government requesting to provide more amenities in the Rajampet Government Hospital; and

(b) if so, the action taken by the Government thereon?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The answer is in the affirmative.

(b) A report from the Director of Medical Services has been called for and its receipt is awaited.

(ఎ) జవాబు అనుకూలము.

(బి) Director of Medical Services దగ్గరనుంచి రిపోర్టు పంపమని కోర బడినది.

Report of the Backward Classes Enquiry Committee

268.

*831-Q: SRI S. NARAYANAPPA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the Government have received the report of the Backward Classes Enquiry Committee appointed by the Government:

(b) if so, whether the Government will place that report on the Table of the House; and

(c) what is the action taken by the Government on that report?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

(b) & (c) The report is under the consideration of the Government. Copy of the report will be placed on the table of the House after the report is examined and after orders are passed by the Government on the recommendations contained therein.

(ఎ) ఔను.

(బి) ప్రభుత్వ పరిశీలన పూర్తిఅయి, orders జారీ చేసినపిమ్మట శాసన సభలో పెట్టబడుతుంది.

SRI S. NARAYANAPPA :— ప్రభుత్వం ఈ రిపోర్టును ఎంత కాలం పరిశీలిస్తుంది ? శాసన సభ్యులకు ఎప్పుడు అందజేస్తారు ? ఈ రిపోర్టును మంత్రిగారు

[25th September 1956

చదివి వుంటారు కదా ? వెనుకబడ్డ జాతులవారు చేతి వృత్తులపై ఆధారపడి వున్నారు. వారి సంఖ్య ఎక్కువగా వుంటుంది. కాబట్టి వెనుకబడిన జాతులవారి వృత్తుల సౌకర్యాలు కలిగించే విషయం ఈ రిపోర్టులో వున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—ఆ రిపోర్టు యిప్పుడు రాబోతోంది. వచ్చినతరువాత House లో పెడతాము.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా ! ఈ రిపోర్టును కొంతమంది సభ్యులకు చూపించకుండా అసమగ్రమైన రిపోర్టునుమాత్రమే ప్రభుత్వానికి అందజేశారు. ఈ రిపోర్టుపై తక్కిన సభ్యుల అభిప్రాయమును కూడా తెలుసుకొని పరిశీలన చేయుటకు ప్రభుత్వమువారు పూనుకుంటారా ? లేక అసంపూర్తిగా వచ్చిన రిపోర్టునే ఆధారంగా తీసుకుంటారా ?

Mr. SPEAKER :—He could have given a dissenting minute.

SRI PRAGADA KOTAIAH :—The report was not made available to a particular member of the Committee.

THE HON. SRI G. LATCHANNA :—కమిటీలోని ఒక సభ్యుడు ఆ రిపోర్టును చూచుటకు అవకాశం కల్గలేదనే విషయమై కోటయ్యగారు యిదివరకు ఫిర్యాదు చేశారు. ఆ సభ్యుడు కమిటీ సమావేశాలకు హాజరుకాలేదని మిగిలినవారు చెబుతున్నారు. వారిచ్చిన రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో నున్నది. ఇప్పుడు శ్రీ కోటయ్యగారు ఏదైనా వ్రాస్తే అదికూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

SRI T. JIYYAR DAS :—ఇప్పుడు Backward classes కు సంబంధించిన ఒక రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు Schedule castes కు కూడా వర్తిస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను. బహుశా ప్రభుత్వంవారు కూడా ఇదే అభిప్రాయంలో వున్నట్లు భావిస్తున్నాను. రిపోర్టులు తెప్పించుకొనుట మనకు పరిపాటి అయిపోయింది. మనం ఇతర దేశాలనుంచి వచ్చినవాళ్ళం కాదు. హరిజనుల, backward classes యొక్క స్థితిగతులు మన కందరకూ తెలుసును. అయినప్పటికీ ఇప్పటికి అనేక రిపోర్టులు ప్రభుత్వానికి అందినాయి. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడేలోపునైనా యీ రిపోర్టును మాకు అందచేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఈ విషయంలో తొందరగా పరిశీలన పూర్తిచేయాలని గౌ॥ సభ్యులకంటె ప్రభుత్వానికి ఎక్కువ ఆతురతగా వుందని మనవి చేస్తున్నాను. ఈ రిపోర్టుపై Heads of Departments యొక్క అభిప్రాయాలను కూడా తీసుకోవాలి. వివిధ వర్గాలకు చెందిన సలహా సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకోవాలి. వాటి నన్నింటిని పరిశీలించినతరువాత

25th September 1956]

ప్రభుత్వంవారు ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది. కాబట్టి ఫలానా తేదీకి రిపోర్టు అందజేస్తామని చెప్పలేను.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, ఈ కమిటీలోని ఒక సభ్యుడు సమావేశానికి హాజరుకాలేదని, అసమగ్రమైన ఒక draft report ను ప్రభుత్వానికి పంపించారు. ఆ రిపోర్టును ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రిగారుచెప్పడం సబబేనా ?

THE HON. SRI G. LATCHANNA :— ఆ కమిటీకి కొంత గడువు యిచ్చారు. మళ్లీ కొంత గడువు కావాలని కోరితే అదీ యిచ్చారు. ఇంకొకసారి మళ్లీ గడువు కావాలన్నారు. అప్పుడు కొంత గడువుయిచ్చి ఆ తేదీనాటికి రిపోర్టు అందజేయాలని కోరారు. ఆ కమిటీలోని సభ్యులకు పంపించిన నోటీసులు మున్నగు విషయాలలో ఏమైనా లోపాలున్నట్లయితే గౌ. సభ్యులు తెలియజేస్తే ప్రభుత్వం పరిశీలిస్తుంది.

SRI PRAGADA KOTAIAH :— కమిటీలోని ఒక సభ్యుడు సమావేశానికి హాజరుకానంత మాత్రాన రిపోర్టును ఆ సభ్యునికి చూపించకుండా ప్రభుత్వానికి అందజేయడం అనేది ఎక్కడైనా సాంప్రదాయం వున్నదా ? అట్లాంటి రిపోర్టును మంత్రిగారు తీసుకోడం న్యాయమా ?

THE HON. SRI G. LATCHANNA :— కమిటీలోని ఒక సభ్యుడు సమావేశానికి హాజరుకాలేదు, వారు ఆ రిపోర్టును చూడలేదు. వారు చూడకుండా ఆ రిపోర్టును ప్రభుత్వానికి అందజేస్తే ఆ సభ్యుని సమస్య తేలేవరకు ఆ రిపోర్టును పుచ్చుకోకపోవడంఅనేది సాంప్రదాయంగావున్నదా ? నా అనుభవంలో ఎక్కడా లేదు. గౌ. సభ్యులు భావించినట్లుగా వారి ప్రశ్నలకు సమాధానాలు రాకపోతే అవి సరైన సమాధానాలు కానట్లు భావించడం న్యాయంకాదు.

Mr. SPEAKER :— You need not give a rejoinder to it. The Minister has answered.

SRI V. KURMAYYA :— ఆ సభ్యుడు అన్ని meetings కు హాజరు అయినాడు. ఈ రిపోర్టును తయారుచేసిన meeting కు మాత్రం హాజరు కాలేదు. అందుచేత సభ్యులందరకూ ఈ రిపోర్టు యివ్వాలని చెప్పే ఆచారం ప్రభుత్వంలో వున్నదా ?

Mr. SPEAKER :— The Hon'ble Member is not called upon to give an explanation.

SRI V. KURMAYYA :— రిపోర్టుపై సంతకాలు చేయడానికి సభ్యులనందరినీ పిలిచి వారందరికీ copies యివ్వాలని ఎక్కడా లేదు. ఈ విషయమై ప్రభుత్వాన్ని ఎందుకు నిందించాలో నాకు అర్థంకావడంలేదు.

[25th September 1956

Mr. SPEAKER :— I am sorry you are making a speech. We shall go to next question.

Supply of water through Nagavali Right Channel.

269.

* 835-D Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government supply water to the fields this year through Nagavali Right Channel at Tootapalli in Parvathipuram taluk?

THE HON. SRI N. SANJEEVA REDDI :—No. The scheme is still under execution.

ఈ పని ప్రారంభించినపుడు Estimated rates తగ్గించాలనే ఉద్దేశ్యంతో తక్కువ వేసి ప్రయత్నం చేశాము. గుంటూరు జిల్లా నుంచి కూడా contractors వచ్చారు. శ్రీకాకుళంలో సరిగా labourers దొరక్క పోవడంవల్ల గుంటూరు నుంచే labourers ను కూడా దిగుమతి చేసుకొన్నారు. కాని అందులో deep cuttings అవి ఉండడం వల్ల వాళ్లకు గిట్టుబాటు కాక contracts కూడా వదలిపెట్టి పోయారు. కాబట్టి ప్రభుత్వమే departmental గా తీసుకొని ఈపని పూర్తి చేస్తుంది.

Protected water supply scheme to Gooty Panchayat.

270.

* 786 Q: SRI S. NARAYANAPPA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Government have accorded sanction for investigation of the protected water-supply scheme to Gooty Panchayat; and

(b) if so, what is the expenditure estimated towards investigation charges?

THE HON. SRI K. VENKATA RAO:

(a) The question of sanctioning the investigation of a Protected Water Supply Scheme to the Gooty Panchayat has been dropped as the the panchayat has not agreed to the levy of the taxes and the water charges and to the diversion of funds from the General Account to the Water Supply Account as suggested by Government to enable it to find sufficient resources to meet the capital cost of the scheme from its own funds.

(b) The investigation charges are estimated at Rs. 16,090/—

(a) Government వారు ఇచ్చినటువంటి సలహాలను పాటించక పోవడం వల్ల పంచాయితీ బోర్డు ఈ scheme ను drop చేయడం జరిగింది, తమ స్వంత

డబ్బులో నుంచి water charges వేసుకోడానికి, diversion of funds వగైరాలను చేసుకోవడానికి పంచాయితీ బోర్డువారు అంగీకరించ లేదు.

(b) Investigation charges క్రింద 16 వేల రూపాయల ఖర్చు అవుతాయని అంచనా వేయబడింది.

Widening of Upputeru

271.

*841 Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government propose to take up the widening oj Upputeru to relieve Kolleru and Kaikalur taluks from regular inundation; and

(b) if so, when?

THE HON. SRI N SANJEEVA REDDI:—

(a) The Government have decided to take up comprehensive investigation of the Kollair submersion problem. A report in this regard is awaited from the Additional Chief Engineer (Irrigation), Vijayawada.

(b) A decision will be taken in the matter after the report of the Additional Chief Engineer (Irrigation) is received.

మొన్న నీ మధ్యనే Confrence పెట్టుకొన్నాము. Chief minister గారు, ఇంజనీర్లు, శాసనసభ్యులుకూడా అక్కడ ఉన్నారు. దానికి నేనుకూడా హాజరయ్యాను కాబట్టి మరల grounds అంతా cover చేయవలసిన purpose ఏమీ లేదు. మన discussions యొక్క report వచ్చిన తరువాత ఆలోచించవచ్చు. అందువల్ల ఊరికే discussions చేయడం వల్ల ఫలితం లేదు.

Allotment of Cement to Andhra

272.

*822 Q: SRI M. NAGI REDDI: Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) the quantity of cement that was allotted to Andhra out of the stocks to be imported from foreign countries during 1956-57; and

(b) if the allotment was not done so far, whether the Government propose to request the Central Government at least now, to allot some cement in view of the scarcity of the same in the State?

[25th September 1956

THE HON SRI K. VENKATA RAO :—(a) The Government of India allotted 21,600 tons of cement per month during the quarter from April to June 1956 to be drawn entirely from the various factories in the country. The quota allotted to this state for the quarter from July to September 1956 is 21,600 tons per month. The Government of India have informed this Government that the full anticipated producttion of the factories and the anticipated arrival of imported cement during this quarter had been taken into account in giving this quota, but they have not indicated how much of the quota is from imported stocks.

(b) This Government have constantly urged on the Government of India the supply of a larger quota to this State. As the imported cement will be sold at a subsidized price, the imports are not likely to be large. However this Government propose to revnew their request to a larger quota to this State.

(a) 1956 ఏప్రిల్ మొదలు జూన్ వరకు 21,600 టన్నుల సిమెంటు రాష్ట్రానికి ఇవ్వబడింది. మళ్ళీ జూలై నుంచి సెప్టెంబరు వరకు కూడా 21,600 టన్నుల సిమెంటు ఇవ్వబడింది. Government of India ను ఇంకా ఎక్కువగా ఇవ్వవలసిందని కోరాము. ఈకోటా ఇవ్వడంలో ఏ ఏ factories నుంచి ఇస్తున్నారో తెలియదు. ఎందుచేతనంటె అంతా కలిపి ఒకటే stock క్రింద Government చూస్తున్నారు.

(b) Government వారిని రాష్ట్రానికి ఎక్కువ సిమెంటు ఇవ్వవలసిందిగా కోరినప్పటికి subsidized rates పెట్టడంవల్ల limited గానే supply చేస్తున్నారు. అయినా ఇంకా ఎక్కువగా ఇవ్వవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఇండియా గవర్నమెంటును కోరింది,

SRI PILLALAMARRI VENKATESWARLU :— Total amount ఎంత అయితే మన necessities కు సరిపోతుంది ?

THE HON SRI K. VENKATA RAO :— లక్ష టన్నులు ఇచ్చినా సరిపోదు.

Mr: SPEAKER :—Sri P. Narasimhappa Rao has given notice of an adjournment motion. I am referring the mater to the Government and I will call it tomorrow.

Note:—An asterisk* at the commencement of a speech indicates revision by the members.

II. MOTION UNDER RULE 71 OF THE RULES

Mr. SPEAKER:—Sri Vavilala Gopalakrishnayya wanted a two-hour debate with regard to the question of the adjournment motion raised yesterday by Sri A. Venkatarama Raju regarding elections to the Tobacco Marketing Committee. I have already given a decision that it can be discussed in the course of the supplementary demands.

III. POINT OF INFORMATION Re: PAPERS LAID ON THE TABLE OF THE HOUSE AND SCRUTINY BY THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

SRI M. RAJESWARA RAO:— ఈ రోజున Madras Motor Vehicles rules కి చాల amendments Table మీద ఉంచారు. అయితే ఇదివరకు వచ్చినటువంటి High Court decisions, Supreme Court decisions అన్నీ కూడా cover up చేసి amendments ఇచ్చినట్లు కన్పిస్తోంది. దాదాపు 60, 70 amendments వరకు ఇక్కడ పెట్టారు. ఇది మామూవ్వరము చూడ లేదు. ఇంకా 15 రోజులు అయిన తరువాత ఈ rules అన్నీ ఆమోదించినట్లు గానే publish చేస్తారు. కాబట్టి వీటిని Committee కి గాని లేక Subordinate Legislation కు గాని refer చేసినట్లయితే ఒక week లో వీటన్నిటిని consider చేసి ఈ సభముందు ఉంచ డానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి Provision, Rules of Procedure rule 198 లో ఉన్నది. అందుచేత వీటిని Committee or Subordinate Legislation కు refer చేయవలసిందిగా నేను అధ్యక్షులవారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. SPEAKER:—The Committee on Subordinate Legislation will take them up. Nothing prevents it.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Committee may take them up అని చెప్తున్నారు. అసలు కమిటీకే refer చేసే సాంప్రదాయము కలుగజేయవలసిన అవసరం ఉన్నదేమో అనుకుంటాను.

SRI M. RAJESWARA RAO:— Suo motto తీసుకోవడానికి అవకాశం ఉన్నది.

Mr. SPEAKER:—The Committee may take them up. The papers will be there for fourteen days and amendments may be given.

SRI M. RAJESWARA RAO:—ఇదివరకు మనకు అటువంటి precedent ఏమీ లేదు,

Mr. SPEAKER :—The Committee is given the power of examning all the rules.

SRI M. RAJESWARA RAO :—Suo motto, can the Committee take them up, Sir?

Mr. SPEAKER :—It is the responsibility of the Chairman. They can be taken up by the Committee suo motto.

THE HON. Dr. B. GOPALA REDDI :—సభ్యులకు ఏవైనా సందేహాలు ఉంటే Chairman కు తెలియజేయవచ్చు. Chairman గారు Committee ని call for చేయవచ్చు. ఎవరికి ఏమీ సందేహాలు లేనపుడు Chairman గారు కమిటీని పిలవడమెందుకు? ఎవరైనా సందేహాలు ఉంటే, ఫలాని విషయం సరిగ్గాలేదు, చర్చించాలన్నప్పుడు members మరో Chairman కు తెలియజేయవచ్చు.

IV. MOTION UNDER RULE 32 (3) OF THE ASSEMBLY RULES.

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, I move:

"That under sub-rule (3) of Rule 32 of the Assembly Rules, the order of business as arranged in the list of business be revised as follows :—

(1) Item No. 3 in the Agenda, viz., 'The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956' be taken up first.

(2) Item No. 4, 'The Madras District Boards (Amendmeut) Andhra Amendment BIll, 1956' be then taken up."

Sir, I am moving this motion on the recommendation of the Business Advisory Committee.

Mr SPEAKER :—The question is :

"That under sub-rule (3) of Rule 32 of the Assembly Rules, the order of business as arranged in the list of business be revised as follows .—

(1) Item No. 3 in the Agenda, viz., 'The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956' be taken up first.

(2) Item No. 4 'The Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1956' be then taken up."

The motion was carried.

Mr. SPEAKER :—With these two bills, we will close today's business.

V. MOTION UNDER RULE 265 OF THE ASSEMBLY RULES

SRI PILLALAMARRI VENKATESWARLU:— Sir, I move:

"That under rule 265 of the Andhra Legislative Assembly Rules leave of absence be granted by this House to Sri P. Sundarayya, Member Andhra Legislative Assembly for his absence during the present session."

Mr. SPEAKER:—The question is:

"That under rule 265 of the Andhra Legislative Assembly Rules, leave of absence be granted by this House to Sri P. Sundarayya, Member Andhra Legislative Assembly, for his absence during the present session."

The motion was carried and leave granted.

VI. GOVERNMENT BILLS.

I. The Madras estates (Abolition and conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956.

THE HON. SRI K. CHANDRAMOULI:— Mr. Speaker, Sir, I rise to move:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956, be taken into consideration at once."

The Statement of Objects and Reasons appended to the Bill clearly explains the need for proposed legislation and also the scope and the purpose of the said Bill. I would, however, like to explain to the House the general principles embodied in the Bill before requesting the Hon. Members to pas the Bill.

Section 38 of the Madras Estates Abolition Act, as it stands at present, provides that where an inam estate or part thereof was held immediately before the notified date by any religious, educational or charitable institution, the Government shall pay to the institution, every year, as long as it exists, an amount equal to the basic annual sum as calculated in the prescribed manner, as a tasdik allowance. Where the tasdic allowance so payable, together with the income which the institution is expected to receive from the lands in respect of which it is entitled to a ryotwari patta, is less than the average annual income delivered by the institution from all the sources in the estate or part thereof held by it prior to the notified date, the Government shall make good the deficiency every year, to the institution concerned. Thus these institutions are ensured of their previous income. The benefit of such perpetual annual payments is, however, denied to institutions

Sri K. Chandramouli] [25th September 1956

which held zamin or undertenure estates or parts thereof prior to the notified date. They are entitled only to compensation and interim payments as provided in the Act to any other landholder whose estate has been taken over by the Government. It has been reported that there are about 130 religious institutions, 3 educational institutions and 25 charitable institutions holding zamin or undertenure estates or parts thereof in the whole State. It has been represented on behalf of these institutions that, as a result of the application of the provisions of the Madras Estates Land (Reduction of Rent) Act, 1947, and the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, to the estates or parts thereof held by these institutions, their incomes have fallen considerably, that the lumpsum compensation payable to such institutions under the Abolition Act is too meagre to keep them going perpetually, and that, unless the institutions are ensured their previous income as in the case of institutions holding inam estates or parts thereof, they will fall into decay and will have to be closed down in due course for want of funds. The cases of the temple of Sri Subrahmanyam Swamy varu and some other ancient temples in Tiruttani taluk of Chittoor district have been cited in this connection. These temples were endowed with certain villages which previously formed part of the old Karvetinagar zamin estate. The villages were said to have been originally granted as inams for the maintenance of the temples, but they were subsequently registered as separate zamin estates for apportionment of peishkush. Consequently they were notified as zamin estates under section 1 (4) of the Estates Abolition Act. These villages did not, therefore, fall within the scope of section 38 of the Estates Abolition Act. Interim payments under section 50 of the Abolition Act and compensation under sections 54 (A) and 39 of the Act are payable to these institutions as for zamin estates. It has been agitated on behalf of these temples that their financial condition has been badly affected and that some of them will have to be closed down in due course for want of funds. It has therefore been suggested by the Commissioner, Hindu Religious and Charitable Endowments, (Andhra), that section 38 of the Abolition Act may be suitably amended so as to bring within its scope institutions holding zamin or undertenure estates or parts thereof.

The Government have examined the above suggestion in consultation with the Board of Revenue. It has been estimated that the total amount of annual payments to be made to all the institutions which held zamin or undertenure estates or parts there of, if they are brought within the scope of section 38 of the Estates Abolition Act, would come

to about Rs. 1,45.000/-. After due consideration of all the aspects of the case, the Government have decided to enlarge the scope of section 38 of the Estates Abolition Act, so as to bring within it institutions which held zamin and undertenure estates or parts thereof, in order to enable them to derive the benefits conferred by that section. Cl. 2 of the Bill seeks to give effect to this decision.

In this connection, I would like to invite the attention of the House to two important features of the Bill. Sub-clause (b) of clause 2 of the Bill prescribes that the estates or part thereof held by any institution falling under the scope of the Bill should have been endowed to the institution for its maintenance. The intention is that only such of the institutions, to which zamin or undertenure estates or parts thereof were actually endowed for their maintenance, should be eligible for the proposed concession, and that the concession should not be available to such institutions in respect of properties which they might have acquired subsequently by sale or otherwise. There will not, of course, be many institutions which acquired zamin estates or parts thereof otherwise than by endowment; but in order to see that the additional financial burden of the State is not abnormally increased, the above restriction has been imposed.

Again, sub-clause (4-A) of Clause 2 of the Bill provides that the aggregate of the amounts payable in respect of all the institutions which held zamin or undertenure estates or parts thereof shall not exceed Rs. 1,50,000/- in any year, and that if in any year the total payments exceed the above limit, a proportionate reduction shall be made in the amount payable to each such institution so that the total amount payable to all such institutions in that year shall not exceed the prescribed maximum amount of Rs. 1,50,000/-. This restriction has also been placed in order to limit the expenditure from the general revenues of the State.

These are the main provisions of this Bill. The Bill is simple and merely seeks to extend the concession already provided in the Act for a certain category of institutions holding inam estates or parts thereof, to similar institutions holding zamin or undertenure estates or parts thereof, in order to keep the latter category of institutions, going perpetually. I may also mention in this connection that no prejudice to the existing rights of any individual or institution is caused by the proposed legislation. The proposed legislation only seeks to save several ancient institutions from decay and top rovide for their perpetual going. I therefore expect the whole-hearted co-operation of the entire House

Sri K. Chandramouli] [25th September 1956

for the enactment of the proposed legislation which is beneficial to a large number of religious etc. institutions. I now reqest the Hon. House to pass the Bill unanimously.

ఈ సందర్భంలో ఇంకొక విషయంకూడా తమకు మనవి చేయవలసి యున్నది. దీనినిగురించి రామకృష్ణంరాజుగారు ఒక బిల్లు తెచ్చినప్పుడు, దీనిని ప్రభుత్వమే take up చేసి ఈ బిల్లును తీసుకొనివస్తామని చెప్పారు. ఇప్పుడు దీంట్లో ముఖ్యమైన విషయాలన్నీకూడ మనవి చేశాను. ఉన్నటువంటి Institutions కు ప్రతి సంవత్సరం ఒక annuity మాదిరిగా ఇచ్చి అవి చెడకుండా ఉండడానికి మాత్రమే చేసినటువంటి బిల్లు ఇది కాబట్టి దీంట్లో complications ఏమి లేవు. అందువల్ల దయచేసి సభ్యులందరు దీనిని ఆమోదించవలెనని కోరుచున్నాను,

Mr. SPEAKER :—Motion moved:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956, be taken into consideration at once."

SRI R. B. RAMAKRISHNA RAJU :— అధ్యక్షా మహాశయా, ఈ బిల్లును గవర్నమెంటువారు తీసుకువచ్చినందుకు వారినినేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. శ్రీ మంత్రిగారు సెలవిచ్చినట్లు పోయిన సంవత్సరం దీనిని గురించి నేను బిల్లు తెచ్చినప్పుడు, వారే దీనిని పరిశీలిస్తామనీ, దీనిని చక్కగా పరిశీలించి చేయవలసినటువంటి కార్యముచేస్తామని హామీఇచ్చారు. ఇప్పుడు ఈ బిల్లు తీసుకురావడంలో గవర్నమెంటువారు చాలా మంచి కార్యము చేస్తున్నారని నా అభిప్రాయము. మంత్రిగారు దీనినిగురించి చాలా విపులంగా చెప్పారు. కాని ఒకటి, రెండుమాటలు నేనుకూడ వారికి సహాయంగా చెప్పదలచుకొన్నాను.

ఈ సమస్య ఎందుకు వచ్చిందో చెపుతాను. Estates Abolition Bill లో, దేవాలయాలకుగాని, ధర్మ సంస్థలకుగాని, విద్యా సంస్థలకుగాని, పీటికి ఇవ్వబడి నటువంటి ఆదాయము తగ్గిపోకూడదు అనేఉద్దేశముతో 88 వ Section ఏర్పాటు చేసినారు. అప్పుడు ఒక చిన్నవిషయాన్ని గవర్నమెంటువారు మరచిపోయినారు. నేనుకూడ ఆ విషయాన్ని అప్పుడు మరచాను. కాబట్టి ఈ అవాంతరం జరిగింది. జమీను ఎస్టేట్లుగాని, under-tenure ఎస్టేట్లుగాని ఆ సెక్షనులో పెట్టకపోవడం అనే పొరబాటు జరిగింది. ప్రత్యేకంగా మా కార్వేటినగర్, కాళహస్తి, వెంకటగిరి సంస్థానాలకు ఉన్నవి చాలవరకు ఇనాము ఎస్టేట్లు క్రింద గాకుండా అన్నీ కూడా under-tenure క్రింద వచ్చినందువల్ల ఇవి 88 వ సెక్షనుకు సంబంధం లేకుండా

పోయింది. అందువలన ఇతర Estates లో ఉన్నటువంటి Inam estates వలెనే, అనేకమైనటువంటి గ్రామాలలో దేవాలయాలకు, ఇతర సంస్థలకు ఇవ్వబడిఉండి కూడ Inam Estates definition లో లేకపోయిన కారణంచేత, వాటన్నిటినీ Zamin estates క్రింద జమ కట్టి compensation ఇస్తామని అన్నారు. ఈ సందర్భంలో ఒక చిన్న ఉదాహరణము చెపుతాను. కార్వేటినగర్ సంస్థానంలో సుమారు 12 దేవాలయాలు ఉన్నాయి. వీటికి ముందు ప్రభువులవారు 33 గ్రామాలు endowments గా ఇచ్చారు. ఆ గ్రామాలనుంచి ఏటేటా 40 వేల రూపాయలు నికర ఆదాయం వస్తూ ఉండేది. వాటిని Zamin estates క్రింద గవర్నమెంటువారు Notify చేసిన కారణంచేత, ఈ 33 గ్రామాలకు మొత్తం 16 వేల రూపాయలు మాత్రమే Compensation కట్టారు. ఈ 16 వేల రూపాయలలో కూడా కేచేర్ అని ఇంక ఏదేదో 6 వేల రూపాయల వరకు ఖర్చు అయిపోతుంది. ఆ ఖర్చు పోగా కొంచెము ఇంచుమించు 10 వేల రూపాయలు మాత్రమే దాంట్లో మిగులుతున్నది. ఈ పది వేల రూపాయలలో తిరుత్తని, నారాయణవనము, కార్వేటినగర్ మొదలగు 12 పెద్ద పెద్ద దేవాలయాలను జరిపించ వలసి నటువంటి పరిస్థితి వచ్చింది. ప్రతి దేవాలయానికి వెయ్యి రూపాయలుకూడ రావడానికి అవకాశం లేనటువంటి పరిస్థితి వచ్చింది. తిరుత్తని దేవాలయానికి తప్ప మిగిలిన దేవాలయాలకు ప్రత్యేకమైన వరుంబడి లేదు. కాబట్టి తిరుత్తని దేవాలయము తప్ప, మిగిలిన దేవాలయాలన్నీ మూసి వేయవలసినటువంటి పరిస్థితి వచ్చింది. దీనికి ఏ విధంగానైన సదుపాయము కలుగ జేయవలెనని మాబోటి వారు అంతా చాలా కాలంనుంచి గవర్నమెంటువారిని వేడుకొంటున్నాను. ఇటువంటి సందర్భాన్ని గవర్నమెంటువారు చక్కగా గుర్తించి, ఈ Amendment ను తెచ్చిన కారణంచేత, ఆ దేవాలయాలకు ఇది వరకు వస్తున్నటువంటి ఆదాయము, కొంచెము హెచ్చు తక్కువగా అదే ఆదాయము, లభిస్తుంది. ఈ విషయములో రైతులకు గాని, ఇతరులకు గాని ఏవిధమైనటువంటి నష్టము కలగదు. Rent reduction మామూలుగా ఏవిధముగా నున్నదో, అరీతిగానే గవర్నమెంటువారు దీంట్లో కూడ తీసుకొంటారు గనుక, ఈ విషయంలో ఏవిధమైనటువంటి కష్టాలు కలుగవు. ఈ విషయంలో గవర్నమెంటువారి నందరిని అభినందిస్తూ ముఖ్యంగా ముగ్గురు మంత్రులను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరమున్నది. అందుకువారు క్షమిస్తారని వేడుతున్నాను. ఈ దేవాలయాల విషయంలో శ్రీ చంద్రమౌళిగారికి ఉండేటటువంటి భక్తి ప్రపత్తులు చాలా అద్వితీయము. ఈ దేవాలయాలలోని సంస్థలు బాగా జరుగ

వలెనని వారు చాల కృషిచేస్తున్నారు. వారు ఈ విషయంలో చాలా పటుదల చూపించి, దీనిని ఏవిధంగానైనా నెగ్గించాలనే సామర్థ్యం కనుపరచినందుకు వారిని అభినందిస్తున్నాను. రెండవది, Estates Abolition Bill లో ఆరితేరిన పండితుడు మన కళా వెంకటరావు. వారు ఖాజీని పాజీ చేయగలరు. పాజీని ఖాజీని చేయగలరు. వారు ఎట్లుఅనుకొంటెఅట్లుచేయవచ్చును. వారుకూడ ఈవిషయాలను చక్కగాగమనించివారు చేసినటువంటి చట్టములో 38 వ సెక్షను అందరికికూడ అన్వయించేటట్లు, వారుకూడ సదభిప్రాయాన్నికనపరచి చంద్రమౌళిగారికి సహాయపడి దీనిని నెగ్గించినందుకు వారికి నా అభినందనలు అర్పిస్తున్నాను. ఇవన్నీ అట్లా ఉండగా, అందరు ఒక ఎత్తు, మా అగస్త్యుడు ఒక ఎత్తు అన్నట్లు, . Finance Minister గారు, డబ్బు ఖర్చుఅయ్యే విషయంలో నావల్లకాదు, డబ్బు ఇవ్వడానికి వీలులేదు అని చెప్పేటటువంటి పరిస్థితులలో ఉన్నటువంటి మంత్రిగారు, గవర్నమెంటువారు లోటు బడ్జెటులో ఉన్నాకూడా, దీనికి ఏటేటా లక్షా 50 వేల రూపాయలు ఇవ్వడానికి సమ్మతించారు. కనుక ఈ ముగ్గురుత్రిమూర్తులు చేరి ఈ దేవాలయాలను కాపాడినందుకు పరమేశ్వరుడు వారికి చిరాయురారోగ్యములిచ్చి కాపాడుగాక అని ఆశీర్వదిస్తూ ఈ చట్టాన్ని తెచ్చినందుకు వారిని అభినందిస్తూ, ఇది సత్కార్యం గనుక, సభ్యులందరూ ఏకాభిప్రాయముతో దీనికి అనుమతించి, అంగీకరిస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI B. SANKARAIAH :—అధ్యక్షా, Estates abolition and conversion కు సంబంధించిన యాక్టుక్రింద రాష్ట్రములోని దేవాలయములకు వచ్చే ఆదాయములు తగ్గిపోకుండా చేయటానికి ప్రభుత్వము తీసుకునివచ్చిన యీ బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే Estates ను abolish చేయడములో దేవస్థానముల భూముల విషయములో రైతులకు ఏర్పడ్డటువంటి చిక్కులు ప్రభుత్వముదృష్టికి తీసుకుని రావడమైనది. ఈ దినము ఉదయముననే దీనికి సంబంధించిన ప్రశ్న వచ్చినప్పుడు రైతులు ప్రభుత్వానికి కట్టవలసిన తొమ్మిది సంవత్సరముల శిస్తు ఒక్కసారిగా మూడు వాయిదాలలో కట్టుతున్నట్లుగా తెలియచేయడమైంది. తొమ్మిది సంవత్సరముల శిస్తు రైతులు ఒక్కసారిగా కట్టాలంటే, వాళ్లు ఎంత బాధ, యిబ్బంది పడుతారో ప్రభుత్వము గుర్తించాలని అంటున్నాను. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాకు సంబంధించి వెంకటగిరి, సూళూరుపేట తాలూకాల విషయము మన ముఖ్యమంత్రిగారికి తెలిసే ఉంటుంది. అక్కడకూడ తొమ్మిది, పది సంవత్సరముల శిస్తులు ఒక్కసారిగా వసూలుచేయటానికి ప్రభుత్వం పూనుకోవడము వల్ల, రైతులు ఆ సొమ్ము కట్టలేకపోతున్నందున వాళ్ల పశువులను వేలము వేయ

డము, దుక్కి ఎద్దులను వేలము వేయడము, ఇళ్ల తలుపులు బ్రద్దలుకొట్టి, యింటిలో ఉన్న వంటసామగ్రి, చిన్నచిన్న పాత్రలు బైటవేసి వేలము వేయడము రెవిన్యూ అధికార్లు వేలము వేసి నిర్బంధముగా వసూలుచేయడము జరుగుతున్నది. పోయిన దఫా మన రెవిన్యూమంత్రిగారు ఆ ప్రాంతాలకు పోయినప్పుడు రైతులు వాళ్లకు ఉన్న కష్టనష్టములు విన్నవించుకున్నారు. అందులో ముఖ్యంగా యీ రెండు తాలూకాలలో ఉన్న గ్రామాలు ఎస్టేటుగ్రామాలగుటవల్ల, పంటలు బొత్తుగా పండే గ్రామాలు కాకపోవడమువల్ల తొమ్మిది, పది సంవత్సరాలకు యివ్వవలసిన మొత్తము శిస్తులు ఒక్కసారిగా కట్టవలెనంటే, వారు ఎన్ని యిబ్బందులకు గురి అవుతున్నారో గుర్తించాలి. ఈ Abolition Act వల్ల వచ్చిన యిబ్బందులు దేవస్థానములకే కాకుండా, రైతులకు ప్రజలకు గూడ సంబంధించియున్నవి. వాటినన్నింటిని గమనించి, అవి తొలగించటానికి ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోటానికి ఆ యిబ్బందులు ఏ ఏ రకాలుగా ఉన్నవో ప్రభుత్వము తెలుసుకొ గలగటానికి, మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ప్రస్తుతము యీ బిల్లుకు సంబంధించినంత వరకు మాకు ఎటువంటి అభ్యంతరాలుగాని, ప్రతి బంధకాలుగాని లేవు. కాని దేవస్థానముల ఆదాయము అంతా సక్రమంగా వినియోగపడడమే మా యొక్క అభిలాష. దానికి ప్రభుత్వము తగిన గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అదే మేము కోరేది కూడా. చాలా చోట్లలో ఉన్న దేవాలయముల భూములు, సర్వే సెటల్‌మెంటు పూర్తి కాని కారణము వల్ల, వాటి నుంచి వచ్చే ఆదాయము యింత అని తెలియటానికి అవకాశము లేకపోతున్నది. దీని వల్ల దేవస్థానములు నష్టపడి పోతున్నవి. ఇంత వరకూ దేవస్థానములను అజ్మాయిషీ చేస్తున్నవారు, దేవాలయము యొక్క అదాయమును సక్రమముగా వినియోగించక, స్వలాభము నకు పాల్పడడము వల్ల అనేక మంది ట్రస్టీలు తొలగింప బడడము కూడా చూస్తున్నాము. ట్రస్టీలు కూడా రైతులను అక్రమముగా తొలగించడము గూడ జరుగుతున్నది. అందువల్ల మేనేజమెంటు సరీగా లేకపోవడము, వచ్చిన ఆదాయము సరీగా దేవస్థానమునకు వినియోగించక పోవడము డబ్బు అన్యాక్రాంతము కావడము జరుగుచున్నది. ప్రభుత్వము యిక మీదటనైనా డబ్బు దుబారా కాకుండా అరికట్టటానికి గట్టి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ abolition వల్ల గ్రామములలో జరిగే అక్రమాలను, దేవాస్థాలముకు వచ్చే నష్టములు, చిక్కులు. రైతులయిబ్బందులు అన్ని పూర్తిగా గమనించి, వాటిని అరికట్టటానికి తగిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ ద్రవ్యము సక్రమంగా వినియోగపడేటట్లుగా చూడవలసిందిగా కోరుతూ, యీ బిల్లును నేను బలపరుస్తున్నాను.

[25th September 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. మనము తీవ్రముగా ఆలోచించవలసిన సమస్య కూడ యిందులో ఉన్నది. మన రాష్ట్రములో అనేకమైన దేవాలయ సంస్థలు, విద్యా సంస్థలు చాలా ఉన్నవి. వాటికి సంబంధించినవి కొంతవరకు భూములుకూడ యివ్వడము జరుగుతున్నది. ఇలాంటిది జరగడము మనదేశములోనే కాకుండా, యితరదేశములలో కూడ ఉన్నది. అక్కడ ప్రభుత్వము ఎలాంటిది అయినప్పటికినీ, వారి దేశములో ఉన్న దేవస్థానపు సంస్థలకు ఎలాంటి శాసనములు ఉన్నప్పటికినీ, అక్కడ ఉన్న ప్రజలకు, భూస్వాములకు సంబంధించిన శాసనాలకు లోబడి ఆ సంస్థలన్నీ without exception పోషించడమునకు సౌకర్యాలు కలుగజేస్తున్నారు. అదేవిధముగా మనరాష్ట్రములో కూడ అట్టి సౌకర్యాలు యీ బిల్లు ద్వారా ప్రభుత్వముకల్పిస్తున్నందులకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను; అయితే కొంతమంది మిత్రులు చెప్పినట్లు మనము పాత administration కే పోతున్నామని చెప్పవలసివస్తున్నది. Administration లో మార్పులేకుండా యథాప్రకారముగానే ఉండబోతుందని చెప్పటానికి సాహసిస్తున్నాను. ఈ విషయము యిక్కడ యీ బిల్లు సందర్భములో చెప్పవలసిన సమస్యవచ్చిందిగనుక చెప్పాను. Administration లో mal-administration జరగకుండా ప్రభుత్వము చూడవలసి యున్నది. ప్రభుత్వము దేవస్థానపు సంస్థలకు యిచ్చేడబ్బు వాటికి సక్రమంగా వినియోగపడేటట్లు చూడవలెనని అంటున్నాను. డబ్బు యిచ్చాముగదా అని సంతోషిస్తే చాలదు. సక్రమంగా వినియోగపడుతున్నదా లేదా అనేదానికి గట్టిచర్య తీసుకుని, అజ్మాయిషీ చేయాల్సి ఉన్నది. మనము యిక్కడ ఏదో ఒక శాసనము చేశాము. అది సక్రమంగానే నడుస్తుంది అని అనుకుంటే చాలదు. ప్రభుత్వము యిచ్చేడబ్బు actual గా trustees చేతులలోకి పోయేసరికి, నిజంగాఎంతపోతున్నదో ఒకపర్యాయము హాఠాత్తుపరిశీలన చేయించండి నాకు తెలిసినంతవరకు డబ్బు వారిచేతులలోని ప్రభుత్వం యిచ్చినది యిచ్చినట్లు చేరడములేదని చెప్పగలను. ఒక్కొక్క ఆఫీసరు పైన కూర్చుని, డబ్బు యివ్వడములో ఆలస్యము చేస్తున్నందువల్ల దేవస్థానపు సంస్థలు నష్టపడడము సంభవిస్తున్నది. కాబట్టి ప్రభుత్వము administration side నే కాకుండా, executive side గూడ కొంత అజ్మాయిషి చేయాలని అంటున్నాను. నేను కోరేదల్లా ప్రభుత్వము యిచ్చే డబ్బు దుబారా కాకుండా, సక్రమంగా వినియోగపడటానికి తగిన చర్య తీసుకుంటారని ఆశిస్తూ యీ బిల్లును నేను బలపరుస్తున్నాను.

25th September 1956]

Mr: SPEAKER :—The question is :

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Andhra Amendment Bill, 1956, be taken into consideration at once."

The motion was carried and the Bill was taken into consideration.

Clause 2 was put and carried.

Clause 1 and the Preamble were put and carried.

THE HON. SRI K. CHANDRAMOULI :—Sir, I move:

"That the Bill be passed into law."

కాని యీబిల్లు ప్యాసుచేసే ముందు నేను ఒకటి రెండు విషయాలు మనవి చేయదలచుకొన్నాను.

ఈ బిల్లు విషయములో సభ్యులందరు, యిటు ప్రభుత్వ పక్ష సభ్యులు కానివ్వండి, అటు ప్రతిపక్ష సభ్యులు కానివ్వండి అందరూ కూడా ఏకగ్రీవముగా, చాలా ఉదార స్వభావముతో, యీ బిల్లులోని ముఖ్య సూత్రాన్ని గ్రహించి, దేవస్థానముల తాలూకు income పడిపోకుండా చేయటానికి సమ్మతించి, అందరూ ఉత్సాహ పూర్వకముగా ఆమోదించి ప్యాసు చేస్తున్నందులకు సంతోషిస్తున్నాను. ఇప్పుడు మన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు "మాధవ సేవ అంటే, మానవ సేవే కదా" అని అన్నారు. నా ఉద్దేశ్యములో న్యాయముగా మానవ సేవ చేస్తే, అసలు ఆ మాధవుని సేవ, ఆ భగవంతుని సేవే అక్కర లేదని మనవి చేస్తున్నాను. భగవంతుని సేవ మానవుడే చేయాలని ఉద్దేశ్యము. అది చేయాలంటే, ఎవరికైనా గూడ ఒక ఉన్నతమైన ఆదర్శ స్వభావము వుంటేగాని, అతను మానవునికైనా సేవ చేయలేడు. భగవంతుడు ఉన్నాడు అనేది ఒక లక్ష్యముగా పెట్టుకునే మనం మానవులకు సేవచేయటానికి తలపెట్టాము; చేస్తున్నాము కూడా. అందు వల్ల యీలాంటి విషయములో, మరే యితర విషయాలు ఏమీకూడ మనస్సులో పెట్టుకోకుండా యీబిల్లును ప్యాసు చేయడమునకు చాలా సంతోషపడుతున్నాను. మన సోదర సభ్యుడు రామకృష్ణరాజుగారు కూడ యీ బిల్లును తయారు చేయటానికి చాలా సహాయ పడ్డారు. ఈ దేవస్థానపు సంస్థలను గురించిన చిక్కులు, యిబ్బందులు ఎదుర్కోటానికి ప్రభుత్వము యొక్క విధానములలో లోపాలు ఉన్నప్పటికినీ, అవి అన్ని కూడ బాగా చర్చించి యిబ్బందులు అన్నీ తొలగించేందుకు యీ బిల్లును తయారు చేయించి యిక్కడ సభ ఎదుట ప్రవేశ పెట్టటానికి ప్రభుత్వమునకు చాలా సహాయ పడ్డారు. ఈ విషయములో ఎక్కడెక్కడ ఏ ఏ లోపాలు ఉన్నవో,

అవిఅన్నీ ప్రభుత్వ దృష్టికి వారు తెచ్చారు. ఇకముందు యింకను ఏమైనా పొలోలు ఉన్నప్పటికినీ, అవి అన్నీ సభ్యులందరు అన్యథా భావించక, ఆ పొరబాట్లను, తప్పులను సరిదిద్దటానికి కృషిచేస్తూ యీ సంస్థలన్నీ సక్రమంగా నిర్వహించ బడటానికి తోడ్పడుతారని ప్రభుత్వము ఆశిస్తున్నది. ఈ సంస్థలన్నీ సక్రమంగా నిర్వహించబడాలనే ప్రభుత్వము యొక్క ముఖ్యోద్దేశ్యము. యీ బిల్లువిషయములో సభ్యులందరు యీ దేవాలయపు సంస్థల ధనమును సక్రమంగా వినియోగపడుతుందనే ఉద్దేశ్యముతో, వారు ఉత్సాహపూర్వకముగా ప్యాసు చేస్తున్నందులకు చాలా సంతోషము. వారు ఈబిల్లును ప్యాసు చేయడము వల్ల, దేవస్థానముల యొక్క ధనము సద్వినియోగపడుతుందని ఎంతగా ఆశించారో, అంత ఉత్సాహముతో, ఈ ధనము సక్రమముగా వినియోగింప బడినదా లేదా అనేది గమనించటానికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను. ఈబిల్లుకు ముఖ్యకారకులు రామకృష్ణరాజుగారేనని చెబుతున్నాను. ఇందుకు వారు చేసిన కృషి చాలా ప్రశంసనీయము. వారికి నా అభినందనలను తెలియచేస్తూన్నాను.

Mr. SPEAKER :— Motion moved—

"That the Bill be passed into law."

SRI S. VEMAYYA:— అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రములో ఉన్న దేవాలయ సంస్థలకు ఎక్కువగా property రాబట్టుకునే విధానము ఉన్నప్పటికినీ, administration లో ఉన్న లోపాలవల్లగాని, staff యొక్క inefficiency వల్లగాని, దేవస్థానములు ఏ విధముగా mal-administration తో యిప్పటివరకు నడపబడుతున్నవో, ఆ విషయాలన్నీ కూడ మన మంత్రిగారికి తెలియజేసియున్నాము. వారు మంత్రి పదవికి వచ్చిన తరువాత రాష్ట్రములోని దేవాలయ ధర్మాదాయ సంస్థలు ఏ విధముగా నిర్వహింపబడుతున్నాయో, వారే స్వయముగా చూచి గుర్తించగలిగారనుకుంటాను. ఇంతవరకు దేవస్థాన సంస్థలు మేనేజిమెంటు తమ చేతులలో చిక్కించుకున్న ట్రస్టీలు ఎక్కువ ఆదాయము వస్తున్నప్పటికినీ, తక్కువ ఆదాయమే వస్తున్నట్లు లెక్కలు కనబరుస్తూ వచ్చారు. ఒక్కొక్క దేవాలము విషయములో ఎంతెంత ఆస్తి ఉన్నపటికినీ వెయ్యి రూపాయలు వచ్చేచోట, అయిదు వందలే వచ్చిందని లెక్కలు చూపడముగాని, ఆదాయము వృద్ధి చేయటానికి కృషి చేయకుండా వచ్చిన కొద్ది ఆదాయమైనను దేవస్థానమునకు వినియోగించకుండా దిగమ్రింగడము తప్ప, మరేమి కనబడడము లేదు. ఆ కారణము వల్లనే, దేవాలయములు యిట్టి హీనస్థితిలోకి వచ్చినవి. ఇప్పుడు ప్రభుత్వము తెచ్చిన బిల్లు ద్వారానైనను దేవాలయ సంస్థలు బాగు పడుతాయని

ఆశిస్తున్నాము. Management మరింత effective గా జరిగేటట్లు ప్రభుత్వము చేయాలి. దేవాలయములకు సంబంధించిన విద్యా సంస్థలలో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకొను చున్నారు. దేవాలయములకు వచ్చే ఆదాయము దుబారా చేయడముతోనే సరిపోయింది. ఇక మీదటనైనను ప్రభుత్వము వీటికి యివ్వబోయే డబ్బు దుబారాను అరికట్టింప జేసే చర్యలు తీసుకుని కట్టుదిట్టముగానూ more effective గాను దేవాలయ సంస్థలకు వినియోగపడేటట్లు ప్రభుత్వము చూస్తుందని ఆశిస్తున్నాను. డబ్బు దుబారా అవుతున్నదని మంత్రి గారికి తెలుసును. దీనిని కాదనలేరు. ట్రస్టీలు చాలా చోట్లలో తొలగించ బడ్డారు దానికి మన మంత్రి గారిని అభినందించ వలసినదే. ట్రస్టీలను తొలగించడానికి ఒక విధముగా procedure ఉన్నప్పటికినీ, వారు తప్పు చేస్తూన్నను, వారిని తొలగించకుండా ఉంటు నప్పుడు, వారు mal-administration జరుగుతున్నప్పటికినీ, వారిని తొలగించక పోవడమనేది, ఆ procedure అనేది లేనట్లే కనబడుతున్నది. ఇలాంటి కేసులు కావాలంటే వంశపారంపర్య హక్కులు ఉన్నవని చెప్పుకునే ట్రస్టీలు mis-management చేసేవారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఏ procedure లేకుండా management లో ఉండడము జరుగుతున్నది. వంశ పారంపర్య ట్రస్టీ లను తొలగించడము administration కు ఒక ప్రతిబంధకముగా ఉన్నందున, వీలు లేకపోతున్నది. అలాంటి కేసులలో డబ్బు దుబారా కాకుండా, administration కు ఆటంకములు లేకుండా సక్రమంగా నడవటానికి Rules of procedure మార్చి తగిన ఏర్పాట్లు చేస్తే, దేవస్థానములు బాగుపడతాయని నా అభిప్రాయము. ఇప్పుడు ఈ బిల్లు ద్వారానైనా పరిపాలన బాగు పడుతుందని ఆశిస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :—అధ్యక్ష మహాశయా, ఈ బిల్లును final గా ప్యాస్ చేసేముందు నేను మరొకసారి మంత్రిగారిని యీ బిల్లు తెచ్చినందుకు అభినందిస్తూ, నేను యిచ్చిన amendment విషయములో విషయము చెప్పి ముగిస్తాను. నేను amendment పెట్టిన కారణము ఏమిటంటే, కొన్నిచోట్లలో చాలా కాలముక్రిందట దేవస్థానములకు యీనాములు యివ్వబడి నవి. వాటికి సనదులుగాని, దానపత్రములుగాని ఉండకపోవచ్చు, ఉండిననూ హాజరులో లేకపోవచ్చును. ఈనాములు గ్రాంటుచేసి చాలా కాలము, ఏండ్లు దాటి పోయినది. ఎంతో కాలము అయినవాటికి పత్రములు తెమ్మంటే, అది వీలుకాక పోవచ్చును. కొన్ని కొన్ని దేవాలయములకు గ్రామాలకుగ్రామాలే యివ్వ బడినవి. ఆ గ్రామాలు దేవస్థానముల స్వాధీనములోనే ఉన్నవి. ఇప్పుడు యీ

Sri R. B. Ramakkrishna Rajn [25th September 1956

బిల్లువల్ల ప్రభుత్వము చేయవలసిన కార్యక్రమమునుబట్టి సాక్ష్యమువల్ల రుజువు అయితే, దేవస్థానములకు హక్కు ఏర్పడుతుంది. ఉదాహరణకు కార్వేటినగరము, తిరుత్తని దేవాలయములకు పూర్వము కార్వేటి నగరము రాజులు గ్రామాలకు గ్రామాలే ఈనాములుగా యిచ్చారు. అవి దేవాలయముల స్వాధీనములోనే ఉన్నవి. అవి అన్నీ దేవాలయములకు Endowment అని నమ్మినట్లుగా మంత్రిగారు అభిప్రాయము కనబరచారు. ఇలాంటి కేసులు ఆ ఎస్టేటులో ఉన్న దేవాలయములకు Endowment అని తోచిన చోట్లలో పత్రములు తెమ్మని కోరకుండా ఉండటానికే నేనుఈ Amendment తెచ్చాను. అదేవిధముగా ముఖ్యంగా కార్వేటి నగరము, తిరుత్తని దేవస్థానము విషయములో, మంత్రిగారు అవి Endowments అని ఒప్పుకొంటున్నట్లు అభిప్రాయము కనబరిచారుగనుక ఆ కొద్ది సాక్ష్యముతోనే మేము తృప్తిపడినాముగనుక యిక ఆ Emendment పెట్టవలసిన అవసరము లేదని అనుకొంటున్నాను.

ఇక రెండవది వీటి పరిపాలన గురించి సోదర సభ్యులు సెలవు ఇచ్చారు. ఇతర సంస్థల విషయం నాకు తెలియదుగాని ఈ కార్వేటినగరం దేవస్థానం విషయమై మాత్రము నాకు ప్రత్యేకమైన అనుభవము కద్దు. ఈ దేవస్థానములోను సుమారు నాలుగు సంవత్సరములు బట్టి రాజాగారి వద్ద ఉన్నప్పుడు Honourary Administrator గా ఉండినాను. అందుచేత ఈదేవస్థానం పరిపాలన గురించిన సంగతి సందర్భాలు నాకు చక్కగా తెలుసును. అటుపిమ్మట గవర్నమెంటువారు Religious Endowment వారు notification చేసి ఒక ప్రత్యేకమైన Trustee Board ను ఏర్పాటు చేసినారు. వారి అధికారం క్రింద సక్రమముగా పాలన జరుగుతూఉంది. మావరకు మాసంస్థానం వరకు ఏవిధమైన పొరపాట్లుగాని, ఇతర విధమైన లోపాలుగాని లేవని చెప్పడానికి గర్విస్తున్నాను. ఇప్పుడు ఉన్న ట్రస్టీలకు మా గోపాలరెడ్డి గారు అధ్యక్షులు. వారు, Executive Officer గారు ఈ దేవస్థానం వరుంబడిని చాలా వరకు నిపుణతతో, చాలా జాగ్రత్తగా, సక్రమంగా పరిపాలిస్తున్నారని నేను చాలా సంతోషిస్తున్నాను. మా దేవస్థానంకు సంబంధించినంతవరకు ఏ విధమైన లోటు, mal-administration జరుగదు అని మా మిత్రులకు హామీ ఇచ్చే దానికి సంసిద్ధముగా ఉన్నాను.

ఇక రెండవది ఈ చట్టము ప్యాసు చేసినందువల్ల వచ్చే పరిస్థితులు. ముఖ్యముగా జమీందారీ abolition రావలెనని కోరిన వారిలో ప్రథముడను నేను. కాబట్టి ఈ జమీందారీ అబాలిషను వచ్చినందువల్ల రైతులు ఎంత బాగుపడ్డారో నాకు తెలుసును. దానివల్ల రైతులకుగాని, భూములను స్వాధీనములో పెట్టుకొన్న

25th September 1956] [Sri R. B. Ramakrishna Raju

వారికిగాని ఏ విధమైన నష్టము రాలేదు. ఇదివరకు అమలులో ఉన్న చట్టములు రైతులకు అనుకూలముగా ఉండేవి. ఈ చట్టమువల్ల ఏవిధమైన భంగము కలుగదు కనుక రైతులకు నష్టము కలుగదని సంపూర్ణముగా చెప్పగలను. ఈ చట్టాన్ని మిత్రులందరు, ముఖ్యముగా కమ్యూనిస్టు మెంబర్లు, గోపాలక్రిష్ణయ్యగారు ఆమోదించి ఏకగ్రీవముగా బలపరచినందులకు వారందరికి నామనస్ఫూర్తిగా అభివందనములు సమర్పిస్తున్నాను.

SRI P. GOPALU REDDI :— అధ్యక్షా, ప్రప్రథమములో ఈ Estates abolition Act కు ఈ అమెండుమెంటు తేవలసినదిగా మంత్రిగారికి నేను విన్నవించినప్పుడు ప్రభుత్వానికి అధిక మొత్తము ఇచ్చుకోవలసివస్తుందనే భయము వారికి ఉండింది అయితే తీరా దానిని సెక్రెటరీలతోను, రివెన్యూబోర్డువారితోను ఆలోచించి చిన్నచిన్న దేవస్థానములకు సంబంధించిన ఆదాయము వాటికి పొందేటట్లు ఈ amendment తీసుకువచ్చినందులకు వారికి నా అభివందనములు తెలుపుచున్నాను. ముఖ్యముగా ఇప్పుడు లక్షా 50 వేలు నిర్ణయించిన పట్టాలో అరవవంతు తిరుత్తణి తాలూకాలో దేవస్థానములకు సంబంధించిన 84 గ్రామాలకు రావలసి ఉన్నది. ఇంత మొత్తము ఈ దేవస్థానములో సంవత్సర ఆదాయం ఏర్పాటుచేసే విధానం ఈ amendmentవల్ల కలుగుతుంది. దీనితో దేవాలయాలలో నిత్య పూజా నైవేద్యములకు సదుపాయములు కల్పించినందులకు ముఖ్యముగా ఒకవైపున Cabinet వారికి, రివెన్యూమంత్రి చంద్రమౌళిగారికి నా ప్రత్యేక అభినందనములు తెలుపుచున్నాను. ఈ రెండు దేవస్థానముల చిల్లరఆదాయముతో maintainance లు జరుగవలసిన పరిస్థితులు ఉన్నవి. ఈపరిస్థితులలో ఈ ఆదాయము కల్పించడము ముఖ్యమైన పని. ఇటువంటి మంచిపనికి మన సభ్యులు, వ్యతిరేక పక్షమువారుకూడా ఆమోదించినందుకు, ఏ అభ్యంతరము లేకుండా ఈ అమెండుమెంటును ప్యాసు చెయ్యడానికి అనుకూలముగా ఉన్నారుకాబట్టి వారందరికి నా అభివందనములు అందచేస్తూ ఈ బిల్లును ఏకగ్రీవముగా ఇప్పుడే ప్యాసు చేస్తారని నా అభివందనలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, ముఖ్యముగా మన కళలను, సంస్కృతిని అభివృద్ధి చెయ్యడానికి, పునరుజ్జీవింపచెయ్యడానికి చేసేకృషిని మేము బలపరుస్తాము. ఆ దృష్టితోనే దానిని బలపరుస్తున్నాము. దానితో ప్రత్యేకముగా తిరుపతి University పెట్టునప్పుడు మనవారు చాలా గొప్పపని చేశారు. అందుకు ప్రభుత్వాన్ని అసెంబ్లీని శ్లాఘించాము. అదేవిధముగా వసూళ్లుఅయిన దేముడిడబ్బుతో విద్యావిషయములకోసముకృషిచేస్తే తప్పకుండా

Sri Pillalamarri Venkateswarlu] [25th September 1956

నీతి కార్యము చేసినవారము అగుతాము. నీతి ఫలితాలను పొందగలుగుతాము. వాటిని నెరవేర్చే సలహాలు సూచనలు మంత్రివర్యులుచేస్తారని నేను ఆశిస్తున్నాను. మన విద్యాసంస్కృతి అభివృద్ధికి ఈ డబ్బును ఉపయోగిస్తే బాగానే ఉంటుంది.

అయితే ఈ estates abolition తో పాటు కొన్ని విషయాలు ఉన్నవి. ముఖ్యముగా personal cultivation అంకల difinition మార్చవలెనని సూచించినాము. Estates Abolition Act క్రింద tribunals తీర్పుమీద appeal చేసే అధికారము లేదు. దానినిగురించి మద్రాసులోను, తరువాత కోటిరెడ్డిగారు అమెండుమెంటు తీసుకొనివచ్చారు. గాని జరుగలేదు. వీటిని అన్నింటిని ఆలోచించి amendment రూపములో పెడతారని ఆశించుచున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ప్రభుత్వాన్ని ఈ విషయములో అభినందించవలసి ఉన్నది. ఎందువల్లనంటే Non-official బిల్లులుతెస్తే త్రోసివేస్తారు.అయితే ఈ Non-official Bill ను official బిల్లుగా తీసుకొనివచ్చిన ప్రభుత్వానికి ముఖ్యముగా అదిసాధించిన శ్రీరామకృష్ణరాజుగారికి అభివందనములు. శాసనములు గవర్నమెంటే కాకుండా ప్రతిపక్షము లేవడము ప్రభుత్వము అంగీకరించడము న్యాయము. అయితే ఎవరిద్వారా తెస్తాము అనే సమస్య ఒకటి ఉంది ఇతరులు తీసుకురావడము ఇష్టములేకపోతే తాము అయినా బిల్లులు తీసుకొనిరావడము మంచిది.

దేశములో చాలా విద్యాసంస్థలు ఉన్నవి. దేవాలయములు కొంతవరకు జరుపుతూ ఉన్నవి. గాని విద్యాసంస్థల ఆస్థులు పప్పుబెల్లము మాదిరిగా తినడం జరుగుతూఉంది. Endowment వారికి వ్రాస్తే చర్య తీసుకుంటాము అంటారు. కొన్నిచోట్ల తీసుకొంటున్నారు. విద్యాసంస్థల డబ్బు సరిఅయిన management చెయ్యాకము మంచిదే. గాని mismanage చేసినప్పుడు interested people interfere కావడంవల్ల దేముడి interest మాత్రము పోతూ ఉన్నది. చాలాచోట్ల విద్యాసంస్థలకు చాలాడబ్బు ఇచ్చారు. మా జిల్లాలో 550 ఎకరాలు 1920 లో కందుకూరి వీరేశలింగం పంతులుగారికి ఉద్ధారభావాల ప్రచారమువల్ల యిచ్చారు. ఒక Higher Elementary School ప్రారంభించారు. ఇప్పుడు High School అయినది.

ఇటువంటివి చాలా సంస్థలు ఉన్నాయి. భూస్వామ్య విధానానికి సంబంధించిన శాసనాలు వస్తే, ఇవి అడ్డం రానవసరము లేదు రైతాంగ రక్షణ, భూసంస్కరణ జరుగుతుంది. భూములనుంచి వచ్చే ఆదాయం ప్రభుత్వానికి చెందే పద్ధతిలో వాటిని తీసుకు రావాలి. ఈ ప్రధాన ఉద్దేశాన్ని మనమందరము ఈశాగ్రీ

వంగా అంగీకరిస్తున్నాము. ఈ బిల్లు రావడం చాలా సంతోషంగా ఉన్నది. Non-official Bills కూడా అంగీకస్తూ ఉండాలని కోరుతూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER :—Before putting the Bill to the vote of the House, I wish to announce to the House that the Governor of Andhra has also given his recommendation for the consideration of the Bill.

The question is :

"That the Biil be passed into Law."

The motion was carried and the Bill was passed into Law.

2. The Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1956.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Sir, I beg to introduce the Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1956 and move that the Bill be taken into consideration.

అధ్యక్షా, డిశెంబరు నెలలో శాసనసభా కార్యక్రమంలో జిల్లాబోర్డుల జీవితాన్ని విస్తరణచేసే అంశము వచ్చినపుడు పెక్కుమంది సభ్యులు 10-12-56 తేదీలోపల మరల ఎన్నికలు జరుపుతారా; మాకు అనుమానంగా ఉన్నది; ఇంకా Special Officers ను ఉంచే సూచన కనిపిస్తోంది; అట్లా జరుగదని హామీ ఇవ్వాలని కోరారు. ఈ విధంగా ప్రతిపక్ష సభ్యులు కొందరు కాంగ్రెసు సభ్యులు కూడా కోరడంజరిగింది. అపుడు నేను తప్పకుండా ఎన్నికలుజరుపడానికే ప్రయత్నంచేస్తానని చెప్పాను. ఏవిధంగా ఎన్నికలుజరపాలనేవిషయంకూడా ప్రభుత్వపరిశీలనలో ఉన్నది. ఒకప్రక్కన పంచాయితీలు ఎక్కువగా ఏర్పాటుఅవుతున్నాయి. వాటిలోనుంచి indirect elections పెట్టవలెనా; లేకపోతే ఎక్కువడబ్బు ఖర్చుచేసి direct elections పెట్టవలెనా అనేది వివాదాంశమైనది. అందుచేత కొంతకాలంపట్టింది. ఈ విషయం మంత్రివర్గం ముందుకు వచ్చి తీవ్రంగా ఆలోచించే లోపులో ఆంధ్రరాష్ట్రం తెలంగాణాలు కలిసే సమయం వచ్చింది. విశాలాంధ్ర ఏర్పడబోతోంది. జిల్లా బోర్డుల విషయంలో హైదరాబాదుకు ఇక్కడా చాలా వ్యత్యాసం ఉన్నది. అంత రాష్ట్రమంత్రుల సమావేశానికి వెళ్లినప్పుడు ఇతర రాష్ట్రాలలో కూడా ఒక్కొక్కవిధంగా ఉన్నట్లు చెప్పడం తటస్థించింది. ఆంధ్ర తెలంగాణాలు కలువబోతున్నాయి కాబట్టి ఇపుడే ఎన్నికలు పెట్టుకుని మూడు సంవత్సరాలవరకు అదీ ఇదీ వేరుగా ఉండడం కంటె ఆంధ్ర తెలంగాణాలు కలిసిన తరువాత ఒకేసారి ఎన్నికలు జరపాలనే నిశ్చిత అభిప్రాయానికి మంత్రివర్గం వచ్చింది. నవంబరు 1 వ తారీఖున విశాలాంధ్ర

ఏర్పడబోతోంది. ఫిబ్రవరి, మార్చి నెలలలో ఇక్కడ పార్లమెంటు ఎలక్షన్లు తెలంగాణాలో శాసనసభకు పార్లమెంటుకు ఎలక్షన్లు జరుగుతాయి, అంతా జరిగి సర్దుబాటు అయేసరికి జూన్ నెల వరకు పడుతుంది. తరువాత జిల్లాబోర్డుల ఎలక్షన్లు సంగతి ఆలోచించడానికి సావకాశం ఉన్నది. కొంచెం time తీసుకుని అయినా 10-12-57 వరకు special officers పాలన విస్తరణ చేయడానికి ఈ సభవారిని కోరడానికి ప్రభుత్వం నిశ్చయించింది. అంతేకాని ప్రజాస్వామ్యాన్ని తీసివేసి special officers ను మాత్రమే పెట్టాలని కాదు. మనం తెలంగాణాతో కలవబోతున్నాము కాబట్టి అక్కడకు ఇక్కడకు వ్యత్యాసముఉన్నది కాబట్టి special officers గడువు extend చేయవలసిందిగా ఈ సభవారిని వినయపూర్వకంగా కోరుతున్నాను.

Mr. SPEAKER :— Motion moved :

That the Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1956 be taken into consideration.

(At this stage Mr. Deputy speaker occupied the chair)

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఉపాధ్యక్షా, ఈ బిల్లు తీసుకు రావడం చాలా ఆశ్చర్యంగా ఉన్నది. జరిగిందే జరగడం చూస్తుంటే చాలా విషాదంగా ఉన్నది. ఆంధ్ర రాష్ట్రం వచ్చేముందు—ఆంధ్రరాష్ట్రం వస్తోంది ఇప్పుడు జిల్లా బోర్డుల ఎన్నికలు పెడితే చాలా ఇబ్బంది అవుతుంది; తాత్కాలికంగా 6 నెలలు మాత్రమే Extend చేస్తున్నాము; ఆ తరువాత ఏమైనా చేసుకోవచ్చును అని శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాత—నిన్ననే ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాము; అందుచేత సంవత్సరం గడువు ఇవ్వాలి అన్నారు. సంవత్సరం తరువాత— జిల్లాబోర్డులు అనవసరం; Adult franchise అనవసరం; దానిని తొలగించే విషయమై బిల్లు తీసుకువస్తాము అని శ్రీ తిమ్మారెడ్డి గారు అన్నారు. తీవ్రచర్చ జరిగిన తరువాత శ్రీ ప్రకాశంగారు జోక్యం కలిగించుకొని Preamble లో ఉన్నదానికి ఒప్పుకోవడం లేదు; తాత్కాలికంగా extend చేయడానికి ఒప్పుకోవాలని అన్నారు. అయిపోయింది. తరువాతమంత్రివర్గం పడిపోయింది. తరువాత క్రొత్తమంత్రి వర్గం వచ్చింది. ఇప్పుడే వచ్చాము కాబట్టి 6 నెలలు allow చేయాలి అన్నారు. ఇంతలో కాంగ్రెసులో అభిప్రాయ భేదాలు వచ్చాయి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఒక తీర్మానం చేసినది. Legislature Party కి P. C C. కి అభిప్రాయబేధాలు వచ్చినాయి కనుక కొంచెం గడువు ఇవ్వాలి అన్నారు. ప్రజా పార్టీ తాడేపల్లిగూడెంలోనో, బెజవాడలోనో ఒక తీర్మానం చేసింది. జిల్లా బోర్డులు అవసరం లేదు; పంచాయితీలకే అన్ని అధికారాలు ఇవ్వాలి అని. ఆ విధంగా directive ఇస్తూ తీర్మానం చేసారు. దేశంలో

25th September 1956] [Sri Vavilala Gopalakrishnayya

ఉన్న పరిస్థితి ఏమిటి? అంతర్రాష్ట్ర మంత్రుల సమావేశంలో జిల్లాబోర్డులు ఉండాలని అనుకున్నామని చెప్పారు. ప్లానింగుకు reorganisation కు జిల్లా అంతస్థులో ఒక ప్రజా స్వామిక సంస్థ ఉండాలి. ఇది జిల్లా బోర్డు అయితే బాగా ఉంటుందేమో అని evaluation రిపోర్టులో వ్రాసారు. మళ్లీ మరొక అభిప్రాయానికి వచ్చి, ఇది బాగాలేదు; పంచాయితీలకే సర్వ అధికారాలు ఇస్తే బాగుంటుందేమో; అందులో నుంచి indirect elections తీసుకు వస్తాము; అదే ప్రజా స్వామికం అన్నారు. నిన్న మొన్న ఉత్తర ప్రదేష్‌లోని జిల్లా బోర్డులకు సంబంధించిన రిపోర్టు ప్రాధాన్యం వహించింది. అందులో direct elections లేకుండా indirect elections తీసుకు రావడం సరి అయిన పద్ధతి కాదు; సరి అయిన ఎన్నికలే జరగాలి అన్నారు. సంతోషమైన విషయం విశాలాంధ్ర వస్తోంది, అందువల్ల ప్రభుత్వానికి postpone చేయడానికి ఆస్కారం దొరికినట్లు కనిపిస్తోంది.

ప్రజల ప్రాతినిధ్యం లేకుండా నిద్ర పోతున్న స్థితిలో ఉన్నాయి జిల్లా బోర్డులు Advisory boards వేసారు ఇదివరకు ప్రశిడెంట్లుగా ఉన్నవారెవరూ మీటింగులకు హాజరు కాలేదు. మెంబరుగా ఉండడమే ఇష్టం లేనట్లు చెప్పారు. కలెక్టరుకు సర్వాధికారాలు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నుకున్నవాళ్లం ఉన్నాము కదా; ఇంక జిల్లాబోర్డులెందుకు; అన్నీ మేమే చూస్తాము అంటారా అది వేరే విషయం, అలా చెప్పండి. ఇన్ని రకాలు ఎందుకు? మనం తెలంగాణాతో కలవ బోతున్నాం అంటున్నారు. ఇది క్రొత్త సాకు. పంచాయితీలనుంచి వచ్చినవారు చాలునని ఒకటి; శాసన సభ్యులతోనే తాత్కాలికంగా నడిపితే బాగుంటుందని ఒకటి— ఇన్ని వివాదాలు ఉంటుంటే తెలంగాణా అడ్డం వచ్చిందా? తెలంగాణాలో జిల్లాబోర్డులు లేవు. ఈ మధ్యనే ఒక శాసనం చేశారు. దానిని అమలుజరపడానికి ఆలోచిస్తున్నారు. మనం వాటిని ఆదర్శంగా తీసుకొని వారు చర్చ చేసుకుంటుంటే మనం ఉన్నవాటిని రద్దు చేసుకుని అక్కడకు వెళ్లి చేస్తాము అను కోడం కష్టంగా ఉన్నది. దీనినిబట్టి ప్రజాస్వామ్యానికి అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. పైనుంచి క్రిందివరకు ప్రజాస్వామిక సంస్థలలో నిర్వహిస్తే ప్రజాస్వామికం అవుతుంది కాని మరొకటి కాదు. అదీకాక మన జిల్లా బోర్డులు మనవి; వారి జిల్లాబోర్డులు వారివి, మరొక మాట లేదు.

Mr. DEPUTY SPEAKER :— అక్కడకు పోయిన తరువాత చూసు కోవచ్చు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—మనకు ఏమిసంబంధం లేదు. జూలై నెలలో జరుపుకోవచ్చునన్నారు.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—జూలై నెలలో జరుపుకోవచ్చునని చెప్పలేదు. అప్పటినుంచి ఆలోచించుకోవచ్చునని అన్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఆ రోజున ఇదే సమస్య వస్తుంది. కనుక ఎన్నాళ్లు ఈ postponement గతి ? దీనికి ఇంకో మార్గం లేదా ? శాసనసభకు ఉండే అధికారాలతో మన శాసనం చేసుకోలేకున్నాం. మనం ఎవరిని నిర్ణయం చేసుకోడానికి చేతకాకుండా ఉన్నాం అనే పరిస్థితి వస్తే నిజంగా ఈ వేళ మన ప్రభుత్వంకు జిల్లాబోర్డు పరిపాలనలో నిశ్చితమైన అభిప్రాయం లేదని తెలుస్తున్నది. అందువల్ల నేను కోరదేమంటే జిల్లా బోర్డుమెంబర్లు ఎవరుకూడ adviser గ ఉండటంలేదు. రావడంలేదంటూరా ? ఈ వేళ కొంత కాకపోతే కొంత ప్లానింగు పని ఉన్నది. ప్లానింగు ఒకవైపున జరుగుతుంది. జిల్లాబోర్డు ఒకవైపున జరుగుతుంది. ఎవరు ఏమిచేయవలెనో తెలియకుండాఉన్నది. వీటినన్నింటిని కలిపివేసి, ఒకేవిధానంలో జిల్లా బోర్డులు, ప్లానింగులు అన్నికూడ ఒకటే unit గ ఉండేటట్లు ఏర్పాటుచేసి, ఈ వేళ ప్లానింగు కమిటీలను జిల్లాబోర్డు కన్యేటువంటి advisory board గ కాకుండా, actual గ statutory బోర్డుగ ఏర్పరచే పద్ధతి అవలంబించండి. మీరు చెప్పిన తారీఖుకే పెట్టండి. ఆరోజున మీరు నడపడానికి వీలు అవుతుందా, నడుస్తుంది. లేకపోతేఇదే continue అవుతుంది. కనుక special ఆఫీసర్ల చేతులలో పెట్టడంలో చాల ఇది postpone చేయడం నిరంకుశ పరిపాలన జరుగుతుందని చెప్పుతూ ఉన్నాను. అధికారి ఎవరు చెప్పినా వినడు. తన ఇష్టంవచ్చినట్లు చేస్తాడు. ఎవరికి చెప్పుకోవలెనో అర్థంకాదు. ఊళ్లలోకి పోతున్నాం. జిల్లాబోర్డుస్కూళ్ళకు buildings లేవు. జిల్లాబోర్డు పాఠశాలలలో furnitureలేదు. జిల్లాబోర్డులస్కూళ్ళల్లో teachers లేరు. Teachers ఉన్నచోట జీతాలు లేవు. రోడ్లపై మేస్త్రీలు లేరు. మేస్త్రీలుగా ఉండేవాండ్లకు పని లేదు. రోడ్లమీద మట్టి లేదు. ఎవరిక చెప్పుకోవాలి ? పోయి గవర్నమెంటుకు చెప్పుకోమంటారు స్పెషలాఫీసరు. అతనికి చెప్పితే వినే దిక్కు లేకుండా ఉన్నది. జిల్లాబోర్డు పరిపాలనకు డబ్బు వసూలు చేస్తున్నారు. వసూలు మానుకోవటం లేదు. ఖర్చు చేసేటప్పుడు ఎవరికి చెప్పాలో అర్థం కాకుండా వున్నది. కలెక్టరును తీసుకొనివచ్చి, జిల్లా మొత్తం మీద ఉన్న బాధ్యతను అతని నెత్తిమీద వేస్తే, కాగితాలు చూచుకొనుటకు చేత కాకుండా ఉన్నది. మాకు వద్దు, మమ్ములను వదలి పెట్టండి అని చెప్పుతూ ఉంటే మళ్ళా నీకే అధికారం ఇస్తున్నాం, నీవే ఉండు, ఏక ఛత్రాధిపత్యం చేయి అని ఈ జిల్లా బోర్డుల పరిపాలన స్పెషలాఫీసర్ల పరం చేయడం చాల అసంతృప్తిగ ఉన్నది. ప్రజలు సహించలేరు. దీని విషయమై మంత్రిగారు తీవ్రంగా

ఆలోచన చేసి ఒక democratic element ను జిల్లాబోర్డులో ఉంచి పరిపాలన యేర్పాటు చేయమని కోరుతూ ఈ బిల్లును ఉపసహరించు కొన వలసినదిగ నేను కోరుతున్నాను.

SRI P. NARASIMHAPPA RAO:— ఉపాధ్యక్షా ! ఈ రోజున మంత్రి గారు తెచ్చిన బిల్లును చూస్తే చాల ఆశ్చర్యం కలుగుతున్నది. దీనికి ఒక నీతి, నియమం ఉన్నదా, లేదా అని ఆలోచించుకోమని చెపుతున్నాను. కారణం ఏమంటే ఇప్పటికి బోర్డులుSupercedeఅయి సుమారు అయిదు సంవత్సరాలు అయింది.Special Officers కు అప్ప చెప్పారు. తరువాత చచ్చిపోయిన మనిషికి మిఠాలు పెట్టినట్లుగ ఈ బిల్లును పొడిగించడం; ఎవరికి సిగ్గులేదు. మెంబర్లకు సిగ్గు లేదనే మాటగా మనవి చేస్తున్నాను. కారణము ఏమంటే, కొడవలికి సిగ్గు లేదు కొయ్యకుర్చీకి సిగ్గు లేదన్నట్లుగా ప్రతి సంవత్సరం కూడా, ఎప్పుడు. పొడిగింపు, పొడిగింపు, పొడిగింపే అయితే, వారు ఎప్పుడు District Boards కు Election జరప పోతున్నారని అడుగుతున్నాను. క్రిందటి సారి మీరు పొడిగించేటప్పుడు. M. L. A. లను adviser లుగ పెట్టుకొంటామని మీ పార్టీలో మీరు ప్లాను చేశారు. ఆ నీతిమీద మీరు నిలబడ్డారా ? ఇంకొక విధంగా ఎందుకు జరిగింది అని అడుగుతున్నాను. అదేమో మార్చారు. ఇంకొక విధంగా నామినేటు చేస్తామన్నారు. ఎందుకు మీరు మెంబర్లను nominate చేయడం ? పంచాయితి నుండి తీసుకొంటాము అంటున్నారు. పంచాయితీ నుండి తీసుకున్నారా ? ఇప్పుడు ఏ జిల్లాలోనైనా, మీరు తీసుకొన్నటువంటి మెంబర్లను చూడండి. పంచాయితీ మెంబర్లు లేరు. సగంమంది బయటివాండ్లనే మీరు వేశారు. మీ ఇష్టం వచ్చినట్లుగ బోర్డు సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు. గాని మెంబర్లు చేసేది ఏమిటి అని అడుగుతున్నాను ? రెండవది ఇప్పుడు మెంబర్ల సలహా సంఘాలు అన్నారు. వాండ్ల క్రింద ఖర్చేగాని, వాండ్లు చేసేది ఏమి ఉంది ? వాండ్ల సలహాలు పాటించితే పాటించారు, లేక పోతే లేదు. అలా లేనప్పుడు వాండ్లను మెంబర్లుగ ఎందుకు వేసుకోవడము ? ఏ జిల్లాలో చూచినా, ఈ మూడు సంవత్సరములలో కూడ, ఒక అర్ధఫర్లాంగు రోడ్డుకైనా District Board మరామత్తు చేయించిందేమో మీరు చూపించ గలరా అని అడుగుతున్నాను ? President లు అయితే మీదగ్గరకు వచ్చి అంటే ఫైనాన్సు మినిస్టరు గారి దగ్గరకు వెళ్లి మా జిల్లా పాడై పోతున్నది. మీరు ఏలాగయినా మాకు 10 వేలు లేక 15 వేలు ఇవ్వక తీరదు. అని దెబ్బలాడడాని కయినా అవకాశము ఉంది. మీదగ్గర ఏవిధంగానో డబ్బు సంపాదించి ఆ జిల్లాలో ఉన్న రోడ్లను బాగుచేసుకొనే అవకాశము ఉంది. ఈ కలెక్టర్లు మీ తాలూకు సిబ్బంది. మీతో దెబ్బలాడే అవకాశం లేదు. రోడ్లు అన్నీ బాగానే ఉన్నాయని చెప్పే అభ్యా

Sri P. Narasimhappa Rao] [25th September 1956

సం వారికి ఉందని నేను మనవి చేస్తున్నాను. హక్కు లేకుండా ఉండడానికి మీ ఇష్టం వచ్చినట్లు పరిపాలించే దానికి మీరు బిల్లులు పెట్టవచ్చును. అయితే క్రిందటి సారి ఒకటి చెప్పాం. ఇన్నిసార్లు ఎందుకు చచ్చిపోయిన మనిషికి, మిఠాలు పెట్టి నట్లు, మిఠాలు పెట్టుకొంటూ వస్తున్నారు. ఎప్పుడు ఎలక్షను ? అంటే మొన్న డిసెంబరులో ఎలక్షన్లు పెట్టిస్తామని అన్నారు. అందుకోసము ఎందుకు ఈ నామినేషన్ తోక మెంబర్లు పెట్టారు ? వారికి ఏమి హక్కు ఉంది ? వారు చెప్పే సలహా వింటామన్నారు. వింటే వినవచ్చును. లేకపోతే లేదు. దాని క్రింద ఒక రూలు మళ్లీ ఒక రూలుక్రింద ఇంకొక రూలు, ఎందుకు ఈ రూల్సు ?

మీరు చెప్పే ప్రకారంగా Justice బ్రిటిషు గవర్మెంటు Time లో తీను కొన్నారు. 1940 సంవత్సరంలో మేమందరము జెయిలుకు వెళ్లితే వారికి ఇష్టం వచ్చినట్లుగా Special ఆఫీసర్లను వేశారు. కొంతమందిని ప్రభుత్వం లోని వారినే నామినేటు చేశారు. ఆ మెంబర్లలో ఒకరిని President ను చేశారు, ఇష్టం వచ్చినట్లు Run చేశారు. ఎందుకు non-official president ఉన్నాడు ? అలాగు చేయాలి. మళ్లీ కలెక్టర్లకు ఎందుకు అప్పగించడం ? మీరు ఆలోచించండి. మీరు ఏ జిల్లాలో ఏ పని చేశారో చెప్పండి ? ఒక దమ్మిడీ పని Special ఆఫీసరు చేత చేయించారా ? ప్రజలనుంచి బుర్ర గొట్టి నెత్తి గొట్టి ఇన్ని శిస్తులు వసూలు చేస్తున్నారే, village లకు సౌకర్యం లేనిది ఎందుకు ఈ బోర్డులు ? లేదా మీ చేతి క్రింద పెట్టుకోండి. కలెక్టర్లకు ఎందుకు అప్పగించడం ? అంటాను నేను లేదా ఇప్పుడు మార్చుకోండి. మళ్లీ రేపు Hyderabad వెళ్ళాక అక్కడ Elected డిస్ట్రిక్టు బోర్డులు లేవు. కాబట్టి మరొక సంవత్సరం పొడిగిస్తామంటారు. దానికి మాత్రం మీ కాగితం కాదంటుందా ? మీ cabinet కాదంటుందా ? మీరు పెద్దలంతా ఉన్నారు. మీరు అంతా ఆలోచించుకోండి. ఇది అంతా నాటకం.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— ఇది నాటకం కాదండి.

SRI P. NARASIMHAPPA RAO :— నాటకం అంటే నాటకం అని చెప్పను. ప్రతి village బాగు కావాలంటూ: ఇది వరకు ప్రెసిడెంటు, ఊరినుండి బయలుదేరుతున్నాడంటే ఏ రోడ్డుకు ఆ రోడ్డు మరామత్తు చేసేవారు. రోడ్డు గోతులుకూడా కప్పి తయారుచేసే వారు. ఇప్పుడు చూచేవారు ఎవరు ఉన్నారు ? ఎందుకు మీరు యిలా పొడిగిస్తున్నారు ? సలహా సంఘాలను తీసివేయండి. డబ్బు లేదని ఫీరే చెప్పుతున్నారు. డబ్బులేని దానికి ఎందుకు ఈ సలహా సంఘాలు. Masters transfers, midwives transfers ఇవి రెండే ఉన్నాయి. అవి మీరు

Public Health కు అప్పగించారు. Works అన్ని highway robbery కి ఒప్పగించారు, Education ఏమో వారికప్పగించారు. వారికి ఇక ఏమున్నది ? School teachers, midwives ఉన్నారు. అందును గురించి మీరు పెట్టుతున్నారు. మీ పాలిసీని మార్చుకోవలెనని నేను కోరుతున్నాను. టైము ఉంది. రేపు మీ పార్టీ మీటింగులో కూర్చొని మళ్లీ discuss చేసి మార్చవలసిందని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. పొడిగింపు పాలసీ బాగాలేదు. ఇంకొక విధంగా పెట్టండి. క్రిందటిసారి మీ పార్టీ మీటింగులో ఏది ప్యాసు చేశారో ఆ మోస్తరుగా పెట్టి యీ బోర్డుల పరిపాలన చేయండి. ప్రయివేటు person కు ప్రెసిడెంటు యివ్వండి. లేదా నామినేటుచేసి ఇవ్వండి. Private ప్రతినిధి గనక ఉంటే ఏ పనినైనా చేస్తూ ఉంటాడు. నేను District కలెక్టరు దగ్గరకు రెండుసార్లు వెళ్లాను. ఒక High School లో మూడు నెలలుగ teacher లేడు. నిన్ననే వచ్చాడు. ఇలాచేస్తే అక్కడ పిల్లలకు ఏమి చదువు వస్తుంది. నేను చెప్పేది ఏమంటే స్కూలు పిల్లలకు చదువు లేదు. జిల్లా administration కలెక్టరుమీద పెట్టితే అతడు ఏమిచేస్తాడు ? అందువల్ల ఇది మార్చుకోమని కోరుతున్నాను. ఇది మంత్రిగారు నాటకంకాదు అన్నారు. నాటకం కాదు. కాని cabinet లో ఆలోచించుకొని, మీ పార్టీ మీటింగులో ఖచ్చితంగా ప్యాసుచేయవలెను. మీరు వేసిన పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లు ఎక్కడివారు చెప్పండి. పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు ఒకడూ లేడు.

THE HON. SRI A. B. NAGESWARARAO :— మొదట వేసినప్పుడు వారు పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లే. ఇప్పుడు కాకపోవచ్చును.

SRI P. NARASIMHAPPA RAO :— అవును. పూర్వం మా తాతలు నేతులు త్రాగారు. ఇప్పుడు మేము వారి మూతులు వాసనచూస్తాము అన్నట్లు చెప్పుతున్నారు. నేను చెప్పేది మా తాతలు పూర్వం నేతులు త్రాగారు. ఇప్పుడు నెయ్యేలేదు. అయినా వారి మూతులకు వాసన ఉండిపోతుంది. అది అంటుకొంటుంది గదా అని చూస్తున్నామన్న ప్రకారంగా చెప్పుతున్నారు. ఇంతకుముందు మా తాత మంత్రట. ఇప్పుడు నేను ఎందుకు మంత్రినిగాను ? A. P. Patro మా జాతిలో minister అయ్యాడు. అప్పుడు ముగ్గురే మంత్రులు. ఇప్పుడు దశావతారాలు. ఇప్పుడు మేము అవుతామా ? ఎప్పుడైనా అతను president అని చెప్పకండి. అందుకని ఇపుడు పాలసీ మార్చుకోండీ అని చెపుతున్నాను. దానికి separate గా ఇంకొక I. A. S. ఆఫీసరును వేయండి. వేసి పరిపాలించండి. జిల్లాలు, villages బాగుపడుతాయి. M. L. A. ల లోని వారిని కొందరిని ఒక సంవత్సరం

వరకు నామినేషన్ చేసి, వారే ప్రెసిడెంటును ఎన్నుకోవడం, వారి ద్వారానే ప్రెసిడెంటుకావడం ఇదివరకు మీరు పెట్టారు. అది ఎందుకు ఇప్పుడు చేయకూడదు? రేపు Hyderabad వచ్చేవరకు, అక్కడి బోర్డులు ఫారంఅయ్యేవరకు ఆ M. L. A. లనే పెట్టి పాలసీ మార్చి పొడిగిస్తారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI P. SREERAMULU :— ఉపాధ్యక్షా, ఇప్పుడు Local Administration Minister గారు ప్రతిపాదించినటువంటి ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. సమర్థించడానికి ఏమైనా కారణాలు కానివ్వండి. Special Officers యొక్క Term ను పొడిగించడానికి, ఇప్పుడున్నటువంటి అవసరానికి లోగడ చేసినటువంటి అవసరాలకి చాల భేదం ఉన్నది. ఇప్పుడు మన ఆంధ్ర రాష్ట్రం దాదాపు November ఒకటివరకే మనం 11 ఈ జిల్లాలతో కలిసి ఈ రాష్ట్రంలో ఉండబోతున్నాం. November ఒకటి తర్వాత మనతోబాటు ఇంకా 8 జిల్లాలు కలువబోతున్నాయి. అందువల్ల ఈ 19 జిల్లాలు కలిసి విశాలాంధ్రకు అవసరమైనటువంటి, సక్రమమైనటువంటి పథకంతో electionsను జరపడం అన్నట్టి సిద్ధాంతంమీద, ఆ ఉద్దేశంమీదనే, ఆ కారణంవల్లనే, ప్రభుత్వం Special Officers గడువును పొడిగించాలనే తీర్మానం వచ్చింది. ఈ బిల్లును సిద్ధాంతంమీద కాక పోయినప్పటికీ అవసర నిమిత్తం సమర్థించవలసిన అవసరం వచ్చింది. అయితే ఈ Special Officers యొక్క పరిపాలన అన్నివిధాలా అసంతృప్తికరంగా లేకపోయినాకూడా పూర్తిగా సంతృప్తికరంగా లేదని మాత్రం వ్యతిరేకవర్గ సభ్యులతోబాటు కాంగ్రెసుపక్ష సభ్యులుకూడా కొంతవరకు ఒప్పుకోక తప్పదు. అయితే మరొక విచిత్రమయిన విషయము ఏమిటంటే Advisory boards అని కొన్నిటిని ప్రభుత్వం Nominate చేశారు. అంతకంటే హాస్యాస్పదమైన విషయం యింకొకటి లేదుఅని చెప్పవలసివచ్చినందులకు నేను విచారిస్తున్నాను. ఈ Advisory Boards లో Ex-Presidents లను, ఇదివరకు ప్రెసిడెంట్లుగా Act చేయకుండా తాలూకాల్లో Representatives గా ఉన్నట్టువంటి M. L. As ను కలిపి Advisory boards గా వేశారు. వీరు చేసినటువంటి తీర్మానాన్నిగాని, వీరు సూచించినటువంటి సలహాలనుగానీ ఏమాత్రము ఖాతరు చెయ్యవలసిన అవుసరముకూడా ఉండదని ఆ బోర్డులను form చేస్తూ issue చేసిన G. O. లో స్పష్టంగా పేర్కొనడంకన్నా insult చేయడం ఇంకేమీ ఉండబోదనినేను మనవి చేస్తున్నాను. అసలు 'మన అప్పారావుగారు చెప్పినట్లుగా లోగడ ఒక సూచన ఆయాజిల్లాలలో నున్నటువంటి శాసన సభ్యులను సలహా సంఘంగా ఏర్పాటు చేయవలసిందని అందులోనుంచి ఒక సభ్యుణ్ణి అధ్యక్షుడుగా ఎన్నుకోవలసిన అవకాశం కల్పించాలన్నట్టుగా ఒక సూచన వచ్చింది. అయితే ఇదిఒక పెద్ద బ్రహ్మాండమైన గొప్ప పదవి అని ఈ

25th September 1956] [Sri P Sreeramulu

M. L. A. లు వారికి ఉండేటటువంటి శాసనసభ్యత్వంతోబాటు జిల్లాబోర్డుల సభ్యులయొక్క పదవికూడా - ఒక బ్రహ్మాండమైన పదవి అని, ఈ పదవిని అధిష్ఠించబోతున్నారనే ఈర్ష్యా, ద్వేషాలు నియోజకవర్గాలలో కలుగుతవనే ఉద్దేశంతోను, ఒకవిధమైనటువంటి అలజడి వస్తుందని ప్రభుత్వం దానిని విరమించి ఈ పద్ధతిని అవలంబించి ఉండవచ్చును. కానీ శాసనసభ్యులు వారి నియోజక వర్గాలలో అన్ని విషయాలను అన్ని అవసరాలను చూడవలసినటువంటి అవసరంతో నియోజకవర్గంలో పర్యటించి చూడవలసిన అవసరం ఉంది. దానితోబాటు elect అయిన జిల్లాబోర్డులు లేని సమయంలో జిల్లాబోర్డులలో ఉన్నటువంటి అవసరాలనుకూడా శాసనసభ్యులు చూచి కలెక్టరుకు Special Officer హోదాలో represent చేసే అవకాశం ఉన్నందువల్ల ఏమీ ప్రమాదం లేదని ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు సూచించినట్లుగానే ప్లానింగు కమిటీ ఏ విధంగా జిల్లాలలో వ్యవహరిస్తుందో, జిల్లాబోర్డులకు సంబంధించినసమస్యలనుకూడా ఆ ప్లానింగు కమిటీ సమావేశం ఏర్పాటుచేసిన రోజుననే ఈ శాసన సభ్యులతోనే ఇంకా అవసరమైతే Ex-Presidents ను కూడా వారితోబాటు constitute చేసి, ఆ సలహాసంఘం, ఈ శాసన సభ్యులు, Ex-Presidents కలిసి చేయవలసిందని చెప్పి, వీరు చేసే తీర్మానాన్ని సాధ్యమైనంతవరకు ఖాతరు చేయవలసిన అవసరం ఉన్నదని Special Officer గా ఉన్నటువంటి Collectors కు ఆదేశించవలసినటువంటి అవసరం ఉన్నదని నా మనవి. ప్రస్తుతం నిజంగాకూడా జిల్లాబోర్డుల క్రింద ఉన్నటువంటి రోడ్లు ఒక ఫర్లాంగుకూడా మరామత్తు చేయలేదని అప్పారావుగారు చెప్పారు. ఇది నిజంగా విచారకరమైనటువంటి విషయం. ముఖ్య మంత్రిగారు గాని, ఇతర మంత్రులు గాని జిల్లాలలో పర్యటనకు వచ్చినప్పుడు, ఏ విధమైనటువంటి National High-ways మీదుగాగానీ (కనీసం High-ways road ల మీద గాకుండా), జిల్లాబోర్డుల అధీనంలో నున్నటువంటి గ్రామాలలోని రోడ్లమీదనే వీరి పర్యటన కార్యక్రమం ఏర్పాటుచేసిన అదుగడుక్కి కార్లు అందులోని గుంటల్లోపడి కమానులు విరిగేటటువంటి పరిస్థితులలో వీరిని తీసుకొనివచ్చినప్పు డేమైన వారు కనువిప్పు చేస్తారేమోనని మేము భావిస్తున్నాం. నిజంగా కూడా వర్షాకాలంలో బస్సుల్లో ప్రయాణం చేస్తునప్పుడు, ప్రజలు - ఇదివరకు ఇంజనీయర్లను, officers ను తిట్టుతుండేవారు - ఇప్పుడు శాసన సభ్యులను, మంత్రులను తిట్టడంతప్ప వేరేమార్గం లేకుండావుంది. నడుములు విరుగుతున్నాయనిచెప్పి ఎన్నిసారులు అరణ్య రోదనంగా ఈ శాసన సభలో రోదన చేసినప్పటికి, జిల్లాబోర్డులో funds లేవు; ఏమిచేయాలని వ్యర్థమైనటువంటి సమాధానాలు వచ్చాయి. పన్నులు వసూలు చేస్తున్నారు. జిల్లాబోర్డులలో రోడ్లను మరామత్తు

చేయకుంటే జిల్లాబోర్డులు దేనికో నాకు అర్థం కావడంలేదు. జిల్లాబోర్డులను రద్దు చేసి వెంటనే రహదారులను High-ways శాఖవారికినీ, ఆస్పత్రులను Public Health శాఖవారికినీ, యీ విధముగా వివిధ శాఖలవారికి వీటిని Hand over చేసి డబ్బు లేనటువంటి కారణంవల్ల ఈ బోర్డులను రద్దుచేసి ప్రభుత్వమే నడిపిస్తే, ప్రజల హర్షామోదాలను పొందవచ్చునని నేను భావిస్తున్నాను.

SRI N. P. CHANGALARAYA NAIDU :— ఉపాధ్యక్షా ? ఈ జిల్లా బోర్డుల పరిపాలన Special officerల క్రిందకువచ్చి అప్పుడే మూడు సంవత్సరముల కాలము దాటిపోతోంది. అందుకు కారణము అప్పుడు మద్రాసు రాష్ట్రంలో నుండిన శాసనసభ్యులు, అక్కడ ఉండిన మంత్రులు బాధ్యులు. ఆ కాలంలో మంత్రులకంటే జిల్లాలో పర్యటించేటప్పుడు జిల్లాబోర్డు అధ్యక్షులకే గౌరవం అధికంగా ఉండేది. ఎందువల్లనంటే ఏమైనా ప్రజలు కోరికలు కోరినప్పుడు, గ్రామాలకు రహదారులు కావాలన్నప్పుడు, పాఠశాలలు కావాలన్నప్పుడు జిల్లాబోర్డు అధ్యక్షులు అవన్నీకూడా, ప్రజాప్రతినిధులు కాబట్టి నెరవేర్చేవారు. ఇప్పుడు అట్లా కాదు. మంత్రులున్నారు. ప్రజాప్రతినిధులు, ఎన్నుకొన్న వారినుంచి వచ్చినవారు. అయితే ఇక్కడ ఒక పాఠశాల కావాలంటే దానికి జవాబుకూడా ఉండదు. లేదా ఒక సంవత్సరానికి కావాల్సిన డబ్బు మేముఇస్తాం. జిల్లాబోర్డునుంచి ఒక రూపాయ కూడా ఖర్చు పెట్టవలసిన పనిలేదు. పాఠశాల పెట్టవలసిందంటే దానికీ ఒప్పుకోరు ఈ మంత్రులు. పోనీ మేము స్వంతంగా పాఠశాల పెట్టుకుంటాం, నడుపుతాం మీరేమీ ఆర్థిక సహాయం చేయాల్సిన పనిలేదు. ఉత్త Recognition అయినా ఇవ్వగడంటే అదికూడా ఇవ్వమంటారు. అంటే రాష్ట్రంలో ప్రజలు చదువుకొని ప్రజలు బాగుపడేది మంత్రులకు ఇష్టంలేనట్లే దీనినిబట్టి అర్థమవుతుంది. అందువల్ల ముఖ్యంగా కనీసం, గ్రామాల్లో ప్రాథమికవిద్య, Secondary విద్య లేక చిన్న చిన్న పనులు చేయించుకొనే దానికన్నా జిల్లాబోర్డులు ఉండాలని నేను మనవి చేస్తున్నాను. జిల్లాబోర్డు అధ్యక్షునిగా యిదివరకు ఉండినాను కాబట్టి మళ్లీ నేను జిల్లాబోర్డు అధ్యక్షుడను కావాలని నా కెంతమాత్రమూ లేదు. ఎవరో ఒకరు జిల్లా బోర్డు అధ్యక్షుడుగా, ఎంత అధికమైన శక్తి లేకుండినా ఒక అధ్యక్షుడు అంటూ ఉంటే జిల్లాలోని గ్రామస్థులు వారిదగ్గరకు పోయి వారికి కావాల్సిన కోరికలను కోరుకోవచ్చు. వారికుండే ఇబ్బందులను చెప్పుకోవచ్చును. కొన్ని నెలల కొకసారి ఒకమంత్రి ఒక జిల్లాలలో పర్యటిస్తారు. మంత్రి కేమైనా మనవి చేసుకుంటే ఇది నాకు సంబంధించినది కాదు. దానికి వేరే మంత్రి ఉన్నారంటారు. ఉండే మంత్రులందరినీ ఒకతూరిచేర్చి మనకుండే కోరికలన్నీ కోరుకోవాలంటే సాధ్యపడే పని

కాదు. అందువల్ల ఈ జిల్లాబోర్డు కు మొట్టమొదటి కారకులు అప్పుడుండిన మంత్రులు, అప్పటి శాసనసభ్యులు.

తర్వాత శాసన సభ ఎన్నికలలో కమ్యూనిస్టులు చాలామంది వచ్చినారు. ''మనం ఎక్కువ మంది వుండగా ఇంకా కాంగ్రెసువారు జిల్లా బోర్డులకు అధ్యక్షులుగా వుంటే బాగుండదు'' అనుకున్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—అప్పటికే ఎలక్షను జరిగిచాలా సంవత్సరాలయింది. వెంటనే ఎన్నికలు జరిపి కొత్త వారిని అధ్యక్షులుగా నియమించాలి. చంగల్రాయ నాయుడు గారి లాంటి వారిని మళ్ళా ప్రజల దగ్గరకు పోయే అవకాశం కల్గించమని అన్నాము.

SRI N. P. CHANGLRAYA NAIDU :— అప్పుడు కమ్యూనిష్టులు అధికంగా వచ్చారు కాబట్టి అట్లా అపోహపడ్డారు. జిల్లా బోర్డులకు కూడా ఎన్నికలు జరిపితే వారే నెగ్గుతారని భ్రమపడ్డారు. అందుచేత కమ్యూనిస్టు మిత్రులు అప్పటి ముఖ్యమంత్రి గారి దగ్గరకు పోయి లాలోజీ పడదామని చూశారు. జిల్లా బోర్డులను రద్దుచేస్తే ఆరుమాసాల కయినా ఎన్నికలు జరుగుతాయని ఆశించారు. ఆ ముఖ్యమంత్రిగారు వీరందరిని మించిన వారు కాబట్టి వీరిచేత పనులు చేయించుకున్నారే కాని మరలా ఎన్నికలు జరపడానికి అంగీకరించ లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. హరిచంద్రునకు రోజులు తీరాయి.

SRI N. P. CHANGALRAYA NAIDU :—ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిన తరువాత మంత్రి వర్గం ఏర్పడింది. అప్పుడు Special Officers పరిపాలన బాగు చేయటానికి బిల్లు పెట్టారు. వ్యవధి తీరేలోపల ఎన్నికలు జరిపిస్తానన్నారు. ఈ లోపల మన సోదర సభ్యుల పుణ్యంవల్ల మంత్రి వర్గం పడిపోవడం, మరలా ఎన్నికలు జరగడం సంభవించినది. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు సోదరులకు వారు అనుకొన్నన్ని స్థానాలు రాలేదు. ఇప్పుడు జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపితే వారు నెగ్గ లేరేమో అనే భయం కలిగింది,

SRI PILLALAMARRI VENKATESWARLU :—జిల్లా బోర్డులకు ఎన్నికలు జరపమని మేము చెబితే చంగల్రాయ నాయుడు గారు అట్లా మాట్లాడుతా రేమిటి ?

SRI N. P. CHANGALRAYA NAIDU :— ఆ భయంవల్లనే వారు ఎన్నికలు కావాలని తగినంత పట్టు పట్టకుండా, ''ఎన్నికలు కావాలనే మేమూ

Sri N. P. Changalraya Naidu] [25th September 1956

కోరుతున్నాము" అని శాసనసభలో మాట్లాడారు. అంతేకాని అనాడు వారు మనస్ఫూర్తిగా ఎన్నికలు కావాలని కోరలేదని మనవి చేస్తున్నాను. తరువాత 1956 డిసెంబరుకు బదులు 1957 డిసెంబరు అని చదువుకోవాలని ఒక చిన్న సవరణ పెట్టారు. మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా వుండాలని మనం కోరుతున్నాము. అన్నివిధాలా ముందంజ వేయాలనుకుంటున్నాము. అటువంటప్పుడు పంచాయతీ బోర్డుల ప్రశిడెంటులను, మ్యునిసిపాలిటీలను, జిల్లా బోర్డులను రద్దు చేయడానికి Special Officers ను వేసుకొంటున్నాము. ఇంక నాల్గవది; మంత్రివర్గాన్ని రద్దుచేయటానికి కూడా Special Officers ను నియమిస్తారేమో అనే సందేహం కల్గుచున్నది. (నవ్వులు)

జిల్లా బోర్డులను పెడితే ఎక్కువగా ఖర్చయిపోతోంది, అసలే లోటుబడ్జెట్. అందువల్ల Special Officers ను నియమించిన తరువాత కొంత ఖర్చు తగ్గించామని మంత్రులు వారి ప్రసంగంలో చెపుతున్నారు. కాని ఖర్చులేమీ తగ్గలేదు. ప్రజలను మోసము చేస్తున్నారు. చిత్తూరునుండి అరగుంట వరకు 12 మైళ్ళ రహదారి ఉన్నది. ఆ రోడ్డు గోతులుపడిపోయింది ఇప్పుడు కనీసం 5 వేల రూ.లు ఖర్చుచేసి బాగుచేయిస్తేనే కాని అది ప్రయాణానికనుకూలంగా ఉండదు. ఈ 3 సం. ల నుంచి 1 రూపాయయినా ఖర్చు చేయకపోవడంవల్ల అట్లా వుంది ఒక జిల్లాలోని ఈ ఒక్క రహదారికే యింత డబ్బు ఖర్చుపెట్టవలసివస్తే రాష్ట్రంలోని యితర రహదారుల గతి ఏమి కావాలి? సకాలములో చిన్నచిన్న మరమ్మతులు చేయకపోవడం వలన యిప్పుడు ఎక్కువఖర్చు అవుతున్నది. జిల్లా బోర్డులకు ఖర్చు ఏమీ తగ్గలేదు. మళ్లీ Special Officers చేతిలో పెడితే ఇంతకు 3 రెట్లు అదనంగా ఖర్చుపెట్టవలసి వస్తుంది. ప్రజలపై అధిక పన్నులు వేయవలసి వస్తుంది.

Special Officers వలన జిల్లాబోర్డులు బాగుపడలేదు, ప్రజలూ బాగుపడలేరు. ఖర్చు అధికమవుతున్నది. ప్రజలపై ఎక్కువగా పన్నులు విధించే పరిస్థితి కల్గుతున్నది.

అనేక జిల్లాలలోని రహదారుల వెంబడి మంత్రులు కారులలో ప్రయాణిస్తున్నారు. ఆ రోడ్లు గోతులు, గొప్పులతో నుండుటవలన కార్లు పాడైపోయి, springs అన్నీపోయి కారు నడవకపోతే యింకొక కారు తీసుకుని వెడతారు కాని; ఆ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. వాటిని బాగుచేయించాలనే అభిప్రాయం కలుగదు. "మీ పరిపాలనలో ఇట్లా వుంది" అని ఎవరైనా హేళన చేస్తారేమో అనే భయంతో ఎవ్వరికీ చెప్పుకోరు. శాసనసభలో ఈ బిల్లు పెట్టినప్పుడల్లా "ఈ గడువు తీరే లోపున ఏదో ఒక నిర్ణయానికి వస్తాము; జిల్లా బోర్డులను

ఏర్పాటు చేస్తాము" అని మంత్రులు చెబుతున్నారు. Special Officers ను రద్దు చేసి జిల్లా బోర్డులు ఏర్పాటుచేసే విషయం కలలో అనుకోవలసిన విషయంగా వుంది. జిల్లా బోర్డు ప్రెసిడెంటుగా ఒక M.L.A. వుండాలని నేను వాదించను. M.L.A. లు పార్లమెంట్లు సభ్యులు అక్కరలేదు. జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గానికి, పంచాయతీ సభ్యులుగా నున్న యిద్దరిని నియమిస్తే ఇటువంటి సభ్యులంతా కలిసి అధ్యక్షుని ఎన్నుకోవచ్చు. ఈపనికి ఎక్కువ డబ్బు అక్కరలేదు.

జిల్లా బోర్డు మెంబర్లుగా నిలబడేవారు పంచాయతీ బోర్డు సభ్యులుగా వుండాలి. అట్లా అయినట్లయితే వారు ప్రజలచే ఎన్నుకొనబడిన వారుగా వుంటారు. రాష్ట్రంలో ఎక్కడో 1, 2 తాలూకాలలో పంచాయతీ ఎన్నికలు సక్రమంగా జరుగలేదు కాబట్టి అన్ని ప్రాంతాలలోను అట్లాగే ఉంటాయనుకోవడం న్యాయం కాదు. పంచాయతీ బోర్డు సభ్యులను నామినేట్ చేసి అక్కడి ప్రజలందరికీ ఓటింగు హక్కు కల్గజేస్తే న్యాయంగా వుంటుంది. ఒక్కొక్క నియోజకవర్గానికి యిద్దరు సభ్యులను ఎన్నుకుంటే జిల్లాబోర్డు పరిపాలన సక్రమంగా సాగుతుంది. ప్రజలకు చాలా మేలుకలుగుతుంది. ఈ విషయం శ్రద్ధగా ఆలోచించవలసిందిగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ఈ బిల్లుపైన వెంటనే నిర్ణయం తీసుకోకూడదు. రెండు రోజులపాటు ఈ బిల్లును గురించి సమగ్రమైన చర్చ సాగించాలి. మంత్రులకు పగలు వీలు లేకపోతే రాత్రులైనాసరే కూర్చొని చర్చించాలి. అంతగా కావాలంటే ఒక నెల గడువు తీసుకొని ఆ నెల లోపల జిల్లా బోర్డుకు ఎన్నికలు జరిపి జిల్లాబోర్డులకు ప్రెసిడెంటులను ఏర్పాటుచేయాలని మనవి చేస్తున్నాను. మనం హైద్రాబాద్ రాష్ట్రంలో కలియబోతున్నాము. అక్కడి పరిపాలనా వ్యవహారం వేరుగా వుంది. అక్కడ జిల్లాబోర్డులే లేవు. మదరాసు రాష్ట్రంలో వుండగా "ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతోంది; అప్పుడు జిల్లా బోర్డులను ఏర్పాటు చేసుకోవచ్చును" అని ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులుకూడా చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి 3 సం॥లు అయినది. ఇంతవరకూ జిల్లా బోర్డులను ఏర్పరచుకుందుకు మనకు సామర్థ్యం లేక పోయింది. ఇప్పుడు హైద్రాబాదుతో కలిస్తే మళ్లీ 3 సం॥ల కయినా జిల్లా బోర్డులు ఏర్పడుతాయనే నమ్మకం లేదు. రెండు రోజులు సమగ్రంగా చర్చించిన మీదట ఒక నిర్ణయం తీసుకొని కావాలంటే ఒక నెల పొడిగించి, ఈ లోపున జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించాలి. ఒక constituency నుంచి పంచాయతీ బోర్డు సభ్యులుగా వున్న యిద్దరిని జిల్లా బోర్డు సభ్యులుగా elect చేయాలని మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

Sri D. Kondaiah Chowdary] [25th September 1956

వంటి చర్య తీసుకోవడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈవిధంగా Special Officers District Board యొక్క పనులు నిర్వర్తించడంలేదు. కాబట్టి వెంటనే సక్రమమైనటువంటి District Boards ను constitute చేసి వారికి పరిపాలన అప్పగించడం న్యాయంగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగానే జరుగుతున్నట్లయితే రోడ్లే కాకుండా Schools లోను, Hospitals లోను కూడా చెడ్డపనులలోకి దిగడానికి అవకాశం కలుగుతుంది. Schools విషయంలోగాని, వైద్య సౌకర్యాల్లోగాని ప్రజలకు సహాయం జరగడానికికూడా అవకాశం లేనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ మధ్య Local Administration Minister గారు వచ్చినపుడు వారికి మనవిచేసుకొన్నాము. ఆ School ను వారు inspection కూడా చేశారు. అక్కడ చూస్తే విరిగిపోని కుర్చీగాని, ఊగులాడనటువంటి table గాని ఉందేమో వారే చూచివచ్చారు. అలాంటి పరిస్థితులలో District Board President గనుక ఉంటే ఆ విధంగా జరుగుతుందా? అని అడుగుతున్నాను. Finance లేదని మొదలియారుగారు చెప్పారు. Finance లేనంతమాత్రాన District Board administration ను complete గా Government వారే తీసుకోవాలనే అభిప్రాయం న్యాయమైనది కాదని మనవిచేస్తున్నాను. మనం విడిపోయిన మరునాడే మన పొరుగున ఉన్న రాష్ట్రంలో elections పెట్టుకొని District Boards ను సక్రమంగా నిర్వర్తించుకొంటున్నారు. అక్కడ ఈ deficit గొడవలేదు, ఏమిలేదు. పనులు సక్రమంగా జరుగుతున్నాయి.

ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాబోర్డులకు deficit వస్తోందో లేదో నాకర్థం కావడం లేదు. భారత దేశంలోని ప్రతి రాష్ట్రి లోను జిల్లాబోర్డులు constitute చేయబడుతూ ఉంటే ఒక్క హైదరాబాద్ రాష్ట్రంలో District Boards లేవుగనుక ఇక్కడకూడా District Boards ఉండాలా లేదా అని అక్కడకు పోయిన తరువాత ఆలోచించాలి అంటున్నారు. Central Government కూడా District Boards యొక్క అధికారాలను ఇదివరకుకంటె ఎక్కువచేసి, బాధ్యత కలిగినటువంటి అధికారాలు వాటికి అప్పజెప్పినట్లయితే ప్రభుత్వము సక్రమంగా నడవడానికి అనువుగా ఉంటుందనుకొంటున్నది. U. P. లోను, బీహార్ లోను District Boards Administration చాల పకడ్బందీగా జరుగుతోంది. వాటిని ఆదర్శప్రాయంగా తీసుకొని మన District Boards ను కూడా constitute చేస్తే చాల బాగుంటుంది. మన పొరుగున ఉన్న ఈ మద్రాసు రాష్ట్రంలో elections జరిగినపుడు మనరాష్ట్రంలో ఎందువల్ల Postpone చేయబడ్డాయో అర్థం కావడంలేదు. కేవలం సవతితల్లి ప్రేమతో చూస్తే ఏమీజరగదు. ప్రమాదాలు ముంచుకుపోతాయా? అని విరక్తిచెంది District Boards నే abolish చేస్తే బాగుంటుందని

కొందరు అంటున్నారు. Elected District Boards ఉన్నప్పుడు 52 మంది మెంబర్లు గొడవ చేస్తున్నారు. ప్రభుత్వం సక్రమంగా జరగడంలేదని అవి తీసేసి Special Officer ను పెడితే బాగుంటుందని అనుకొన్నాము. ఇప్పుడు ఆ అభిప్రాయము మార్చుకొని, District Boards కి Special Officer ఉండేదానికన్న elected body, అది ఎంత పాడైనప్పటికి, administration సక్రమంగా నిర్వర్తిస్తారు కనుక అది ఉంచేనే మేలని చెపుతున్నాను. అసలు District Boards నే abolish చేసి ఆ అధికారం కలెక్టరుకే అప్పగించినట్లయితే ఇంతకన్న శోచనీయమైన పరిస్థితి ఏర్పడుతుందని మాత్రము మనవి చేస్తున్నాను. అదికూడా కాకుండా Local Administration పద్ధతిని వికేంద్రీకరణ చేస్తామని చెపుతూ District Boards కు స్థానిక స్వపరిపాలనా పద్ధతిలో జరగడానికి అవకాశం లేకుండా మళ్లీ Centralised Administration ప్రకారం నడపుతామనడంలో అర్థం లేదు. అది సిద్ధాంతానికి విరుద్ధం అని కూడా మనవి చేస్తున్నాను. District Boards సక్రమంగా జరగడం లేదంటున్నారు. ప్రజలెన్నుకొన్న District Boards లోనే సక్రమంగా జరగకపోతే మనంకూడా ప్రజలచేత ఎన్నుకోబడిన వాళ్లమే. ఇక్కడ మాత్రం ప్రభుత్వం సక్రమంగా జరుగుతోందా అంటే లేదు. చెంగల్ రాయనాయుడుగారు చెప్పినట్లు ఇవి కూడా తీసేసి ఒక Special Officerను రాజేంద్రబాబు appoint చేస్తే సరిపోతుంది. (Interruption) అక్కడ బాగా లేదు, ఏదీ perfectగా లేదు. Perfection అనేది relative term ఇట్లుంటే బాగుంటుందని ఎవరు చెప్పలేరు. అందువల్ల Central administration report బాగుండలేదు. Provincial Gvernment కు Special Officer ను appoint చేయడం బాగుండ లేదు. Municipalities కు, District Boards కు Special Officer ను appoint చేయడంలో అర్థం లేదని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి ప్రజలచేత ఎన్నుకోబడి నటువంటి వారు సక్రమంగా నిర్వర్తించలేరనే భయం, బెంగపెట్టుకొని District Boards నే తీసి పారేయాలని చెప్పడం అర్థరహితమైన వాదనని నేను మనవి చేస్తున్నాను.

Finance విషయంలో, ఇందాక చెంగల్రాయ నాయుడుగారు కూడ చెప్పారు. అది నిజమే. పరిస్థితులు ప్రత్యక్షంగా అగుపడుతున్నాయి. ఈ రోజు గవర్నమెంట్లు జిల్లాబోర్డులకు ఖర్చుపెట్టవలసినటువంటి డబ్బుతో వెనుకటి deficit ను పూడ్చుకొంటూ Budget ను balance చేస్తామంటె పరిస్థితులు చక్కబడవు. Deficit పోతుందనే ఉద్దేశంతో, ఈరోడ్లపనులన్నీ మానివేస్తే, ఆఖరుకు ఈరోడ్లన్నీ తెగిపోయి నానా భీభత్సం పట్టినప్పుడు, ఆ రోడ్లన్నీ బాగుచేయవలెనంటె ఎన్ని కోట్లు కావలసివస్తుందో మీరే ఆలోచించండని మనవి చేస్తున్నాను. అంతేగాక,

ఒక practical difficulty ఉన్నది. కొన్ని గ్రామాలకు పంచాయితీబోర్డులు ఉన్నాయి. ఈనాడు ప్రభుత్వముయొక్క గౌరవము, మర్యాద దక్కింది అంటె, ఈ local development works కు Central Government కొంత డబ్బు ఇచ్చిందికాబట్టి, దానికి తోడు శాసన సభ్యులు local గా కొంత వసూలుచేసి, ఆ పనులను సాధిస్తున్నారుకాబట్టి, కొంతగాకపోయినా కొంత ప్రభుత్వము చేస్తున్నదనే భావము ప్రజలలో కలుగుతున్నది. పంచాయితీబోర్డులు కొంత, గవర్నమెంటు కొంత contribute చేస్తున్నారుకాబట్టి ఈ local development works జరుగుతున్నాయి. కాని ఎక్కడైతే పంచాయితీబోర్డులు లేవో అక్కడ పంచాయితీ బోర్డులు ఇవ్వవలసినటువంటి contributions జిల్లా బోర్డులు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. local development works గ్రామాలలో జరగాలంటె, Local people కొంత, ప్రభుత్వము కొంత ఇచ్చినప్పుడే, కనీసం మూడవభాగమైన జిల్లాబోర్డులు ఇవ్వవలసియుంటుంది. కాని District Board ను అడిగేదానికి వీలులేకుండా ఉన్నది. ఈ local development work లో Special Officers శ్రద్ధ తీసుకోవడంలేదు కాబట్టి, ఆ యా గ్రామాలలో మంచినీటి నూతులుగాని, చిన్నచిన్న రోడ్లుగాని బాగుచేసుకోడానికి వీలులేనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్రామస్థులు, మేము కొంత contribution ఇస్తాము, గవర్నమెంటు కొంత ఇస్తుంది, మీరుకూడ కొంత contribute చేయండి అని Special Officers కు దరఖాస్తు పెట్టుకొంటె, వారు మాకు finance లేదని చెప్పుతున్నారు. కాని ప్రసిడెంట్లు గనుక ఉంటే ఆ రకంగా జరగదు. ఆ గ్రామాలలో local development works జరగడానికి వీలుంటుంది. కాబట్టి దీనిని ప్రత్యేకంగా ఆలోచించవలసి యున్నది. ఇతర విధాలుగా రోడ్లువేసే పరిస్థితులు లేవు అని చెప్పుతున్నారు గనుక local development works ద్వారానైనా కొన్నికొన్ని సాధించుకోవాలంటె, ఈ District Boards ను వెంటనే constitute చేయవలసిన అవసరంఉన్నది. వీటిని ఏ రకంగా constitute చేయాలనే ప్రశ్న వచ్చినప్పుడు, ఈ విషయాన్ని హైదరాబాదుకుపోయినతరువాత ఉభయులు ఆలోచన చేస్తామని గోపాలరెడ్డిగారు చెప్పారు. కాని అక్కడ అవి లేవు కాబట్టి, ఇక్కడ కూడ అవి తీసివేయాలంటే అర్థంలేదు.

THE HON Dr. B. GOPALA REDDI :— అక్కడ Nominated Boards ఉన్నాయి.

SRI D. KONDAIAH CHOWDARY :— nominated Boards మంచివికాదని అనుకొంటున్నాము. అటువంటప్పుడు ఈరకమైన ఒక కొత్త విధానాన్ని ఇక్కడ రూపొందించి అమలు జరగడానికి ప్రయత్నించవచ్చు లేదా ఆలో

చిస్తామంటె, అందుకు ఒక సంవత్సరం గడువు అక్కరలేదు. మనము ఒక నెలలో ఎట్లాగూ హైదరాబాదుకు వెళ్లుతున్నాము. కనుక ఈ గడువు 2,3 నెలలు పొడిగిస్తే చాలును. అంతేగాని ఒకసంవత్సరంవరకు పొడిగించినట్లయితే ఈ గుంటలు, రోడ్లు ఇవి ఎప్పటికి కూడా బాగుపడవు అని మనవి చేస్తున్నాను. మేము ఏమి General Elections పెట్టమని చెప్పడంలేదు. పంచాయితీ బోర్డులో ఉన్నటువంటి సభ్యులు ప్రజలచేత వయోజన వోటింగు పద్ధతిలో ఎన్నుకోబడినటువంటివారే. వారిచేత జిల్లా బోర్డులకు Indirect Elections జరిపించవచ్చు. Parliament లో కూడ Indirect Elections పెట్టితే బాగుంటుందని నెహ్రూగారు కూడ చెప్పారు. Indirect Elections అంటే, వెంకటేశ్వర్లుగారు దేనికీ ఒప్పుకోరు కాబట్టి దీనికికూడ ఒప్పుకోరు అనుకొంటాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇతర విధమైన దేనికీ ఒప్పుకోకుండా ఉంటేనే దేశము బాగుపడుతుంది కనుక ఒప్పుకోవడంలేదు.

SRI D. KONDAIAH CHOWDARY :—మేము ఇది ఎంత న్యాయంగా చెప్పినా, వారికది పథ్యంగా రుచించకపోవచ్చు. రోగికి పథ్యం చెప్పితే, అది అతని కది రుచించక పోయినప్పుడు, దాన్ని గురించి బాధ పడవలసిన అవసరం లేదని చెప్పుతున్నాను, డాక్టర్లు మంచి prescription చేసినప్పుడు, అది రోగికి నచ్చక పోతే, prescription is bad అంటే లాభం లేదు. అందు వల్ల, indirect elections కొన్నిటిలో పెట్టవలెననే సిద్ధాంతాన్ని పెద్ద పెద్ద వారు కూడ ఆమోదించారు. ఎట్లాగూ పంచాయితీ బోర్డులలో, వయోజన పద్ధతిలో elections జరుగుతున్నాయి, మరల ఇప్పుడు ఈ జిల్లా బోర్డుల ఎన్నికలు వయోజన పద్ధతిలో జరగాలంటే చాలా డబ్బు అవుతుంది. జిల్లా బోర్డులు భరించ లేవు, ప్రభుత్వము కూడ deficit budget లో ఉన్నది గనుక ప్రభుత్వము భరించే స్థితిలో లేదు కాబట్టి దానికి alternative గా, ఒకరకమయినటువంటి ప్రజాస్వామ్య సిద్ధాంతానికి అనుగుణ్యంగా ఒక పద్ధతిని మేము చెప్పుతున్నాము, ప్రతి నియోజక వర్గములో ఉన్నటువంటి పంచాయితీ బోర్డుల సభ్యులందరు కలిసి ఒక constituency గా ఏర్పడి ఇద్దరు సభ్యులను ఎన్నుకొంటే అది న్యాయంగా ఉంటుంది, ఇతర దేశాలలో కూడ, indirect elections జరుగుతున్నాయి. అమెరికాలో కూడ జరుగుతున్నాయి. కనుక దాన్ని గురించి భయపడవలసిన అవసరం లేదు; అయితే indirect election పెడితే, దాంట్లో తాము వచ్చేందుకు అవకాశ ముంటుందో లేదో తమ పార్టీకి సంఖ్య వచ్చేందుకు వీలుంటుందో లేదో అనే అభిప్రాయముతో ఉండ వచ్చును.

SRI PILLALAMARRI VENKATESWARLU :—జమీందార్లకు అమ్ముడు పోయే వాళ్ళు ఉన్నంతవరకు indirect elections వల్ల నష్టము వస్తుంది.

SRI D. KONDAIAH CHOWDARY :—ఒక పార్టీ, ఒక సిద్ధాంతము కాకుండా; indirect elections పెట్టినప్పుడు ఎవరైనా గెలవనివ్వండి దానికి భయపడ నవసరం లేదు. అందువల్ల District Board ఎన్నికలలో మేము గెలవలేకపోతామేమో, District Board Administration లో మేము భాగస్వాములు కాక పోతామేమో అనే భయము కూడ అనవసరమని చెపుతున్నాను. అందువల్ల నేను చేసే practical suggestion ఏమిటంటే, ఈ విధంగా Indirect Elections పెట్టినట్లయితే, ఎన్నికలు త్వరగా జరుపవచ్చు, డబ్బుకూడ ఎక్కువగా ఖర్చుకాకుండా జరుపవచ్చు, ఒక విధంగా ప్రజాస్వామ్య సిద్ధాంతాని కనుగుణంగా కూడా ఉంటుంది. అంతేకాకుండా, ఇంకొక విషయం చెప్పవలసి యున్నది. పంచాయతీ బోర్డు ప్రసిడెంట్లయితే కొద్దిమందే ఉంటారు. అప్పుడు వెంకటేశ్వర్లు చెప్పినట్లు డబ్బుగలవాళ్లు కొంటే కొనవచ్చు. కాని ఈపద్ధతిలో అది కూడ సాధ్యం కాదు. దేశం మొత్తంమీద వంద పంచాయితీలు ఉంటాయి. ఒక్కొక్క దాంట్లో 8, 10 మంది సభ్యులు ఉంటారు. అనగా దాదాపు వెయ్యి మంది కలిసి ఎన్నుకొంటే అది చాలావరకు న్యాయంగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. వాళ్లందరు పెద్ద మనుష్యులే. వారుకూడ ప్రజలచేత ఎన్నుకోబడి నటువంటి వారే. అలాంటప్పుడు వాళ్లచేత ఎన్నుకోబడి నటువంటి సభ్యులచేత సక్రమంగా, న్యాయంగా పరిపాలన జరుగుతుంది. ఈ విధమైన ఎన్నికలు సులభంగా జరుపవచ్చును. డబ్బుకూడ ఖర్చు కాకుండా జరుపవచ్చును. Widest franchise గా ఉంటుందికూడ. కనుక దీనిని ప్రభుత్వంవారు ఆమోదించవలెనని కోరుతున్నాను - కనుక ముఖ్యమంత్రిగారికి నేను ఒక మనవి చేస్తున్నాను. ఈ విషయంలో వెంకటేశ్వర్లుగారు, United Congress Party Leader గారు, ఈ విధంగా నలుగురు Party Leaders కలుసుకొని దీనిని సావకాశంగా ఆలోచించి ఆమోదిస్తే బాగుంటుందని, అంతవరకు అనగా రేపటికో, ఎల్లుండికో దీనిని వాయిదా వేయవలసిందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా, బహుశ ఈ బిల్లు శాసన సభకు తీసుకురావడం, దీనిని వ్యతిరేకించడం ఇది మూడవసారి అనుకొంటాను. గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినతరువాత ఇది రెండవసారి కావచ్చును. ఇంతకుముందు నన్ను మాట్లాడమని కోరినప్పుడు, బహుశా, కాంగ్రెస్ పార్టీతరఫున చెంగల్ రాయనాయుడు, కొండయ్యచౌదరిగార్లు చక్కని సలహాలు ఇస్తారేమోనని

ఉద్దేశంతో వారినే ముందు మాట్లాడమని కోరాను. వారు ఒక అభిప్రాయము చెప్పారు. అది చాలా విచిత్రంగా ఉంది. ఒక శాసనసభ నియోజకవర్గంలో ఉండే పంచాయితీబోర్డుల సభ్యులద్వారా ఎన్నికలు జరపవలెనని చెప్పారు. ఆ విషయము కొండయ్యగారు చెప్పుతూ, దీనికి కమ్యూనిస్టులు భయపడుతున్నారని చెప్పారు. మా కటువంటి భయమేమి లేదు. ఎందుకంటె, ఉదాహరణకు చెప్పుతున్నాను. ఈ రోజున నా constituency లో అయిదు పంచాయితీబోర్డులు ఉన్నాయి. అందులో నాలుగు పంచాయితీ బోర్డులలో మేము majority లో ఉన్నాము. దీనినిబట్టి మేము వస్తామో, వారు వస్తారో కొండయ్యగారు ఆలోచించుకోవచ్చు. కనుక దాన్నిగురించికాదు మేము భయపడేది. అసలు ఇది సరియైన పద్ధతి కాదు అని చెప్పుతున్నాము. ఈనాడు జిల్లాలలో ఎన్ని పంచాయితీబోర్డులు ఉన్నాయి, ఎన్ని పంచాయితీ బోర్డులలో ఎన్నికలు జరుగుతున్నాయి, ఏఏ పార్టీవారు ఎంతమంది ఉన్నారని కొంత ఆలోచించుకోండని నేను కోరుతున్నాను ఇదివరలో ఈలాంటి సూచనలు వచ్చినప్పుడు, ఆనాడు అన్ని పంచాయితీబోర్డులలో ఎన్నికలు జరగలేదు, చాలా తక్కువపంచాయితీబోర్డులు ఉన్నాయనిచెప్పాము. కృష్ణాజిల్లాలో సుమారు వెయ్యిగ్రామాలు ఉంటే, నాలుగువందలకు లోపుగా పంచాయితీబోర్డు లున్నాయి. కాబట్టి మిగిలిన గ్రామాలలో ఏమిచేయాలని? వారికి ప్రాతినిధ్యం ఏవిధంగా చేయాలనే సమస్య వచ్చి మొత్తము పంచాయితీబోర్డులన్నీకూడ ఏర్పాటు చేసిన తరువాత ఇది ఆలోచించవచ్చుననే ధోరణిలో చర్చలు జరిగాయి. మొత్తము పంచాయితీబోర్డులు ఏర్పాటుచేస్తామని Gazette Notification జరిగింది. కాని పాత పంచాయితీలకు ఇదివరకు ఎన్నికలు జరగలేదు, కొత్త పంచాయితీలకు ఇంకా ఎన్నికలు ప్రారంభించలేదు, 1,2 పంచాయితీలకుతప్ప. కాబట్టి పంచాయితీబోర్డుల నుంచి జిల్లాబోర్డు ఎన్నికలు జరుపుతాము అనడం, అందులో ఒక constituency నుంచి ఇద్దరు సభ్యులను ఎన్నుకోవాలని చెప్పడం చాలా విచిత్రంగా ఉంటున్నది, అది సరియైన విధానం కాదని చెప్పవలసియున్నది.

Elections లో మేమేదో ఓడిపోతామనిచెప్పే సిద్ధాంతము సరియైనదికాదు. పైగా మేము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉండగా మా కమ్యూనిస్టుపార్టీ వారు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజగోపాలాచారిగారితో లాలూచీ అయి జిల్లా బోర్డులు అన్నీ రద్దు చేయించామని శ్రీ చంగలరాయ నాయుడుగారు అన్నారు. అది నిజముకాదు. అప్పటివరకు జిల్లా బోర్డు ప్రెసిడెంట్లు చాలా కాలముగా జిల్లా బోర్డు పరిపాలనలో ఉన్నారు. ఇక ఎన్నికలు జరిపించండి, జిల్లా బోర్డుల term extend చేయడము ప్రజాస్వామ్య సిద్ధాంతానికి వ్యతిరేకము, అప్పటికే ఒక సంవత్సరము కాలము పొడిగింపుచేశారు, ఇకమీదట వాయిదావేస్తూ

Sri V. Visweswara Rao] [25th September 1956

పొడిగించకండి, ఎన్నికలు జరిపించండి అని ప్రజలే కోరారు. అంతేకాని మేము ఆ విధముగా ఎన్నడూ కోరలేదు. వారు ఆ విధముగా అనుకోవడము ఊహ అనే అంటాను. ఇప్పుడు మనకు వేరే రాష్ట్రము వచ్చింది. ఇప్పుడుకూడ ప్రజలు అదే విధముగా ఎన్నికలు పెట్టించమనే కోరుతున్నారు. మన రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వము యితర పార్టీల పొత్తుతో United Congress Party అనే పేరుతో ఏ విధంగా శాసనసభకు సభ్యులు అధికసంఖ్యాకముగా ఎన్నుకోబడినారో, అదే విధముగా జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించితే, అక్కడ కూడ అధికసంఖ్యాకులుగా మెంబర్లు ఎన్నుకోబడవచ్చును గదా! అలాంటి సందర్భములో ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వానికి సందేహము ఎందుకు కలుగుతున్నదో అర్థము కావడము లేదు. కాబట్టి మేము ఎన్నికలు పెట్టండి అని చెబుతున్నామే కాని, జిల్లా బోర్డులలో యింకా యీ Special Officers నే continue చేస్తూ, వాయిదాలు వేసుకుంటూ పోండి అని చెప్పడములేదు. ప్రతిసారీ కూడ ప్రభుత్వము యీ పొడిగింపుకు తీర్మానము తెచ్చినప్పుడల్లా, మేము వ్యతిరేకిస్తూనే ఉన్నాము. మా మాదిరిగా మీరు కూడ వ్యతిరేకించండి, ఎన్నికలు పెట్టించండి అని మీరుకూడ కోరండి. అని మేము మొదటినుంచీ, యీ తీర్మానము వచ్చినప్పుడల్లా మిమ్ములను దీనిని వ్యతిరేకించమని కోరుతూనే వస్తున్నాము. ఈ రోజునకూడ అదే చెబుతున్నాము. చంగలరాయనాయుడుగారిని మేము ముఖ్యంగా యీ తీర్మానాన్ని వ్యతిరేకించమనిన్నీ, ఎన్నికలుపెట్టేటట్లు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయటానికి పూనుకోండి అని కోరుతున్నాము. అంతేకాని దీనికి ప్రత్యామ్నాయముగా మీరు ఏదీ చెప్పటములేదు గనుక మేము కూడ చెప్పడములేదు అని చెప్పే రూపములో యిదిఅంతా ఏదో దొడ్డిదారికి తీసే మాటలు చెప్పడమువల్ల ప్రయోజనము లేదు. ప్రతి సందర్భములో కూడా, మేము ఎన్నికలు కావాలనే చెబుతూ వస్తున్నాము. ఇది postpone చేయడము ఎంతమాత్రము న్యాయముకాదు, సరియైన విధానము కానేకాదు. ఇప్పటివరకు 3 నెలలు పొడిగించుతున్నామని, ఆరునెలలు పొడిగించుతున్నామని, సంవత్సరము పొడిగించుతున్నామని, చెబుతూ, ప్రతిసారీ పొడిగిస్తూ వస్తున్నది ప్రభుత్వము. అలాంటిది, మూడునెలలు అయిపోయింది, ఆరు నెలలు అయిపోయింది, సంవత్సరము అయిపోయింది. ఈ విధముగా సంవత్సరాల కొలది జరపటానికి చూస్తున్నారు. ఆనాడు రాజగోపాలాచారిగారు మీకు ఆంధ్ర రాష్ట్రము ఏర్పడ్డది, ఇకమీరు ఎన్నికలు పెట్టుకోండి అనిచెప్పారు. మద్రాసు రాష్ట్రమునుంచి మనము విడిపోయివచ్చిన తరువాత, అక్కడవారు జిల్లాబోర్డులకు ఎన్నికలు జరుపుకున్నారు. అక్కడ ప్రజలు కోరారుకాబట్టి, ఎన్నికలు జరిపించి, జిల్లాబోర్డులు ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధముగా యిక్కడకూడ

25th September 1956] [Sri V. Visweswara Rao

ప్రజలు ఎన్నికలు కావాలని అంటున్నారు గనుక మనముకూడ ఎన్నికలు జరుపుకుంటే మంచిది. అంతేకాని యీ Special Officers చేత జిల్లాబోర్డులు ఎంత కాలము మేనేజి చేయించగలరు? ఒనికి కాలము అంతములేదా అని అడుగుతున్నాను. మొత్తము భారతదేశము అంతటాకూడా జిల్లాబోర్డులు కావాలి. స్థానిక స్వపరిపాలన కావాలి, అ నిర్ణయము ను తీసుకున్నారు. ఇదివరకు కానటువంటి రాష్ట్రములలో కూడ, అంటె ముఖ్యంగా బీహార్ రాష్ట్రములో, హైదరాబాదు రాష్ట్రములో జిల్లాబోర్డులు కావాలి, ఎన్నికలు జరిపించండి అని resolutions గూడ pass చేయడము, అవి శాసనసభ్యులు ఆమోదించి బిల్లుతెచ్చి శాసనసభలో ప్యాసు చేయడముకూడ జరిగింది. ఆదేవిధముగా అన్ని రాష్ట్రములలో కూా ఒకప్రక్కన స్థానిక స్వపరిపాలన వికేంద్రీకరణ చేయాలి అను కోరుతూ ఉంటే, మనరాష్ట్రములో జిల్లాబోర్డులు ఎందుకు, యివి ఎత్తివేయాలనో లేకపోతే యివి పూర్తిగా రద్దుచేయాలనో, వారికి యీనాడు పదవులు లేవుకాబట్టి, యీ Special Officers రావడమువల్ల వారికి అధికారాలు లేవుకాబట్టి యివి పూర్తిగా తగ్గించి వేయాలనో, లేకపోతే డబ్బులేదు అనే సాకుతో ప్రస్తుతానికి యీ Special Officers ను continue చేయమనో, ఏదో ఒక ఉద్దేశ్యముతో యీబిల్లును తీసుకుని వచ్చారు. ప్రభుత్వానికి ఎన్నికలకోసము ప్రస్తుతము డబ్బు లేక గా వచ్చు. మనరాష్ట్రబడ్జటు యీనాడు లోటుబడ్జటే. అదేవిధంగా జిల్లాబోర్డులకు లోటుబడ్జటు ఉండవచ్చు. రాష్ట్రబడ్జటు లోటుబడ్జటు అయినంత మాత్రాన మనము ఊరుకున్నామా? ఏదోవిధంగా, పన్నులు వేసి ఆలోటును పూడ్చుకోటానికి ప్రయత్నించడములేదా? లోటు పూడ్చుకోటానికి కేంద్రప్రభుత్వాన్ని గ్రాంటు యివ్వమని, లోను యివ్వమని మనము కోరడము లేదా? Finance Commission వచ్చినప్పుడు మన ఆర్థికలోటును వారికి తెలియజేసి, మనకు యిచ్చేవాటా యింకా ఎక్కువ చేసుకోటానికి కోరుతున్నాము గదా! ఆదే విధముగా మన జిల్లా బోర్డుల సంగతి కూడ వారితో చెప్పి, లేక యింకొక విధముగా ఆ లోటు పూడ్చుకోటానికి వేరు మార్గాలు అన్వేషించ కూడదా? ఇతర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నవో మనముకూడ అదే విధముగా చేయమని కోరుతున్నాను ఇప్పుడు ఎలుకలు ఉంటే ఇల్లు తగులబెట్టుకుంటామనే సిద్ధాంతానికి మేము రాము! ఎలుకలు ఉంటే, అవి పట్టి చంపటానికి ప్రయత్నిస్తాము కాని, యిళ్లు తగులబెట్టుకోము. అదే మాదిరిగా ఎన్నికలు జరపాలంటే జిల్లా బోర్డులకు డబ్బు లేదు అంటే, లోటును పూడ్చుకోటానికి ఏదో మార్గములు కనిపెట్టి ఎన్నికలు జరుపుకోవాలి గాని, అసలు జిల్లా బోర్డులే లేకుండా చేయడము మంచి విధానము అవుతుందా అని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు జిల్లా బోర్డులకు ఏదో Advisory Committees అని పెట్టారు. కాని

Sri V. Visweswara Rao] [25th September 1956

యీ నాడు అక్కడ జిల్లా బోర్డులలో జరిగేది ఏమిటో గుర్తించారా అని అంటున్నాను. అక్కడ జరిగేది ఏమీలేదు. నేను జిల్లా బోర్డు Advisory Committee Member అని చెప్పడము వల్ల, ఒక మీటింగుకు వెళ్లాను. అక్కడ జరిగేద అంతా చూస్తే, నేను యిది వరకు ఎప్పుడో 1937వ సంవత్సరములోనో, 1939 వ సంవత్సరములోనో, నాకు బాగా జ్ఞాపకము లేదు. అప్పుడు చల్లపల్లి రాజాగారు జిల్లా బోర్డు అధ్యక్షుడుగా ఉన్నప్పుడు చేసిన తీర్మానాలు యీ నాటి వరకూ అమలు జరగకుండా అట్లాగే మూలుగుతూ ఉన్నవి. అవి యింతవరకు అమలు జరుపలేదు. ఆ విధముగా ఉండి పోవటానికి కారణము ఏమిటని అడిగితే, అప్పట్లో ఏవో కొన్ని రోడ్లు, బ్రిడ్జీలు పునాదిరాళ్లు మాత్రము వేశారు. అవి పూర్తిచేయకుండా నిలిచిపోయియున్నవి. ఎప్పుడో ఆనాడు Railway Cess Fund నుంచి జిల్లా బోర్డులకు రావలసిన సొమ్ము యీ నాటి Special Officers తీసుకుని ఉపయోగించటానికి వీలులేకపోయినదని అన్నారు. ఆ డబ్బు అట్లాగే నిలిచి పోయియున్నది. అందువల్ల ఆరోడ్లుకాని బ్రిడ్జీలుకాని పూర్తి చేయబడలేదని Special Officer గారు చెప్పారు. కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు ఏ 15, 16 లక్షల రూపాయలో Railway Cess Fundలో నుంచి రావలసిన Allotment నిలిచిపోయి యున్నదని Special Officer చెప్పారు. ఈడబ్బుమరల జిల్లాబోర్డులుఎన్నికలద్వారాre-constitute ఐనప్పుడే ఆ సొమ్ము ఉపయోగించుకో గలుగుతారట. ఎందువల్ల అలాంటి పరిస్థితి ఏర్పడాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఎన్నికలద్వారా ఏర్పడ్డ ఆనాటి జిల్లా బోర్డు అనేక తీర్మానాలు చేసింది. అవి అన్ని ఆమోదింప బడ్డవి. ఏనాడో 1934 లోనో, 1935 లోనో allot చేయబడిన డబ్బు యీనాటివరకు ఉపయోగించుకోటానికి వీలు లేకుండా ఉండిపోవడమువల్ల ఆ డబ్బు అంతా అలాగే మూలుగుతూఉన్నది. ఇంత వరకు అది ఖర్చు చేయబడ లేదు. ఇలాంటి పనులు ఎన్నో un-executed గా నిలిచిపోయినవి. ఆ జిల్లాలో రోడ్లుచూస్తే, నిజంగా అక్కడ పరిపాలన జరుగుతున్నదా, నిజంగా ప్రభుత్వం ఉన్నదా, అనిపిస్తుంది. ప్రభుత్వము ఏమైనా అజ్మాయిషీ చేస్తున్నదా లేదా అని అనుమానములు కలుగుతున్నది. ఈ విధముగా యీ రోడ్ల పరిస్థితి ఎందువల్ల కలిగింది అని ప్రశ్నించగా, అందులో కొన్ని High-ways Department కు సంబంధించిన రోడ్లు అని చెబుతున్నారు. ఈ విధముగా కాలయాపన చేయడము జరుగుతున్నది. ఆ రోడ్లు బాగు చేయటానికి యింతవరకు ఏలాంటి ప్రయత్నములు జరగ లేదు. అందువల్ల ఆ రోడ్లు బొత్తిగా ఉపయోగించటానికి వీలు లేకుండా ఉంటున్నవి. ఈ విధమైన పరిస్థితులు ఉంటున్నప్పుడు జిల్లా బోర్డుల పరిపాలనకు ప్రభుత్వము ఎందువల్ల పూనుకో కూడదు అని అడుగుతున్నాను. Elections జరిపి జిల్లా బోర్డులు re-constitute అయితే ప్రజలకు

రహదారి, రాకపోకల సౌకర్యాలు ఏర్పడుతవి. ఈ సంగతి నేను చెప్పకపోతే, ప్రభుత్వమునకు మాత్రము తెలియదా ? ప్రభుత్వము యీ విషయములో ఎందుకు శ్రద్ధ తీసుకోకూడదో అర్థము కావడము లేదు. ఈ నాడు జిల్లా బోర్డులకు Advisory Committees ని ఏర్పాటు చేసిన సందర్భములో, వాటికి సంబంధించిన G. O లో ఒక మాట ఎక్కువగా చేర్చారు. అది యేమిటంటే, Advisory Committee వారు ప్యాసు చేసిన సలహాలు ఈ Special Officers పాటించ నవసరము లేదని చేర్చారు. అలాంటప్పుడు యీ కమిటీ యొక్క అవసరమేమిటో అర్థము కాదు. Special Officers పాటించ నవసరము లేదని అంటే, యీ కమీటీలు ఎందుకు స్థాపించాలి ? ఈ విషయము మేము మంత్రిగారి దృష్టికి తేగా, వారు ఆ జి. ఓ. ను సవరిస్తామని చెప్పారే గాని, యింత వరకు ఆ G. O. ను సవరించిన పాపాన యీ ప్రభుత్వము పోలేదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఆ G. O. ను clarify చేస్తూ Special Officers కు వేరే instructions పంపించడమైనది.

SRI V. VISWESWARA RAO:—G. O. ను clarify చేస్తూ instructions పంపించామని మంత్రిగారు చెబుతున్నారు. అలాంటప్పుడు ఆ విషయము మెంబర్లకు తెలియపరచ నవసరంలేదా? ఎందుకు తెలియపరచలేదు. Members కు తెలియపరచక పోవడంవల్ల నాకుమాత్రం అందులో ఏదో ఉన్నదన్న సందేహము కలుగు తున్నది, అలాంటి పరిస్థితులలో, యిక ఆ కమిటీ మీటింగుకు వెళ్లాలా, అక్కరలేదా అనే సందేహము కలుగుతున్నది ఈ విషయము నేను మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ప్రభుత్వము G. O. ను clarify చేస్తూ పంపించిన instructions మెంబర్లకు పంపించి ఉంటే, అవి మేము అర్థము చేసుకోటానికి వీలు ఉండేదికదా ! ఏమైనప్పటికిని ఒక సంస్థకు ఒక Advisory Committee ని ఏర్పాటు చేసినప్పుడు, ఆ కమిటీ జిల్లా బోర్డుల ఉపయోగమునకుగాను సలహాలు యిస్తే, అవి Special Officers విన నవసరములేదని ప్రభుత్వము instructions యిస్తే, అంతకన్న అవమానకరమైన విషయము మరొకటి ఉండదు అప్పుడు ఆ కమిటీ నామమాత్రపు కమిటీయేనని చెప్పక తప్పదు. అలాంటప్పుడు ఆ కమిటీని ప్రభుత్వము ఏర్పాటుచేయకుండా నే ఉండవలసింది. Members ను అవమానించడమనేది తప్ప వేరుకాదని మంత్రిగారికి, మంత్రివర్గాని కందరకూగూడా విన్నవిస్తున్నాను.

ఇదిగాక మరొక ఉదాహరణ మంత్రిగారి దృష్టకి తెస్తున్నాను. మా కృష్ణా జిల్లాలో బంటుమిల్లులో ఒక High School ఉన్నది. ఆ స్కూలు Headmaster యొక్క నడవడి సరిగాలేదు అని అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి

Sri V. Visweswara Rao] [25th September 1956

తెచ్చాము. వారు Special fees వసూలు చేస్తున్నారు. వారు ఏ ఉద్దేశ్యముతో ఆ ఫీజు వసూలుచేస్తున్నారో అందుకు ఆ సొమ్ము ఉపయోగపరచడము లేదు. ఈ విషయం మంత్రిగారిదృష్టికి, ప్రభుత్వ దృష్టికిగూడా తెచ్చాము. చాలా స్కూల్సులో యీలాంటి ఫీజు వసూలుచేసి దుర్వినియోగము చేస్తున్నారు. బంటుమిల్లి Headmaster విషయము మంత్రిగారికి చెబితే, ఆయనమీద చర్యతీసుకోకుండా, ఆయనను transfer చేశారు. ఆయనమీద విచారణకూడా జరపలేదు. ఆయనను transfer చేసినంత మాత్రాన, ఆయనచేసిన అక్రమ చర్యలు, లోటుపాటులు ఏ విధంగా పరిష్కరించబడుతాయి? ఒక సారి ఒక Headmaster ను punish చేస్తే, యిది మిగతా వారందరికి గుణపాఠముగా ఉండేదిగదా!

ఇకపోతే జిల్లా బోర్డులకు Special Officers గా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వము ఏర్పాటుచేసింది. ఆయన అధ్వర్యానే బోర్డు పరిపాలన అంతా సాగిపోతున్నది. జిల్లా కలెక్టరు అంటే, ఆయనకు ఎన్ని పనులు ఉంటాయి? ఒక ప్రక్కన జిల్లాలో ముఖ్యంగా Revenue Administration, యింకొక ప్రక్కన District Planning Committee Work, మరొక ప్రక్కన జిల్లా బోర్డు, యివిగాక వేరే, మంత్రులు యింతమంది ఉన్నప్పుడు, ఏ ఒక్క మంత్రి అయినా, కృష్ణా జిల్లాలో అడుగు పెట్టనిది కోస్తా జిల్లాల నైపుకు పోవటానికి వీలుండదు. ఏ రోజున చూచినా ఏ ఒక్క మంత్రి అయినా, ఒకరితరువాత యింకొకరు పోతూనే ఉన్నారు. జిల్లా ఆఫీసరు అయినప్పుడు, ఆయన మంత్రిగారివెంట ఉండక తప్పదు. అలాంటప్పుడు ఆయన విధులు ఏ విధంగా నిర్వహించగలడు? ఒక్క మంత్రులే కాదు, Revenue Board Members కూడా వస్తూ ఉంటారు. ప్రతిరోజు సాధారణముగా ఏ మంత్రిగారు వస్తున్నారనో, ఏ Revenue Board Member వస్తున్నాడనో, గవర్నరు వద్దనుంచి ఏ కబురో వస్తునే ఉంటుంది. దీనివల్ల కలెక్టరు చాలా busy గా ఉంటారన్న సంగతి గుర్తించాలి. ఇలాంటప్పుడు జిల్లాబోర్డు పరిపాలన ఎట్లా నిర్వహించ గలుగుతాడు? అందులో యీ సంవత్సరము ఒకసారికి రెండుసార్లు, మూడుసార్లు కృష్ణ వరద వచ్చింది. వానలుకురిసి చేలలోకి నీరు నిలిచిపోయి పంటలు పాడై పోయినవి. ఆ సందర్భములో మంత్రులుగాని, Revenue Board Members గాని వచ్చి చూచిపోతూనే ఉన్నారు. మన మిత్రుడు కూర్మయ్యగారు కాదు అని అంటున్నారుగాని నేను ఒక నెలరోజులపాటు కలెక్టరుగారివెంట తిరిగాను. ఆయనకు ఎప్పుడూ, ఏ రోజు చూచినా ఏదో ఒక అర్జంటు కాగితము రావడమో, ఏ అధికారో రావడమో జరిగింది. ఆయనపని అంతా ఆ నెలరోజులు disturb అయ్యే ఉన్నది. అందులో మాది కృష్ణా జిల్లా. కొన్ని జిల్లాలకు సెంటరుజిల్లా.

ప్రతి అధికారి ఆ జిల్లాలోగుండా పోవాల్సిందే. కలెక్టరుగారు చెప్పేది నిజమా, అబద్ధమా అని నేను తెలుసుకోటానికి, వారివెంట ఒక నెలరోజులు తిరిగాను. నెలలో అన్నిరోజులూ కాకపోయినా, నెలలో కనీసము జాస్తిరోజులు ఆయనకు బొత్తిగా తీరిక అనేదే ఉండదు. పైగా ఆఫీసు work కు చాలా భంగము, disturbance జరగడము కనబడుతున్నది ఇంత busy officer కు యీ జిల్లాబోర్డు పరిపాలన, జిల్లా అంతటికి ప్రజలతో సంబంధించిన పనులు చేయించాలి. అలాంటి వారికి యింత పెద్దపని అప్పజెప్పటము సరికాదు. అందులో ప్రత్యేకంగా Revenue తో ముడిబడి ఉన్నవారికి యిలాంటి పని అప్పజెప్పటము ఏమంత భావ్యముకాదు. పనులు సక్రమంగా జరగవు. ఎప్పటికైనా జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిగి, జిల్లాబోర్డులు re-constitute అయితే, అప్పుడు యీ జిల్లాబోర్డు పరిపాలన తనకు లేకుండా చేస్తే, ఆనాటినుంచి యిప్పటికన్నా యింకా ఎక్కువ పనులు చేయగలుగుతానని ఆయన అన్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI:—అంటే, జిల్లాబోర్డుల పరిపాలననుంచి ఆయన relieve చేయమని అన్నారా ?

SRI V VISWESWARA RAO:— జిల్లాబోర్డు పరిపాలననుంచి ఆయనను relieve చేయమనే అన్నారు. ఇప్పుడు తెలంగాణా జిల్లాలలో జిల్లా బోర్డులు ఉన్నవి. దేశము అంతటాకూడా ఉన్నవి. ఎన్నికలద్వారా constitute అయిన జిల్లాబోర్డులే కావాలని ప్రజలు అంటున్నారు. ఈ విషయం నేను చెప్పడం లేను. ప్రజల అభిప్రాయము ఎట్లాఉన్నదో, పోయి అడగండి. లేదా information తెప్పించండి. ప్రజలలో చాలా ఆందోళనగాఉన్నది. ఈ మధ్య దేశములోఉన్న Local Administration మంత్రులు అందరు సమావేశమై జిల్లా బోర్డుల పరిపాలననుగురించి కొన్ని నిర్ణయాలు చేసినట్లుగా అయిదారు నెలల క్రిందట పత్రికలలో చూచాము. అది అంతా పోయి, యింకా యీ Special Officers నే పరిపాలనలో మరొక సంవత్సరము పాటు continue చేయాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యము ఉండినట్లు కనబడుతున్నది. ఆ విధముగా చేసే బదులు అసలు యీ జిల్లా బోర్డులే అవసరము లేకుండా పూర్తిగా ఎత్తివేస్తేనే మంచిదనిపిస్తుంది. అట్లా చేయటానికి యిక్కడ ఒక తెల్లకాగితము మీద నల్లగీత వ్రాసితెచ్చి ప్యాసుచేస్తే మంచిదిగదా ! దీనికి యింత ఆర్భాటము అక్కరలేదు. దీనికి మంత్రిగారు పూనుకుంటే సరిపోతుంది. కొంతమంది యీ జిల్లా బోర్డులు లేకపోతే పదవులు, అధికారాలు ఎప్పటికీ లేకుండాపోతాయేమోనని విచారపడినను, యిట్లా ప్రతి సంవత్సరము వీటిని పొడిగించుకుంటూపోయే పరిపాలన అయినా ఏర్పడకుండాపోయేదైనా ఏర్పడి

Sri V Visweswara Rao] [25th September 1956

ఉండేదేమోనని అనుకుంటున్నాను. కాబట్టి ప్రజలు కోరుతున్నట్లుగా జిల్లా బోర్డు లను reconstitute చేసి ప్రజాపరిపాలన సాగించ వలసిందని కోరుతున్నాను. అంతే కాని యీ రూపములో యీ బోర్డుల పరిపాలన సాగించడము సరికాదని అంటు న్నాను. ఒకవేళ యితరదేశములలో జరిగేటట్లుగా Indirect Elections జరపాలని కోరేటట్లు అయితే, జిల్లాలలో ముందు పంచాయితీ గ్రామాలలో elections జరి పించండి. అందులో గెలిచివచ్చిన మెంబర్లనుంచి జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపించ డము మంచిది కాని, కొండయ్యచౌదరిగారు చెప్పినట్లు పంచాయితీ మెంబర్లనుంచి ఏ యిద్దరినో ఒక్కొక్క constituency నుంచి ఎన్నుకోవలసిందని అంటే, మిగిలిన యావత్తు అరవై గ్రామాలకు ప్రాతినిధ్యములేకుండాపోయే పరిస్థితి తప్ప మరేమి కాదు. ఇలాంటిది సరియైన పద్ధతి కాదని మంత్రిగారి దృష్టికి తెస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI P. GUNNAYYA :— అధ్యక్షా, on a point of information ఇది వరలో అసెంబ్లీ జరిగినపుడు కాంటీనులో భోజనం గాని టిఫినుగాని (ఫలహారములు) పెట్టించేవారు ఇప్పుడు ఉదయం 9 గంటలనుంచి 1 గంట 1-30 వరకు అసెంబ్లీ సాగుతూఉన్నది. అందుచేత కనీసం భోజనం ఏర్పాటైనా రేపటినుంచి అయినా ఏర్పాటుచేస్తారా అని అడుగుచున్నాను.

Mr. DEPUTY SPEAKER :— ఆకలిగొన్న వారికి తగిన ఏర్పాట్లు రేపటినుంచి లభ్యం అయ్యేటట్లు చెయ్యబడును.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :— ఉపాధ్యక్షా, ఈ రోజున మన లోకలుబోర్డుల మంత్రిగారు ఇంకా సంవత్సరము అంటే వచ్చే 1957 డిశెంబరు 10 వరకు మన జిల్లాబోర్డు ఎలక్షన్సు ప్రొలాంగు చెయ్యడానికి అమెండుమెంటు బిల్లు తీసుకువచ్చినారు. దానిని నేను వ్యతిరేకిస్తున్నానని మనవి చెయ్యడములేదుగాని కొన్ని విషయాలు మనవి చెయ్యవలసి ఉంది. 1952 అక్టోబరునుంచి ఈఅమెండుమెంటుబిల్లులు తెస్తున్నారు. అసలు మద్రాసుఅసెంబ్లీలో ఉండగానే 1952 అక్టోబరులోనే వచ్చింది. ఈ విషయం 1952 October నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరము కొన్ని చిక్కులు రావడము ప్రతి సంవత్సరము ప్రొలాంగు చేస్తున్నాము. ఇప్పుడు విశాలాంధ్ర వస్తున్నది. హైదరాబాదులో పద్ధతి వేరు ఇక్కడి పద్ధతి వేరు. అవి ఇవి కలిపి సమన్వయపరచి వచ్చేసంవత్సరం డిశంబరు లోపున ఎన్నికలు జరుపుకొనవచ్చును అనే ఉద్దేశ్యముతో మంత్రిగారు అమెండుమెంటు తీసుకువచ్చారని భావిస్తున్నాను. కాని ఇందులో కొంతమంది అయిదు సంవత్సరాలవరకు మాకు సమన్వయం పనికిరాదు సెపరేటుగా పరిపాలించు

కుంటాము అనే పద్ధతిలో మనతో కలుస్తున్నారు. కాబట్టి 5 సంవత్సరాలవరకు అవసరములేకుండా, మనకు అసెంబ్లీ ఎలక్షన్సు లేవుకాబట్టి, పంచాయితీబోర్డు ఎలక్షన్సు అయిపోయినవి కాబట్టి ఆ మెంబర్లద్వారా జిల్లాబోర్డులను స్థాపించు కుందామనుకున్నాము. ఈ డిశంబరునాటికి complete చేసికుందామని ఇదివరకు బిల్లు పెట్టుకున్నాము. ఇప్పుడు మళ్ళీ అమెండమెంటు తీసుకొనిరాబడింది. అక్టోబరు మొదటితేదీనుంచి మన ఉద్యోగస్థులు సిబ్బంది అక్కడకు మార్చడము తరువాత నవంబరు ఆఖరువరకు సక్రమముగా పనులు జరుపుకొనడానికి ఉద్యోగస్థులకు ఎక్కువ అవకాశము ఉండదు. మనకు రెండుమాసాలు వ్యవధి కావాలన్నది అందరూ అంగీకరిస్తారు అని నేను భావించుచున్నాను. ఆ కారణముచొప్పున మన 11 జిల్లాలలో జిల్లాబోర్డు ఎలక్షన్సు 1,2 మాసములు పొడిగించినంతమాత్రమున మనకు అభ్యంతరము ఉండదు. ఇదివరకు మన నిర్ణయముల ప్రకారము సక్రమముగా జరిగినవి. కాబట్టి రెండుమాసములు అంటే బాధఉండదు అని అనుకొంటున్నాను.

తరువాత District Board లు సక్రమముగా పని చెయ్యడములేదు అనేది ఇది కొత్తగా చర్చించ నవసరములేదు. ఉద్యోగస్థులద్వారా పని సక్రమముగా జరగలేదనే విషయము ఉన్నది. ఈ Advisory Board ల వల్లకూడా ప్రయోజనము ఏమీలేదు.

ప్రస్తుతము నేనుకోరేది ఏమిటంటే ఫిబ్రవరి, మార్చి లోపున మనకు అవకాశము ఉన్నదా అని అడుగుచున్నాను. మన M. L. A లకు ఎలక్షన్సులేవు, పార్లమెంటు ఎలక్షన్సుఉన్నా బాధలేదు. పంచాయితీ ఎలక్షన్సు చేసుకున్నాము కాబట్టి ఫిబ్రవరి, మార్చి లోపున Dt. Board electons చేసుకొనవచ్చును అని మనవి చేస్తున్నాన. అందుకు అవకాశము లేనపుడు ఈ Advisory Board లను మార్చివెయ్యవలెను. మనకొండయ్య చౌదరిగారు, చెంగ్రాయనాయుడుగారు, అప్పారావుగారు కొన్ని సూచనలు చేశారు. రేపటివరకు టైము అడుగుచున్నారు. ఈరోజు Discussion అయిన తరువాత రేపు స్థిరపరచుకొంటే బాగా ఉంటుందని తమకు సలహాఇస్తూ ఇంతటితో శలవు తీసుకుంటున్నాను.

SRI V. KURMAYYA :—ఉపాధ్యక్షా, ఈ లోకలు బోర్డుల విషయము మూడుసార్లు ఈ House లోనే వాదోపవాదాలు చెయ్యడము, ప్రభుత్వము తిరిగి Advisory Councils లను వెయ్యడము, బిల్లులు తీసుకొనివస్తామని అనడము పరిపాటు అయిపోయింది. 1940 లో, శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు, ఈ స్పెషలు ఆఫీసర్లను వేస్తారు దాదాపు 9 సంవత్సరములు అయింది ఈ బోర్డులు

Sri V. Kurmayya] [25th September 1956

స్పెషలు ఆఫీసర్ల క్రిందనే ఉన్నవి. దానికి కారణము కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రజల చేతులలో ఉండేది. వారు జైళ్లకు వెళ్ళినప్పుడు advisory ప్రభుత్వము బోర్డులను అబాలిషుచేసి కొంతకాలం Special Officers క్రింద ఉంచారు. Lord Mayo 1879 ప్రాంతాలలో Decentralisation of Administration పద్ధతి కేంద్ర ప్రభుత్వం ప్రజల చేతులలోకి రావలెనని Local Self-Government చట్టము తీసుకొనివచ్చి ప్రజలకు administration బ్రిటిషువారే ఒప్పగించారు.

ఈ postpone చెయ్యడములో ఉన్న conspiracy ని ఈనాడు బైటపెట్ట దలచుకున్నాను. 1936 నుంచి నేను M.L.A. గా ఉంటున్నాను. రాజగోపాలాచారిగారి హయాములో మన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు Local Self Government మంత్రిగా ఉండేవారు. అప్పటిలో జిల్లా Educational Councils Non-brahmins చేతులలో ఉండేవి. వాటిని Non-brahmin అయిన గోపాలరెడ్డి గారిచేత రద్దు చేయించాలని రాజగోపాలాచారిగారు ప్లాను వెయ్యడము మేము పార్టీలో oppose చెయ్యడము జరిగింది. తరువాత వాటిని abolish చేసి Advisory Board లను పెట్టడము, అవీ పోవడము మనకు తెలిసిన విషయమే. ఆ రోజులలో Gazetted Officers అంతా Brahmins ఉండేవారు. అందుచేత రాజగోపాలాచారి గారు ఈప్లాను వేశారు. Non-brahmins మంత్రివర్గంలో ఏమి చేశారని అడగ వచ్చును. అంతకు పూర్వం పరిపాలన సక్రమముగా జరిగింది. 1935 వరకు Diarchy క్రింద Justice Party పరిపాలన బాగా సాగింది. 1936 లో కాంగ్రెసు పార్టీ, ప్రజారాజ్యం కోసం పోరాడిన కాంగ్రెసు పార్టీ కుట్రపన్ని adult franchise తీసివేసి administration అంతా centralise చెయ్యవలెననే భావముతో చేసిన కుట్ర ఇది అని చెపుతున్నాను. రాజగోపాలాచారిగారితో ప్రారంభించాము. ఆయన పోయిన తరువాత ప్రకాశంగారు వచ్చారు. ఆయన ఏపాపం ఎరుగనివారు. ఆయనవచ్చి పంచాయితీ రాజ్యం స్థాపిస్తాము అన్నారు. ఆయన జీవితంఅంతా పంచాయితీ రాజ్యస్థాపన కోసము కష్ట పడ్డారు. దానిని స్థాపించడానికి చంద్రమౌళిగారి ద్వారా పంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చారు. అమలు చేయవలసి వచ్చేసరికి ప్రకాశంగారు పడిపోయారు. తిరిగి రాజగోపాలాచారిగారు వచ్చారు. పంచాయితీలు రద్దుచేయాలనే భావం మళ్లీ వచ్చింది. అప్పటినుంచి ప్రజలు వోటుహక్కును exercise చేయకుండా పరిపాలనను centralise చేసి కొద్దిమంది మంత్రులు పరిపాలనచేసే భావం ఉన్నదని నేను అనుకోవడం చేతనే conspiracy అని అన్నాను. 4 సంవత్సరాల నుంచి కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నది - రాజగోపాలాచారిగారైతేనేమి, ప్రకాశంగారైతేనేమి, గోపాలరెడ్డిగారైతేనేమి ఈనాల్గుసంవత్సరాలలో ఒక decision తీసుకోవచ్చు. కాని ఇప్పుడు

25th September 1956] [Sri V. Kurmayya

Advisory Boards వేసి Special Officers ద్వారా జిల్లాబోర్డులను నడిపిస్తున్నారు. ఈ Advisory Boards లో ఉండే members ఎవరు? నూటికి ఇద్దరికి వోట్లుండే రోజులలో ఎన్నుకోబడిన ex - District Boards Presidents ఇంకాలో మెంబర్లా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. అందరి ప్రజలకు వోట్లుండే ఈరోజులలో నూటికి మూడువోట్లు ఉండే రోజులలో ఎన్నుకోబడిన వారిని మెంబర్లుగా వేసి, వారికి ఏ అధికారం లేకుండా, వారి సూచనలు కలెక్టరు ఆమోదించ వలసిన అవసరం లేకుండా Nominated Board చేయడం భావ్యమా? అక్కడ ఉండే మంత్రుల పైన M. L. A ల పైన ప్రజలకు ఎంత అభిమానం ఉన్నదో, అదేవిధంగా జిల్లా బోర్డు మెంబర్ల పైన కూడా ఆదే విధంగా ప్రజలకు అభిమానం ఉంటుంది. పంచాయితీలు ఎప్పుడుపెడతారో, అన్ని గ్రామములకు పెట్టడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదు. ఈ విషయమై తర్కించ వలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఒకటిచెప్పవచ్చును. ప్రజల చేతుల లోనికి అధికారం ఇవ్వడానికి వీలు లేదు; పరిపాలన బాగాలేదు. కాబట్టి centralise చేస్తాము అనే నిర్ణయం తీసుకోవచ్చును, మంత్రులే అంత పరిపాలన చేస్తాము అంటే నాకు అభ్యంతరం లేదు. కాని అలా చెప్పరు. అలా చెబితే వోట్ల కోసము ప్రజల దగ్గరకు మళ్ళీ వెళ్ళాలనే భయం. ఈ విషయంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు అనే భావం తీసుకో కూడదు. ఎన్నికలు అందరూ కావాలంటున్నారు. ఎన్నికలు costly అవుతాయి; లక్షలులక్షలు ఖర్చుఅవుతాయి అంటున్నారు. ఎవరు ఖర్చు చేయమన్నారు లక్షలు లక్షలు? ఎందుకు చెయ్యాలి? లంచాల కోసము. పార్టీల కోసము ఖర్చులు చేయడం ఎందుకు? ఎన్నికలు పెడితే ప్రజలే కొంత కాలానికి వోట్ల విలువ తెలుసు కుంటారు. పంచాయితీలకు, జిల్లా బోర్డులకు ఎన్నికలు జరపకుండా M. L. A. లకు మాత్రం జరిపితే ఏమి లాభంలేదు, ప్రజలు educate కారు. చదువుకున్నా చదువు కొనక పోయినా వోటరు uneducated అయినా నాలుగు సార్లు పోలింగుకు వెడితే ప్రజలకే తెలుస్తుంది ఎవరికి వోటు ఇవ్వాలో. ఈ రకంగా చేయడం అనేది కుట్ర. కుట్ర అనడంలో నిజమే అనుకుంటు న్నాను. ప్రజలకు ఉండే వోటు హక్కును వినియోగించుకోనివ్వకుండా, ఎన్నికలు పెట్టకుండా, Nominated Boards పెట్టి Special Officers కే అధికారం ఇవ్వడం న్యాయమైనపని కాదు. ఇది డెమాక్రసీకి వ్యతిరేకం. కాంగ్రెసువారు డెమాక్రసీ పద్ధతుల ప్రకారం నడుస్తాము అనేవారు. ప్రజల సహకారం కావాలంటే ప్రజలకు ఉండే హక్కులను తీసివేసి ఎన్నికలు లేకుండా Special Officers చేత పరిపాలన నడిపిస్తే సహకారం రాదు. కలెక్టర్లకు ఈ విషయాలన్నీ చూడడానికి time లేదు. జిల్లా బోర్డులు ప్రజా ప్రతినిధుల చేతులలో ఉంటే ఒక పాఠశాల పెట్టడమో, రోడ్డు

చేయడమో ఉంటుంది. M. L. A.s కలెక్టర్ల దగ్గరకుపోయి చెబితేనే దిక్కులేదు. M. L. A.s కూడా part and parcel of Government అని అంటున్నాము. అటువంటివారు చెబితేనే గతిలేదు. శ్రీకాకుళం జిల్లాలో Special Officers ఒకటి రెండు సంవత్సరాలలో 75 వేలు T. A. draw చేసినట్లు మంత్రిగారు చెప్పారు. దీనినిబట్టి ఎంత దుర్వినియోగం జరుగుతుందో తెలుస్తోంది.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—T. A. of the whole establishment అది.

SRI V. KURMAYYA:—నేనుచెప్పేది ఏమిటంటే officers సక్రమంగా tours చేయడంలేదు. సాయంత్రం వెడతాడు. ఒకరోజు ఉంటాడు. మరునాడు ఉదయమే తిరిగి వస్తాడు. మూడురోజులకు T. A. వ్రాస్తాడు. ప్రజలలో మీకు నమ్మకం లేనప్పుడు ప్రజల servants అయినవారిపై మాకు నమ్మకం ఎట్లా ఉంటుంది? తాను అధికారని అనుకుంటాడు; ప్రజలు servants అనుకుంటాడు. కాంగ్రెసువారు ఉద్యమం రోజులలో ప్రజల servants అని చెప్పుకున్నారు. ఈ రోజులలో అధికారులు ప్రజా ప్రతినిధులనే అవమానం చేయడము చూస్తున్నాము. దీనికి ప్రభుత్వం కూడా కారణమని చెప్పక తప్పదు. ఉద్యోగస్థుల మీద సక్రమమైన చర్య తీసుకుని discipline లో పెడితే వారు ఈ విధంగా చెయ్యరు. ముఖ్యమంత్రిగారు ఎవరికి వారిని వదలివేశారు. Interfere కారు. అందుచేత ఎవరి ఇష్టాలప్రకారం, ఎవరి గ్రూపుల ప్రకారం వారికి చేసుకుంటున్నారు. ప్రజాప్రభుత్వం అనేది పూర్తిగా నశించిపోయింది. Local-Self Government మంత్రిగారిని నేను ఏమీ అనను. ఆయనకు అంతా వదలితే దీనికి ఒప్పుకోరు. ఇదిఅంతా ముఖ్యమంత్రి గారిది. Adult franchise ప్రకారం elections పెడితే forward communities కి land lords కి అధికారం రాదనే భయం వారికి ఉన్నది. ఎందుచేతనంటే 80% వోట్లు బీదవాళ్ళ చేతుల్లో ఉన్నాయి—మాల, మాదిగ, పాకీవాళ్ళ చేతుల్లో ఉన్నాయి. ఇటువంటివారి వోట్లు అంటే గోపాల రెడ్డిగారు వారి వర్గంవారు భయపడుతున్నారు. అయినా వారు ఎల్లకాలం ఎన్నికలు లేకుండా చేయలేరు. 6 సంవత్సరాలువరకు తప్పించుకోవచ్చు. తరువాత అయినా ఎన్నికలు పెట్టవలసిందే. తప్పదు. పరిపాలన సక్రమంగా జరగాలంటే, democracy సక్రమంగా జరగాలంటే, ఎన్నికలు జరిగితీరాలి. దీనిపై ఇప్పుడు వోటు తీసుకోకుండా పార్టీమీటింగులో పెట్టి discuss చేసి సక్రమమైన చర్య తీసుకొనే విషయమై పార్టీ ఆలోచించాలని కోరుతున్నాను.

(At this stage Mr. Speaker resumed the Chair)

25th September 1956]

SRI G. NARASIMHA MURTY :— అధ్యక్షా, జిల్లా బోర్డుల ఎన్నికల పొడిగింపు ఇది మూడవసారిగానో, రెండవసారి గానో ఈ సభముందుకు రావడం. గతసారి ఈ ప్రతి పాదన తీసుకు వచ్చినపుడు మంత్రిగారు ఇదే ఆఖరు ప్రతిపాదన; రాబోయే డిసెంబరులో బహిరంగంగా ఎన్నికలు జరపడానికి సిద్ధంగా ఉన్నాము అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దృష్ట్యా, అందుకు ఉండే సాధక బాధకాలు దృష్ట్యా, తిరిగి ఒక సంవత్సరం పొడిగించ వలసిందని ఇప్పుడు ప్రతిపాదించారు. తెలంగాణా area లో జిల్లా బోర్డులు nominated boards గా ఉండడం చేత ఈ పొడిగింపు అవసరమైనది అని వారు సెలవిచ్చారు. కనీసం nominated boards అయినా అక్కడ ఉన్నప్పుడు ఇక్కడ బోర్డులను Special officers తో continue చేయడం ఏమంత మంచిగా ప్రభుత్వం ఉద్దేశించిందో నాకు బోధపడడం లేదు. జిల్లా కలెక్టరు Special Officer అయినపుడు I. A. S, I. C. S. ప్యాసయిన వారు అవడం చేత జనసామాన్యం తో స్నేహసంబంధాలు కాని వారి కష్టసుఖాలు తెలుసుకోడానికి కాని అవకాశాలు ఉండవు. అలా లేనందుకు మనం నిందించము. అది సహజం. జిల్లా కలెక్టరుగా వారికి ఎన్నో బాధ్యత లున్నాయి. జిల్లా ప్లానింగు విషయంలో, ఇరిగేషన్ వ్యవహారాలలో, Small savings organisation విషయంలో లెక్కలేనన్ని బాధ్యత లున్నాయి. ఆయనకు తీరిక ఉండడమే కష్టం ఇంకా జనసామాన్యంతో సంబంధం పెట్టుకోలేదని నిందించడం సబబుకాదు. సమర్థించరాని బరువు కలెక్టరు మీద పెట్టి దానిని సక్రమంగా చేయడం లేదని శాసనసభలో విమర్శించడం సమంజసము కాదు. స్థానిక సంస్థల బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వం మరొకమార్గం ఆలోచించాలి.

కనీసం అటువంటి Special Officers ల చేతులలో అధికారం అంతా పెట్టి వారిని పరిపాలన చేయమనడంకంటే తెలంగాణాలో వలెనే కనీసం మెంబర్లను nominate చేసినప్పటికి కూడా మంచిదే. ఎందుకంటే సమర్థులైనవారు, ఈ స్థానిక సంస్థలలో అనుభవం కలిగినటువంటి సభ్యులు అనేకమంది ప్రజానీకంలోఉన్నారు. అటువంటివారితో ప్రతి జిల్లాకు 15 లేక 20 మందిని nominate చేసి ఎందుకు ఆచరణలోకి తీసుకురాకూడదో నాకు బోధపడడంలేదు. కనీసం అలా చేసినట్లయితే అటు తెలంగాణా ప్రజానీకం గాని, నాయకులు గాని మన తెలంగాణ ఆదర్శాన్ని ఆంధ్ర తీసుకొన్నదని చాల ఆనందిస్తారేమో ! అందుచేత కనీసం అక్కడ, ఇక్కడ ఒకే పద్ధతిలో పునర్నిర్మించే లోపల అటువంటి నామినేటెడ్ బోర్డును వేసినాకూడా ఈ special ఆఫీసరు విధానానికంటే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. అదీగాక ఎప్పుడు చూచినా ఈ జిల్లాబోర్డు నిత్యం ఈలాగే పొడిగింపు, పొడిగింపు అని చెప్పేసి అంటుంటే ఆఖరుకు ఆలోచించగా, ఆలోచించగా జిల్లాబోర్డులు అనే

పేరు మరచిపోయి ఇది పొడిగింపుల బోర్డు అనేటటువంటి భావంలోకి వస్తారేమో అనేటటువంటి స్థితి ప్రజలలో ఏర్పడింది. అందుచేత నా మనవి ఏమంటే, గౌరవ సభ్యులు మన కొండయ్యగారు చెప్పినట్లుగ, తొందరపాటుగ, ఈ వేళ దీ మీద ఓటింగు తీసుకోకుండ ఏదో ఒక పద్ధతి పంచాయితీ సభ్యులతోనో, లేక nominated పద్ధతితోనో, లేకుంటే కలెక్టర్లను తగ్గించి వేరే ఇపుడుఉన్న adviser లకు సంపూర్ణమైన అధికారాలు ఇచ్చే పద్ధతితోనో, ఏదో ఒకటి అన్నిపార్టీల నాయకులను సమావేశంచేసి మరల దీనిని పునర్విచారణచేసి ఒక ప్రజారంజకమైన విధానాన్ని ఈ జిల్లాబోర్డుల పరిపాలనలో తీసుకొనివచ్చి, ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేయవలసిన అవసరం ఉన్నది.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, మళ్ళా ఈ జిల్లా బోర్డుల Special Officers ల పదవీ కాలాన్ని పొడిగించడానికి మన ముందుకు బిల్లు వస్తుందని అనుకో లేదు. కాని యిలాంటి బిల్లు ఈ రోజు రావడం కూడ దురదృష్టం అని అనుకొంటున్నాను. ప్రధానంగా అందులో చెప్పబడిన కారణాలు ఏమంటే మనము ఆంధ్ర ప్రదేశమును ఏర్పాటు చేసుకొనబోతున్నాము కాబట్టి ఈ మధ్య కాలంలో మన జిల్లా బోర్డుల ఎన్నికలు జరిపించడం సాధ్యం కాదేమో, తర్వాత అక్కడ జిల్లా బోర్డుల కార్య కలాపములను కూడ చూచి సమన్వయం చేయవలసినటువంటి అవసరం ఉన్నదని చెప్పారు. ఇది బహుశా సాకు మాత్రమే తప్ప సరియైనటువంటి కారణం కాదు. ఎందుకంటె సమన్వయం అని చెప్పవలసి వస్తే అన్ని రంగాలలో సమన్వయం చేయవలసి నటువంటి అవసరం ఉంది. ఒక జిల్లా బోర్డుల పరిపాలన మాత్రమే కాదు. ఈ వేళ మన Revenue కు సంబంధించిన పరిపాలన గాని, లేక Public Health కు సంబంధించి నటువంటి పరిపాలన గాని, అలాగే ఇతర యావత్తు శాఖలలో కూడ కావలసినంత సమన్వయం చేయవలసిన అవసరం ఉంది. సమన్వయం బహుశా ఇంతలో జరుగుతుందనే నమ్మకం నాకు లేదు కూడా. ఒక కార్యదర్శిని పెట్టి మళ్ళా తిరిగి తెలంగాణ శాఖ వేరుగాను ఆంధ్రశాఖ వేరుగాను పెట్టి, మామూలుగా కార్యక్రమాన్ని ఏదోకొంత కాలం సాగించవలెనని అనుకొంటూ ఉన్నారు. బహుశా ఇది పది సంవత్సరముల కాలమైనా పట్టవచ్చును. మొత్తం అక్కడి కార్యక్రమాలను ఇక్కడి కార్యక్రమాలను జాగ్రత్తగ పరిశీలన చేసి సమన్వయం చేయవలెనంటే, general elections వస్తాయి కాబట్టి మళ్ళీ డిసెంబరులో ఎన్నికలు జరపడం అసాధ్యం, మరీ అసందర్భంగా ఉంటుంది కూడా దానికొరకు పొడిగించక తప్పదు అన్నటువంటి కారణం చెప్పినట్లుగా ఉంటే అది చాల సహేతుకంగా ఉండేది. కాని దీనిని గురించి గత సారే చర్చ జరిగింది. గతసారి కూడా చెప్పాం మళ్ళా మీరు డిసెంబరు

అంటున్నారు. కాబట్టి అప్పటికి general ఎన్నికలు రాబోతున్నాయి. పొడిగించాలనేది ప్రభుత్వం యొక్క అభిప్రాయం అయితే, general ఎన్నికలు అయినతరువాత, యింకొక సంవత్సరం అనటంకన్న ఈ సంవత్సరంగాక మళ్ళీ ఇంకొక సంవత్సరంన్నర అదనంగా పొడిగించుకొంటే, General ఎన్నికలు అయిన తర్వాత, మనఎన్నికలు జరుపుకోటానికి అవకాశం ఉంటుంది. లేదా మీరు జరిపించాలంటే వెనువెంటనే జరిపించ వలసినది అనిచెపితే, ఇక ముందు పొడిగించడం అసంభవం. అది జరుగదుఅని చెప్పారు. కాని ఈవేళ పొడిగించడానికి మాత్రం పూనుకొంటున్నారు. జిల్లాబోర్డుల పరిపాలనను గురించి అనేకమంది చెప్పారు. మళ్ళా తిరిగి దానినే చెప్పడం అనవసరం. అప్పుడు Special Officersల ద్వారానే జిల్లాబోర్డుల పరిపాలన సాగించాలనేది, ప్రభుత్వము యొక్క అభిమతము కావచ్చును. ఎందుకంటే మూడు సంవత్సరాలుగా ఒక నిర్ణయానికి రాలేక పోయింది. అంతకుముందు ప్రభుత్వం రాలేక పోవచ్చును కాని తరువాత వచ్చినటువంటి ప్రభుత్వం ఇంత పటిష్టమైన ప్రభుత్వంకూడ రెండు సంవత్సరాలుగా కూడ ఒక నిర్ణయానికి రాలేకపోవడం అంటే బహుశా, జిల్లాబోర్డుల పరిపాలన ప్రజలకు అప్పగించ వలసిన అవసరంలేదు. ఏదో Special Officerల స్వాధీనంలోనే ఉంచాలనే అభిప్రాయం ఉంటే అసలు Special Officerలు కూడా అవసరం లేదని నేను అంటున్నాను. ఎందుకంటే ప్రధానంగా మూడుశాఖ లున్నాయి. Public Health ఉంది. దానికి కావలసింది Public Health వారే చూస్తున్నారు. జిల్లా బోర్డువారు ఒకచిన్న License ఇవ్వవలెనంటే Public Health వారి ఆమోదం పొందనిది వారు ఏమిచేయడానికి వీలులేదు. ఇక రోడ్ల వ్యవహారానికి వస్తే Highways వారి పరిశీలన లేకుండగ, జిల్లా బోర్డు జరిపించ గలిగింది ఏమిలేదు. అలాగే education. విద్యకు సంబంధించి వస్తే మళ్ళా తిరిగి విద్యాశాఖాధికారిని సంప్రతించకుండగా చేయ గలిగింది ఏమిలేదు. అందువల్ల మొత్తం ఈ మూడుశాఖలను కూడ ఇటు Public He:l.h కు, అటు Highways కు, ఇటు education కు అప్పచెప్పి అసలు జిల్లా బోర్డుకు పేరులేకుండ చేసివేస్తే చాలా బాగాఉండేది. ఉత్తమంగావుండేది. ఇప్పటికివిధానం మామూలుగా ఆ దారిలోనే పడిపోయిందికూడా, ఇప్పటికి దాదాపు ప్రజల పరిపాలన అంతరించి చాలాకాలం ఐంది. కాబట్టి ఇప్పుడు ఆగాటిలోనే పడివున్నది. కాబట్టి అవి చేయుటం అంత కష్టమైన పనికాదు. ఒక చిన్న G. O. ప్యాసుచేసి, అవసరమయితే శాసనసభయొక్క ఆమోదమును పొంది, ఈ పాటికీ దానికి కావలసిన కార్యకలాపమంతాకూడ కొనసాగించి ఉండవలసినది. లేదు ప్రజలపరం ఇవ్వాలనుకొన్నపుడు, ఏ విధానముప్రకారం ఇవ్వవలెను అనే

Sri Pragada Kotaiah [25th September 1956

విషయాన్నిగురించి ఇంతకాలంగా చర్చించి, పరిశీలన చేయవలసినటువంటి అవసరం ఏమిటి ? మొత్తంమీద జిల్లాబోర్డులను వయోజనులందరి వోటింగుతోటి ఎన్నికలు జరిపించడం అసాధ్యం, అనవసరం అని అనుకొన్నపుడు indirect election జరిపించ వచ్చును. ఇప్పుడు indirect election లో రెండుమూడు రకాలు ప్రతిపాదనలు చేశారు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఇద్దరు సభ్యులు వచ్చేటట్లుగా మొత్తం జిల్లాకు ఏదో 40 నుండి లేకపోతే 50 మంది జిల్లాబోర్డు సభ్యులు వస్తారని అంటున్నారు. కాని ప్రతి నియోజకవర్గాన్ని మాత్రం ఒక unit గ పెట్టడం మాత్రం మంచిది కాదు. దానివల్ల చాల చిక్కులుంటాయి. దానివల్ల చాల ప్రమాదాలు రావడానికికూడా అవకాశం ఉన్నది నిజంగా అలాంటిది ఏదైనా చేయాలంటే Revenue division basis గ తీసుకోండి. లేకపోతే ఆక Revenue తాలూకా basis గ తీసుకొని కనీసం ఆ తాలూకాలో ఉండే papulation basis మీద సంఖ్య నిర్ణయించి, ఆ మొత్తం పంచాయితిబోర్డులు, మరియు పంచాయితీ బోర్డు సభ్యులంతాకూడాకలసి ఎన్నుకొనేటటువంటి విధానాన్ని ఏదైనాఏర్పాటు చేసినట్లుగ ఉంటే, సరియైన ప్రాతినిధ్యంతోటి ప్రజలతాలూకు పెత్తనదార్లు జిల్లా బోర్డులకు రావటానికి అవకాశం ఉంటుంది. అలాంటిది ఏదైనా చేయాలిగాని, మరి ఇది ఆలోచించకుండగ, మనకు విపరీతమైనటువంటి బలం శాసనసభలో ఉన్నది కాబట్టి ప్రవేశపెట్టిన బిల్లు యధాతధంగా ప్యాసైపోతుందనే టటువంటి ఆలోచన తోటి, ఇలాంటి అసందర్భమైనటువంటి వ్యవహారాలను శాసనసభలో ప్రవేశ పెట్టడం బాగా లేదు, అనేటటువంటి విషయాన్ని నేను ప్రత్యేకంగా మనవి చేస్తూ దీనిని మరల పరిశీలనచేయవలెనని, ముఖ్యంగా, ముఖ్యమంత్రిగారిని, party leader గారినికూడా నేను అర్థిస్తున్నాను.

SRI M. RAJESWARA RAO:—అధ్యక్షా, నేను ప్రస్తుతం జిల్లా బోర్డులు సక్రమంగా పనిచేస్తున్నదా లేదా అనే సమస్యనుగురించి మాట్లాడ దలచుకోలేదు. ఈనాడు ఈ జిల్లాబోర్డుల సమస్యలు చాల చికాకుగ తలనొప్పి కలుగ చేస్తునవి. 1952 సంవత్సరం అనగా C. Rajagopalachari గారు ముఖ్య మంత్రిగా ఉన్నపుడే ఈ జిల్లాబోర్డుల పరిపాలనా అధికారాలను Special officer లకు deligate చేయవలెనని ఒక తీర్మానాన్ని చేసాము. అప్పుడే సాధ్యమైనంత వరకు ఈ జిల్లాబోర్డులను abolish చేయాలనే అభిప్రాయం శ్రీ రాజగోపాలాచారి గారికి ఉండేదని మేము అంతా కూడా అభిప్రాయపడ్డాం. కాని అలా జరగలేదు. తత్ఫలితంగా ఈనాడు ఈ జిల్లాబోర్డు పరిపాలనా వ్యవహారాన్ని గురించి ఉత్పన్న మైన సమస్యలను చూస్తే 'కాశీమజిలీల' లాగా కనపడుతుంది. ఈ కాశీమజిలీలు ఏమిటో. మన వావిలాల గోపాలకృష్ణయ్యగారు బాగా విశదం చేశారు. ఆనాడు

వచ్చిన main issue ఏమిటంటే జిల్లాబోర్డులను ఉంచడమా? లేదా? అనేది. ఉంచితే ఇపుడున్న స్వరూపంలో ఉంచడమా? లేక మరి ఏదైనా స్వరూపంలో ఉంచడమా అని. ఈ సమస్యను గురించి ఒక నిర్ణయం తీసుకోడానికి కాలవ్యవధి అవసరమైనందున ఆనాడు Special Officer ల నియామకం చేయవలసి వచ్చిందే తప్ప, election జరపడానికి డబ్బులేదనిగాని, మరి ఏదో రాజకీయ అవాంతరాలు ఉన్నాయనిగాని కాదు. కాని ఈ బిల్లులోని "Statement of Objects and Reasons" ను చూస్తే ప్రభుత్వం ఈ జిల్లా బోర్డులను ఏ విధంగా reconstitute చేయాలనే దానిని గురించి నిర్ణయం చేసుకోవడంకోసమే ఈ వేళ జిల్లాబోర్డుల పరిపాలనను మళ్ళీ one year వరకు Special Officer లకు అప్పజెప్ప దలచినట్లు కనబడుతోంది. దీనిని బట్టి చూస్తే గత 4 సంవత్సరాలుగా ఈ జిల్లా బోర్డుల యొక్క స్వరూపం యెలా ఉండాలి? అసలు వీటిని ఉంచాలా, లేదా అనేదానిని గురించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోలేకపోయినట్లు కనబడుతుందే తప్ప ఇంకా వేరేకారణాలేమీ కనబడవు. అసలు ప్రధానవిషయాన్ని అనవసరంగా side track చేస్తున్నారేమో అనే సందేహం కూడా కల్గుతోంది. 'అదిగో ఆంధ్ర రాష్ట్రంవచ్చింది. ఇదిగో డబ్బులేదు, ఈ General Elections దగ్గరకు వచ్చినాయి. రేపు విశాలాంధ్ర వస్తుంది, తర్వాత పార్లమెంటు election వస్తుంది,' అనిసాకులు చెపుతున్నారు. ఇవి అన్నీ కూడ అసలు main issue ను side track చేయడాని కుద్దేశింపబడినవే తప్ప అసలు యీ విషయంలో ఒక నిర్ణయం తీసుకోడానికి మీకు శక్తిలేదని నేను నిర్భయంగాఅంటున్నాను. అందువలన ప్రభుత్వాన్ని ఒక్క విషయం గట్టిగా అడుగదలచుకున్నాను. "నాలుగు సంవత్సరములలో ఒక సమస్యపై మీరు ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతే ఈ నాడు ప్రజల ముందు ఏ కార్యక్రమాన్ని వుంచి దానిని అమలు జరిపించడానికి మీకు శక్తి ఉన్నది" అని బహిరంగంగా మంత్రి వర్గాన్ని ప్రశ్నిస్తున్నాను.

"అందుకోసమే నేను deliberate గా మంత్రివర్గాన్ని ఆరోపిస్తున్నాను. 'మీ minds creative గా పనిచేయడం లేదు - అవి కేవలం routine basis మీదనే పని చేస్తున్నవని.' ఎప్పుడైనా నేను గోపాలరెడ్డిగారిని ఏమండీ! ఈ పనిని చెయ్యండి, ఆ పనిని చెయ్యండి అంటే, "అయ్యో మనకు యీ విషయంలో ఎక్కడా precedent లేదు. ఇప్పటి rules ఒప్పుకోవు" అని అంటూవుంటారు. కాని ఈనాడు దేశంలోని పరిస్థితులు ఏమిటి? వాటినిబట్టి మనం ఏ పద్ధతులలో నడవాలి? అవసరమైతే యిప్పటి రూల్సును సవరించుకోవాలి అని చెప్పగలిగే ధైర్యంమాత్రం కన్పించదు. ధైర్యమేలేదో లేక ఆలోచించడానికి అవకాశంలేదో నాకేమీ అర్థం కావడంలేదు. ఆలోచించే అవకాశంలేదనే నేను కొంతవరకు అనుకొంటాను.

Sri M. Rajeswara Rao] [25th September 1956

ధైర్యం సంగతి భగవంతుడెరుగు. ఎందుకంటే ఈవేళ మనమంత్రులకు పరిపాలనా వ్యవహారాలకంటే ఊళ్లవెంట ప్రయాణాలు చేయటం, వెళ్లినచోట్లనల్లా రాళ్లను పాతడం, లేక బొమ్మలను ఎక్కడో unveil చేయటం లేక మీటింగులలో పాల్గొనడం, ఈ కార్యక్రమాలమీదనే మోజు హెచ్చింది. అంతేకాని ఎక్కడైనా ఒక్క Minister నెలలో పట్టుమని ఒక్క 20 రోజులైనా Secretariat లో కూర్చొని పనిచేసి వుంటారా అని సందేహంచేత ఈవేళ మీరు వేసిన జిల్లా బోర్డు Advisory Boards ను గురించి దానిని చాలామంది complaints చేస్తున్నారు. ఈ జిల్లాబోర్డు Advisory Committee లు మాకు ఏమి ఉపయోగకరంగా లేదంటున్నాను. కాని జిల్లాబోర్డు అడ్వయిజరీ బోర్డులనే కాదు, మంత్రివర్గాన్ని కూడా అలాగే అనవలసి వస్తుంది. రాజ్యాంగ చట్టంలో మిమ్ములను గవర్నరుగారి Council of Ministers అని చిత్రింపబడింది. అనగా మీరు గవర్నరుకో లేక ఉద్యోగస్థులకో advice చేసేవారా? లేక నిజంగా పరిపాలన చేయడంలో మీకేమైనా బాధ్యత వుందా అనే సందేహం కూడా కలుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో నిజంగా ఈ మంత్రివర్గం కూడా మాకు అవసరంలేదేమో, Governor పరిపాలనే సరిపోతుందేమో అనేటటువంటి అభిప్రాయాన్ని మీరు సభ్యులకు కలుగచేస్తున్నారని నేను భావిస్తున్నాను. లేకపోతే after all ఒక నిర్ణయం తీసుకోడానికి మీకు ఇంతకాలం పడితే పరిపాలనను మీరేమి సాగించగలరని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. నేను ఎన్నోసారులు మాట్లాడుతూ మనం నూతన పరిపాలనాయంత్రాన్ని రూపొందించాలి, యిప్పటి పరిపాలనాయంత్రాన్ని సంస్కరించాలి అని చెప్పుతున్నప్పుడు గోపాలరెడ్డిగారు అంటూఉంటారు: "రాజేశ్వరరావుగారు ఏదో కుఱ్ఱవాడు ఏదో చెబుతున్నాడు. ఇంకా 30 ఏండ్ల వయస్సైనా రాలేదు. అనుభవంలేని మాటలు ఏమేమో చెప్పుతుంటాడు. ఏదో ఆలోచిస్తాంలే అని ఒక సమాధానంచెప్పితే పోతుందని" అనుకుంటారు. నేను ఎన్నోసారులు services ను reorganise చెయ్యాలి, జిల్లా బోర్డులను reorganise చెయ్యాలి అంటూంటే ఈ విధంగా సమాధానం చెపుతూ వచ్చారు. కానీ ఈవేళ Central Government వారు appoint చేసిన "Appleby" అనే ఒక ఆయనను services reorganisation గురించి report యిమ్మంటే ఆయనగారు ఈ పరిపాలనా విధానం అంతా చండాలంగా ఉంది దీనిని వెంటనే మార్పు చేయాలని తమనివేదికలో స్పష్టంగా వ్రాశారు. నేను మొన్న గోపాలరెడ్డిగారిని యీ రిపోర్టును గురించి అడిగాను. ఏమండీ? నేను చెప్పినప్పుడు మీరు "కుఱ్ఱతనంగా కన్పించింది, ఇప్పుడు ఈ రిపోర్టును గురించి ఏమంటారు" అని. అప్పటికి అన్నారు గోపాలరెడ్డిగారు "అవునబ్బాయి ఇది జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయమేనని" అందుచేత నేననేదేమిటంటే, మీ మంత్రివర్గం ఏవిషయాన్ని గురించి ఏదీకూడ creative spirit తో ఆలోచించడంలేదు అని. కేవలం Files వస్తే గుమాస్తా

సంతకం ఉందా ? Superintendent సంతకం ఉందా, Secretary సంతకం ఉందా ఉంటే నేను కూడా సంతకం పెట్టవచ్చు అనే ఆలోచనలో వున్నారని. మీరేమీ కొత్త విషయాలను ఆలోచించటంలేదు అని ఈ మధ్యనే ఈ శాసనసభలో ఒక మంత్రిగారు సమాధానాలు చెప్పుతున్నప్పుడు బహుశా ఈ మంత్రివర్గంలో కాదు, ఇంతకుముందు మంత్రివర్గంలోననుకుంటాను. "ఏమండీ సమాధానం ఇలాచెప్పారు" అని ఒకరు ప్రశ్నించగా "నాకు Secretary గారు అలాగే వ్రాసి ఇచ్చారు నేను ఆలాగే చెప్పాను" అని సమాధానం యిచ్చారు ఆ మంత్రిగారు. ఇప్పుడు ఆ మంత్రి గారి పేరు చెప్పటం అసభ్యంగా ఉంటుంది. అందుచేత ఈ విధంగానే మంత్రులు తయారైతే మంత్రివర్గం కేవలం జీతాలు పుచ్చుకొని ఊళ్లవెంట తిరగటానికో లేక పోతే ప్రభుత్వంతరపున publicity చేయడానికో! అంతకంటే వీరు చేసేదేమిటి? అనే భావం ప్రజానీకానికి కలుగుతుంది. కాబట్టి, అలాంటి పరిస్థితిని కలుగజేసి ప్రజలకు అసంతృప్తిని కల్గించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. 'మీరు ఉంచండి, తీసివేయండి. ఏదో ఒక నిర్ణయం చేసుకొని ప్రజల ముందర పెట్టండి' అని చెప్పు తున్నాను. 'మీరు ఒక నిర్ణయం తీసుకొన్న తర్వాత, ఈ నిర్ణయాన్ని అమలు పరచ డానికి మాకు ఈ ప్రతిబంధకాలున్నవని చెప్పండి. మేము తప్పకుండా దానికి ఒప్పుకుంటాం.' అంతేకాని ఏనిర్ణయం తీసుకోకుండా ఏవేవో సాకులు చెపుతూ ప్రజలకు అనిశ్చితమైనటువంటి అభిప్రాయాన్ని జిల్లాబోర్డుల విషయంలో కల్గించ వద్దని, ఈ సమస్యను గురించి మన పార్టీకి, ప్రజలకు అసంతృప్తిని కలుగచేయడం మనకుగానీ మన రాష్ట్రానికిగానీ మన భవిష్యత్తుకుగానీ లాభదాయకం కాదని మనవి చేస్తూ మీరు ఈ విషయంలో సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయాన్ని తీసు కోవాలని ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను."

SRI B. RAMA REDDI :— అధ్యక్ష మహాశయా ? ఈనాడు మన ముందున్న యీ జిల్లాబోర్డులను మరొక సంవత్సరం పొడిగించాలనే బిల్లు కొత్తది కాదు. ఇది ఏనాడో అనుకున్నదే. పోయిన పర్యాయం Exetension కు పెట్టి నప్పుడు, పార్లమెంటరీ Elections వస్తాయి. తప్పకుండా మళ్లీ extend చెయ్యాల్సి వస్తుంది, అని అనుకున్నాం. అనుకొనికూడా మరి ప్రభుత్వంవారు ఆనాడు ఏదో ఒక విధమైన సలహాలను, నమ్మకాలనుచెప్పి మరల పాతపాట పాడటంచూస్తే ఇదిఏదో ఒక ఉద్దేశంచేత, Special Officers యొక్క అధీనంలోనే ఈ District Boards ను పెట్టి, ఒక నిర్ణయానికి రాలేక, ఆ వచ్చేదేమో తెలుసుకోలేక వారు తికమక పడుతున్నారనే విషయంలో మాత్రం రాజేశ్వరరావుగారితో నేను 100కి 100 పాళ్లు ఏకీభవిస్తున్నాను. ఏదో ఒకవిధంగా తేల్చడం మంచిది. ఎందు కంటారా? అదికూడా కాకుండా ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వంఅనే పేరుకే కేవలం

Sri B. Rama Reddy] [25th September 1956

కొంచెం కళంకప్రాయంగా ఉన్నదని నేను మనవిచేసు కొంటున్నాను. ఎందుకంటే District Boards ను ప్రజాస్వామికముగా ఉన్నటువంటి ప్రతినిధుల చేతులనుంచి లాగివేసి ప్రభుత్వాధీనంలోనే ఇన్నిరోజులు పెట్టడం అంటే ఈనాడు ప్రజలయందు ప్రజా ప్రతినిధులుగా ఉన్నటువంటి మన మంత్రులవారికే నమ్మకం లేకుండా పోవడం అన్నమాట. ఒకరినొకరు అన్నదమ్ములుగా కాక, ఒకవిధమైన అపనమ్మక దృష్టితో చూచుకోవడం అంటూ ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. కానీ ఇంకొక లోపంకూడా యిందులోఉంది. ఈనాడు Special Officer గారి హోదాలో జిల్లా కలెక్టరుగారు District Board పరిపాలన నడపాలి. కలెక్టరు హోదాలో దానిని గురించి ఆయన సమీక్షచేయాలి. అయినపుడు ఏమవుతుందంటే ముద్దాయి న్యాయాధికారీ, యిద్దరూ ఒకరుగానే వుంటుంది. ఈ అర్ధనారీత్వం ఎన్నిరోజులు? అటుకాకుండా మరల 1957 December వరకు దీనిని ఎట్లాగో తిరిగి extend చెయ్యాలనే సంగతి మనకు తెలిసినప్పుడు, ఒకసంవత్సరం అయినా కానీ, గాక ప్రజా ప్రతినిధులుగా ప్రజలలో ముఖ్యులైన వారిగా వెనుక జిల్లాబోర్డుల president లు గా నున్నవారిని, మరి ఈ స్థానికసంస్థల్లో ఒకవిధమైన అనుభవం గల్గినవారిని ఎన్నుకొని పూర్వం అనేకసారులు యుద్ధసమయాల్లో కూడా ఇట్టి Board లను నామినేటుచేసి పరిపాలనను సక్రమంగా నడిపినారు. కాబట్టి అదే పద్ధతిలో ఇక్కడ చేసినట్లు అయితే ఇప్పుడు శాసనసభ్యులుగానీ మరే ప్రజలుగానీ పదేపదే అనుకొంటున్న యీ అపవాదును తొలగించినవారు అవుతారని Chief Minister గారికి నేను ఒక విధమైనటువంటి సలహానిస్తూ యీ అవకాశం యిచ్చి నందులకు అధ్యక్షులవారికి వందనము లొనర్చుచూ నా వుపన్యాసమును ముగించు చున్నాను.

SRI P. GUNNAYYA :— అధ్యక్షా ? ఈ జిల్లాబోర్డు బిల్లును నేను బలపరుస్తున్నాను. కానీ పరిపాలనా విధానాన్ని చాలామంది ప్రతిపక్ష సభ్యు లయితేనేమి యిరుపార్టీ సభ్యులయితేనేమి అన్నివిధాలా చర్చించారు. నేనుకూడా కొన్నివిషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలుచుకున్నాను. జిల్లాబోర్డు Extension లను రద్దుచెయ్యడమా, మానడమా అన్నటువంటి ప్రశ్నమీదనే రాజగోపాలాచారి మంత్రివర్గం సమయంలో ఈ Special Officers పరిపాలనక్రింద ఇవ్వడం జరిగింది. అయినప్పటికీకూడా ఈ ఆలోచనలతోనే రెండుసంవత్సరము లయింది. జిల్లాబోర్డు పరిపాలనా విధానం Special Officers చేతులలో పెట్టారు. ప్రతి Session లో కూడ జిల్లాబోర్డుల పరిపాలనావిధానం బాగులేదనిన్నీ యీ జిల్లాబోర్డు Special Officers సరిగా పనినిచూడటంలేదనిన్నీ మంత్రివర్గంతో పదేపదే చెప్పుతున్నాం. దాని నేమాత్రము సర్దుబాటు చేయలేదనే నేను అనుకొంటున్నాను.

దీనికి చిన్న ఉదాహరణ ఒకటి చెప్తాను. జిల్లాబోర్డుల పరిపాలన బాగున్నదని మన మంత్రివర్గం దృష్టిలో ఉన్నది. మొన్న July లో పిల్లలను School లో Admission చేయడానికని pocket ఖర్చు అని కొంతమంది Admission fees అని కొంతమంది, చాలా అల్లరులుచేసి తల్లితండ్రులదగ్గిర బీదపిల్లలదగ్గర తీసుకోవటం జరిగింది. అలాంటప్పుడు జిల్లాబోర్డు Special Officers కు కొంతమంది తల్లిదండ్రులు విద్యార్థులుకూడా wire చేశారు. అయినప్పటికి D. E. O. గారుమాత్రం వచ్చి తనిఖీ చేశారు. కానీ Special Officer ఏ గ్రామానికిఅయినా వెళ్ళలేదు. అలాగే ఈ జిల్లాబోర్డులకు గ్రామాలనుంచి ఎక్కువపన్నులు, Land cess వగైరాలు వస్తున్నాయి. అలాంటి పల్లెగ్రామాలలోని రోడ్లను బాగుచేయాలని పదేపదే శాసన సభ్యులు, ఆచుట్టుపట్ల ప్రాంతాలవారుకూడా అనేక అర్జీలు ఆ Special Officer లకు District Board P. A. లకు పంపించారు. ఇంతవరకుకూడా ఒక రోడ్డునుఅయినా బాగు చేయలేదు. ఇప్పుడు మా జిల్లాకు సంబంధించి గత రెండు సంవత్సరాలుగా పాతపట్టణం తాలూకాలో జమీందారుగారు వేసినటువంటి జిల్లాబోర్డురోడ్లను ఒక 20, 30 వేలరూపాయలు ఖర్చుపెట్టి మరమత్తు చేసినట్లయితే ఆరోడ్లు అన్ని బాగుపడుతాయని జిల్లాబోర్డు Special Officer గారికి అనేకదఫాలు నేను మనవి చేశాను. అది ఇంతవరకూ చేయలేదు. ఆపని చేయలేదు సరిగదా! ఇంక ఎక్కడ నైనా చెయ్యలేదా అంటే నిన్నమొన్ననే ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక list ను నేను చూచినాను. కర్నూలునుంచి గుంటూరువరకు 26 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒక తారురోడ్డునో Cement Road నో వేయుటకు గవర్నమెంటు లెక్కల్లో అగుపిస్తుంది. అలాగే కర్నూలునుండి అనంతపూరుకు ఒక Cement రోడ్డో, తారురోడ్డో వేయడానికి 19 లక్షల చిల్లర రూపాయలు అగుపిస్తుంది. ఆలాగే గుత్తినుండి మద్రాసుకు మంత్రులు వెళ్ళడానికో లేక మరెవ్వరు వెళ్ళ డానికో 17 లక్షలు అగుపిస్తుంది. శ్రీశైలం రోడ్డుకు 19 లక్షలో ఎంతో ఇచ్చారు. అది ముఖ్య యాత్రాస్థలం గనుక ఇచ్చారు. సంతోషమే. రోడ్లు లేవని ప్రతి గ్రామం నుండి మేము బాధపడుతూ ఉంటే, ప్రతి శాసన సభ్యుడూ బాగు లేదంటూ ఉంటే, ఇప్పుడీ గుంటూరు నుంచి కర్నూలుకు 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్డు వేయవలసిన అవసరం ఏమి వచ్చిందని ప్రధాన మంత్రిగార్కి నేను మనవి చేస్తున్నాను. అలాగే కర్నూలు అనంతపూరు విషయం. ఇప్పుడేమో బస్సులు వెళ్లు తున్నాయి. దానికెందుకు అన్ని లక్షల రూపాయలు ఇవ్వాలి. ఈ డబ్బు ఆ డబ్బు అంతా కలిపి ఒక జిల్లాలో నున్నటువంటి మట్టి రోడ్లను రాతి రోడ్లుగా చేసుకోవచ్చు. ఒక్కొక్క నియోజక వర్గంలో వంద గ్రామాలైనా

ఉన్నాయి. M. L. A. లు, జిల్లాబోర్డులు, గుమాస్తాలు ఏమి చేస్తున్నారని శాసన సభలోనే చెప్తున్నాం. కాబట్టి జిల్లాబోర్డెలెందుకో నాకు అర్థం కాలేదు.

జిల్లా బోర్డులుండాలని చంగల్రాయ నాయుడు గారు suggest చేశారు. ప్రతి Constitution నుండి యిద్దరు సభ్యులను ఎన్నుకొని పరిపాలన సాగించాలన్నారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ విషయమై శ్రద్ధగా ఆలోచించి పార్టీ మీటుంగులో కూడా ఆలోచించి జిల్లా పరిపాలనకు ఒక మార్గం చూపించేదుకు జిల్లా బోర్డులను ఏర్పాటు చేయించాలని ముఖ్య మంత్రి గారిని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చిన అధ్యక్షులవారికి నాధన్యవాదాలనర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI P. SURYANARAYANA :— అధ్యక్షా ! శాసనసభలో ఈ బిల్లు అప్పుడే రెండుసార్లు వచ్చినది. ఇదివరకు ఈ బిల్లు వచ్చినప్పుడు జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపిస్తామని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు జిల్లా బోర్డుల విషయమై సోదర సభ్యులంతా మాట్లాడారు. ఇదివరకు శ్రీకాకుళం జిల్లా బోర్డుకు గౌ॥ Speaker గారు అధ్యక్షులుగా వుండేవారు. అంకు క్రితం శ్రీకాకుళం జిల్లాలో ఒక్క హైస్కూలు మాత్రమే వుండేది. వీరు జిల్లాబోర్డు అధ్యక్షులయిన తరువాత 29 హైస్కూళ్లను నెలకొల్పారు. రోడ్లు అన్నీ బాగుచేయించారు. హాస్పటలులను అభివృద్ధి చేశారు. ఇప్పటికప్పుడే 3 సం॥ల నుంచి ఆసుపత్రులలో మందులు లేవు. రోడ్లన్నీకూడా పాడై పోయినవి. కొన్ని లక్షల రూపాయలు ఆ జిల్లా బోర్డులో నిలువచేయబడినది. ఆ ధనమంతా సద్వినియోగపరచబడినది రోడ్ల విషయంలోనూ, ఆసుపత్రుల విషయంలో జిల్లా కలెక్టరుగారుగాని, Special Officer గారుగాని శ్రద్ధతో పనిచేయడంలేదు. అందువల్ల రోడ్లు, ఆసుపత్రులు బాగాలేవు.

ఈ మధ్య మంత్రిగారు పర్యటనకు వచ్చినప్పుడు నేను వారివెంట వెళ్లినాను. చీపురుపల్లిలోని ఒక hospital కు వెళ్లినాము. అక్కడ మందులు లేవు. డాక్టరుగారు మాత్రం ఖాళీగా కూర్చున్నారు. Compounder కూడా లేడు. ఈ విషయాలను గురించి నేను యిదివరకు అసెంబ్లీలో చెప్పివున్నాను. మిగతా జిల్లా బోర్డులకు డబ్బులోటు వున్నదేమోకాని. మా శ్రీకాకుళం జిల్లా ప్రసిడెంటుగారి అధ్వర్యంలో బహు చక్కగా నడిచిందని చెప్పక తప్పదు. ఇప్పటికీకూడా లక్షల కొలది ధనం ఆ జిల్లా బోర్డులో వున్నట్లు తెలుస్తున్నది. అప్పుడు రహదారులు మొదలైనవన్నీ బాగుచేసుకోడానికి అవకాశముండేది. ఇప్పుడు మాత్రం రోడ్లు పాడై పోయినవి. Bunds సరిగా వేయకపోవుటవలన జారిపోతున్నాయి. అటువంటి వాటి విషయంలో Special Officers శ్రద్ధ తీసుకోవడం లేదు. అందు

వల్ల ప్రభుత్వంవారు వెంటనే ఆలోచించి జిల్లా బోర్డులను వెంటనే ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI P. BAPAIAH:—అధ్యక్షమహాశయా! ఈ జిల్లాబోర్డులను ఇదివరకు వాయిదా వేయడం విషయం ఎట్లావున్నా ఈమారు వాయిదా వేయడం చాలా సమంజసంగా వుంది. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందించకతప్పదు. ఇప్పుడు Special Officers పరిపాలన ఏవిధంగా వుంది అనే విషయం కాదు. అసలు జిల్లా బోర్డులు అవసరమా, కాదా? అనే విషయాన్ని ఆలోచించి నిర్ణయించుకోవలసియున్నది. 4 సంవత్సరములనుంచి ప్రభుత్వం నిర్ణయించుకోలేకపోయిందని శ్రీ రాజేశ్వరరావుగారు విమర్శించారు. నిజమే. ఇంత ఆలస్యం ఎందుకు జరిగిందో నాకుకూడా ఆశ్చర్యంగానే వుంది.

కొద్దిరోజులలో ఆంధ్ర-తెలంగాణాలు merge కాబోతున్నాయి. అక్కడ స్థానిక స్వపరిపాలన ఏ విధంగా వున్నదో కూడా మనం చూడాలి. అక్కడ పరిపాలనను మన పరిపాలనతో సమన్వయింప జేసుకోవాలి. అప్పుడు జిల్లాబోర్డులు రద్దుచేయడమో, ఉంచడమో చూచుకొనవచ్చును. కనుక యిప్పుడు ఎన్నికలు వాయిదా వేయడం సమంజసంగానే వుందని భావిస్తున్నాను.

శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా అసలు జిల్లాబోర్డు ఎందుకు? అనే విషయాలు మనం చర్చించవలసియున్నది.

జిల్లాబోర్డులకు సంబంధించిన ప్రాథమిక విద్యను ప్రభుత్వమువారే తీసుకొని పరిపాలించవలసినదిగా మనం కోరుతున్నాము. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో ప్రభుత్వంవారే తీసుకున్నారు. అన్ని జిల్లాలలోనూ ప్రభుత్వంవారే తీసుకోవాలని కోరుతున్నాము. 2 సంవత్సరాలలో ప్రాథమిక విద్యా పరిపాలన ప్రభుత్వంవారే తీసుకుంటారు. ప్రభుత్వ స్వాధీనంలో వుండే ఉన్నత పాఠశాలల్లో విద్యాబోధన జిల్లాబోర్డుక్రింద ఉన్నవానికన్న బాగా సాగుచున్నది. అట్టి పాఠశాలల్లో విద్య బాగా వస్తోందని ప్రతీతికూడా వుంది గనుక, జిల్లాబోర్డుల అధీనంలోవుండే ఉన్నత పాఠశాలలన్నింటినీ కూడ ప్రభుత్వంవారే తీసుకొని నడిపించినట్లయితే బాగా ఉంటుంది. ఇక వైద్యం విషయం, తాలూకా Head-Quarters లో వుండే హాస్పిటలులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పరిపాలన చేయాలని కోరుతున్నాను.

జిల్లా బోర్డుల క్రింద వున్నప్పటికంటె వైద్యాలయాలు ప్రభుత్వాధీనంలో వుంటే ఎక్కువ అవకాశాలుంటవి. ప్రజలకు చాలా సౌకర్యాలు కలుగుతాయి కనుక వైద్యశాలలన్నింటినీ ప్రభుత్వంతీసుకోవలయునని ప్రజలయొక్క అభిప్రాయం. ఇవన్నీ నెరవేరాలంటే ముఖ్యంగా జిల్లాబోర్డులను రద్దుచేయడం అవసరంకాదా!

Sri P. Bapaiah] [25th September 1956

ఇప్పుడు జిల్లాలోని కొన్ని కేంద్రాలలో జాతీయ విస్తరణ ప్రణాళికలు అమలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం వలన ప్రజావసరాలు తీరడానికి అవకాశముంది. ఇట్టి పరిస్థితిలో జిల్లాబోర్డులను వుంచడం, వాటికొరక ఎన్నికల తతంగం అంతా కూడా అనవసరం. గనుక ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత జిల్లాబోర్డుల విషయాలను జాగ్రతగా ఆలోచించి, వాటిని రద్దు చేయడానికే ప్రయత్నించాలని కోరుతూ, ఇప్పుడు వాయిదా వేస్తున్నందుకు అభినందిస్తూ విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, ఈ జిల్లా బోర్డుల సమస్య తేలకుండా మనలను వెంబడిస్తూనేవుంది. ఎలక్షనులు జరపడమో, లేక జిల్లా బోర్డులను రద్దుచేయడమో ఈ రెండిటిలో ఏదీ నిర్ణయించకపోవడం చాలా విచారకరమైన విషయం అని నేను భావిస్తున్నాను. ఒక్క పేట బాపయ్య గారు తప్ప మిగిలినవారెవ్వరూ ఈ బిల్లును support చేయలేదని చెప్పగలను. చంగల్రాయ నాయుడుగారు, కొండయ్య చౌదరిగారు, ప్రగడ కోటయ్యగారు కూడ ఈ Special Officers కు గడువు పొడిగించుటలో విముఖత వెల్లడించారు. Special Officers పరిపాలన ఎట్లా వున్నదీ చూచినప్పుడు చాలామంది అసంతృప్తి చెందినారు. రోడ్ల విషయంలో గాని, స్కూళ్ళ విషయంలో గాని ఎట్టి అభివృద్ధి జరగలేదు. అభివృద్ధి కావడానికి అవకాశం లేదు. గవర్నరుగారికయినా కొంత విశ్రాంతి వుంటుంది. కాని కలెక్టరుగారికి ఒక్కనిమిషం కూడా తీరిక దొరకదు. ప్రతి file కూడా కలెక్టరు చూడవలసి యున్నది. కలెక్టరుకు అధికారాలు తగ్గించాలని చెపుతూనే జిల్లా బోర్డుల అధికారాలను కూడా కలెక్టరులకు అప్పచెప్పడం న్యాయంకాదు. అందువల్ల Special Officers ను వేయుటకు ప్రతివాళ్లూ కూడ వ్యతిరేక భావంలోనే వున్నారు. ఈ విషయంపై అనేకమంది మాట్లాడారు. District Advisory Committees ను వేశారు. నిజంగా యింతకంటే దండగసంస్థ మరొకటి లేదనే చెప్పవలసి వున్నది. వీరికి ఎట్టి అధికారాలున్నాయో, అసలు ఎందుకు నిర్మించారో ఎవ్వరికీ తెలియదు. ఖర్చుపెట్టే డబ్బంతా దండగ. District Advisory Committee లను ఈ విధంగా నియమించడంకంటె వాటిని రద్దు చేయడమే చాలా మంచిదని అభిప్రాయపడుతున్నాను.

ఈ విధంగా District Board Advisory Committees ను వేయడం కంటె రద్దు చేయడం చాల మంచిదని నేను సూచిస్తున్నాను. దీని వల్ల ఉపయోగమేమి లేకుండా ఉన్నది. వాటిని గురించి మాట్లాడుతూ చంగల్రాయ నాయుడుగారు, అమ్మన్నరాజాగారు, ఇంక మిగిలిన వారందరు కూడా కమ్యూనిస్టు దృక్పథం గురించి చెప్పారు. "గత మద్రాసు శాసనసభలో రాజగోపాల చారి గారితో, మంతనాలు ఆడి జిల్లా బోర్డులు రద్దు చేయడానికి కారకులము అయినామని"

మంతనాలు ఆడలేదు కాని రద్దుచేయడానికి కారకులము మాత్రము అయినాము. దానికి మేము పశ్చాత్తాపము పడడం లేదు. 1948 వ సంవత్సరంలో ఎన్నికలు జరిగినాయి. 3 సంవత్సరాలయిన తరువాత 1951 లో దాని కాలం తీరి పోయింది. తరువాత రెండు సంవత్సరాలు గడువు పొడిగించారు. పొడిగించ వద్దు, వెంటనే elections పెట్ట మని రాజగోపాల చారి గారి మీద, ఆనాటి మంత్రి వర్గం మీద ఒత్తిడి తీసుకు వచ్చాము. కాంగ్రెసు పార్టీలోవారుకూడా కొంత మంది elections పెట్టాలనే కోరారు. మేము, కాంగ్రెసు పార్టీలో ఉన్నటువంటి వారు అంతా కూడా ఎవరైతే వెంటనే election లు కావాలని కోరారో వాళ్లందరు కలసి జిల్లా బోర్డులను రద్దు చేయడం జరిగింది. అంత వరకు మంచి పని చేశామనే అనుకుంటాను. ఆనాడు జరిగినటువంటి election లు adult franchise మీద జరగలేదు. Adult franchise వచ్చిన తరువాత తిరిగి ఎన్నికలు పెట్టండి అని కోరితే ఆంధ్ర రాష్ట్రం రాబోతున్నది, ఆంధ్ర రాష్ట్రంలో తప్పకుండా పెడతారని చెప్పారు. అప్పుడు మాకు ఉండేటటువంటి అనుమానాలవల్ల ఖచ్చితంగా ఫలానా తారీఖుకల్లా ఎన్నికలు పెట్టాలని వ్రాయండి అనికూడా చెప్పాము. కాని వారు మామాట వినలేదు. మా అనుమా నాలు రూఢి అయినాయి. ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పటికి జిల్లా బోర్డు elections వాయిదా వేస్తూ వచ్చారు. అప్పుడు మాకు ఏదో ఎక్కువ బలము ఉంది గనుక ఎన్నికలు పెట్టమన్నామని అన్నారు. అది పొరపాటని నేను చెపుతున్నాను. ఆ రోజున ఎంతబలము ఉందో ఈరోజున అంతబలము ఉన్నది. Seats తక్కువరావచ్చు. ఓట్లు దాదాపు అన్నీ వచ్చాయి. అందువల్ల కేవలం బలంమీద ఆధారపడి చెప్పటం లేదు. చాలచోట్ల పంచాయతీలలో ఎక్కువమందో, తక్కువమందో కమ్యూనిస్టు సభ్యులు ఉన్నారు. పంచాయతీ సభ్యులను ఎన్నుకోవడం జరిగితే కొంతమంది కాక పోతే కొంతమంది అయినా మావాళ్లు ఎన్నుకోబడుతారు. ఈనాడు ఉండేటటు వంటి principle ను కూడా ఆలోచించాల్సి ఉంది. కొండయ్యగారు, చెంగల్రాయ నాయుడుగారు పంచాయతీ member ల ద్వారా ఎన్నికలు ఎందుకు జరిపించ కూడదని అడిగారు. అందుకు ఒక కారణం ఉన్నది. ఈనాడు అన్ని గ్రామాలు పంచాయతీ పాలన క్రింద ఉండి ప్రతిగ్రామంలోను పంచాయతీ ఉండేటట్లయితే, అప్పుడు జిల్లాబోర్డులకు పంచాయతీద్వారా ఎన్నిక జరిపించేటట్లయితే కొంత ప్రాతినిధ్యం వహించడానికి వీలు ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ ఈ రకంగా ఉండి, జమీందార్లు,కోటీశ్వర్లు ఓటర్లను కొనడానికి తగిన శక్తి సామర్థ్యాలను కలిగి ఉండివాళ్ల చేతులలో డబ్బు ఉన్నంతకాలం కొన్ని చిక్కులు ఉన్నాయని మాత్రము చెపుతున్నాము. ముఖ్యంగా నందిగామ తాలూకా లాంటివి చూస్తే

Sri Pillalamarri Venkateswarlu] 25th September 1956

చాల కొద్ది పంచాయితీలు ఉన్నాయి. మొత్తం 5, 6 పంచాయతీల కంటె ఎక్కువ లేవు. ఇలాంటి పరిస్థితులలో పంచాయితీల ద్వారా ఇద్దరు Member లను ఎన్నుకోవడం అంటే ఏ 30 మందో కలిసి ఇద్దరిని ఎన్నుకోవడం జరుగుతుంది. అయినప్పటికి అందులో ఎంత కుంభకోణం ఎంత తతంగం చేయడానికి వీలు ఉంటుందో మనకు తెలుసు. ఇదివరకే పంచాయతీలను ఏర్పరుస్తామని చెప్పారు. ఇంతవరకు అన్ని చోట్ల ఏర్పరచలేక పోయినారు, Gazette notification అయింది పంచాతీలను వార్డులుగా divide చేయడం కూడా జరిగింది. అయినప్పటికి పంచాయతీ ఎన్నికలు పెట్టడానికి మాత్రము వాయిదా వేస్తూ వచ్చారు. ఏవో అనేక కారణాలు చెపుతూ వచ్చారు. అందువల్ల ఒక నియోజక వర్గంలో ఉండేటటువంటి పంచాయతీల ద్వారా ఎన్నికలు జరిపించే టట్లయితే సరైనటువంటి ప్రాతినిధ్యం వహించలేవు. ఇంతకంటె అధ్వాన్నమైన పరిస్థితి తెచ్చి పెడతారేమోననే భయం చేతనే వద్దని చెపుతున్నాము గాని మరేమీలేదు. కనుక దీని విషయం ఆలోచించమనడంకంటె ప్రభుత్వము వారేదైనా ఒక suggestion తీసుకు వచ్చినపుడు దానిమీద మా అభిప్రాయం చెప్పడానికి తేలిక అవుతుంది. పంచాయితీ ద్వారానే ఎన్నికలు జరిపించాలనే నిర్ణయానికి వచ్చినపుడు దానిని ఒక Bill form లో తీసుకువచ్చి మా ముందు పెడితే అప్పుడు ఏమిచేయాలో, ఎట్లా మార్చాలో దాని బాగోగులు ఏమిటో ఆలోచించడానికి వీలు ఉంటుంది. కాని ఏదో కొండయ్యగారు చెప్పారు, అది ఒప్పుకుంటేనే ఇక్కడ కూర్చునేటట్లు, లేకపోతే లేదు అంటే బాగుండదు. బాధ్యతగల మంత్రివర్గం ఉంది. వారు ఏదైన మంచి proposal పెట్టినపుడు అది మేము ఒప్పుకోకపోతే అప్పుడు మీ రేదీ ఒప్పుకోరంటే బాగుంటుంది. అంతేగాని అసలు proposal లేకుండా కాంగ్రెసు పార్టీలో ప్రతివాళ్లు చెప్పినది మేము ఒప్పుకోవాలంటే అసలు పార్టీ నడవడమే కష్టమౌతుంది. అప్పుడు అంతా సరైనటువంటి నిర్ణయానికి రావడానికి వీలు ఉండదనిమాత్రం నేను సూచిస్తున్నాను. అందువల్ల ఇప్పటికైనాసరే మంత్రి వర్గాన్ని త్వరలోనే ఒక నిర్ణయానికి రమ్మనమని చెపుతున్నాను. మరో రెండు రోజులు అదనంగా కూర్చుని అయినాసరే జిల్లాబోర్డుల విషయం తేల్చుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను. మేము ఇప్పటికీ adult franchise ద్వారానే జిల్లా బోర్డుల election జరగాలని కోరుతున్నాము. 1948 వ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి. ఇప్పటికి దాదాపు పది సం॥లు కావస్తున్నది. ఇప్పటికికూడా ఎన్నికలు పెట్టడానికి ముందుకు రాలేకపోతున్నాం. ఇన్నాళ్లనుంచి వాయిదా వేస్తూ వచ్చాం. ఇకముందు ఆంధ్రదేశంలో పార్లమెంటు Elections జరుగుతవి. ఆసమయంలోనైనా వాటితోపాటు ఈ ఎన్నికలు పెట్టడానికి ప్రయత్నించేస్తే బాగుంటుందేమోనని

25th September 1956] [Sri Pillalamarri Venkateswarlu

అభిప్రాయ పడుతున్నాము. తెలంగాణాలో కలిసే లోపుగానే ఈ ఎన్నికల కార్యక్రమం కొనసాగించడానికి ఏవిధమైన అభ్యంతరం ఉండదని నేను అనుకొంటున్నాను. డబ్బుసమస్య అంటారా? అది రోజూ చెప్పుకుంటూనే ఉన్నాము. రోజు ఇబ్బంది కలుగుతూనే ఉంది. అలాంటప్పుడు డబ్బు ఎక్కువ అవుతుంది గనుక జిల్లాబోర్డులకు Direct Elections పెట్టదలచుకోలేదు అని ఒక నిర్ణయానికివచ్చి ఒక proposal పెట్టినట్లయితే సబబుగా ఉంటుంది. ఆలోచించడానికి కూడా వీలుగా ఉంటుంది. అది ఇది కాకుండా కలెక్టరునే చేయమని చెప్పేట్లయితే బాపయ్యగారు చెప్పిందే నిజమైపోతుంది. ఎందుకీ కలెక్టర్లు? అధికారంలేని Advisory Body ఉండే దానికంటే అసలు జిల్లాబోర్డులనే రద్దుచేస్తే పీడవదలి పోతుందనే నిస్పృహకలిగి బాపయ్యగారు ఆ నిర్ణయానికి వచ్చినట్లు అవుపడుతోంది. కాని చక్కటి అధికారాలు ఇచ్చి పరిపాలన సక్రమంగా సాగించేటట్లయితే తప్పకుండా జిల్లాబోర్డులు ఉండాల్సిన అవసరం ఉన్నదని మాత్రం మనం గుర్తించాలి. పరిపాలన ఎంతసేపు మంత్రివర్గంచేతుల్లో ఉంటే సరిపోదు. అట్లా ఉండేటట్లయితే మంత్రివర్గాన్నే రద్దుచేసి ఢిల్లీలోవాళ్లకే అధికారాలుఇచ్చేస్తే సరిపోతుందని అనుకోవచ్చు ఇప్పుడేపన్నులు వేసేటటువంటి విషయాలు, డబ్బుకుసంబంధించిన వ్యవహారాలలోను మనకుఉన్నటువంటి అధికారాలను కేంద్రప్రభుత్వము తీసుకొంటున్నప్పుడు డబ్బులేక మనం ఎంతోబాధ పడుతూ ఉంటాము. అదేవిధంగా జిల్లాబోర్డుల అధికారాలను ఇంకా విస్తృతము చేయాల్సిందిపోయి వాటిని తగ్గించి చిట్టచివరకు జిల్లాబోర్డులే అవసరం లేవనేటటువంటి స్థితికి తీసుకురావడం సరైనటువంటి పద్ధతికాదని నేను విన్నవిస్తున్నాను. ఈ బిల్లు మొత్తంమీద చూశేటట్లయితే 1951 లో జరగాల్సిన ఎన్నికలు 10 సంవత్సరాలవరకు వాయిదా వేయడమే మీ ఆశయంగా అవుపడుతందిగాని మరొకటేమీ లేదు. ఇదికూడా ఒక Permanent piece of legislation క్రిందే ఉంది. 6 నెలలకో, సంవత్సరానికో ఒకతడవ వచ్చి వాయిదా వేయండి అని అడుగుతున్నారు. అడిగేవాళ్ళకు ఇష్టమున్నా లేకపోయినా కార్యక్రమంమాత్రం ఈ విధంగా జరిగిపోతున్నది. కనుక దీనిని మేముఅంగీకరించడానికి సిద్ధంగాలేము. పార్టీ meeting లో ఆలోచించి నిర్ణయానికి రండి అని వాళ్ల పార్టీలోవాళ్ళే చాల మంది చెప్పారు. ఆలోచించే నిర్ణయానికి వస్తారో మరేవిధంగా ఒక నిర్ణయానికి వస్తారో అది మాకు సంబంధించిన విషయంకాదు. ఏదిఏమైనప్పటికి దీనిని ఈ విధంగా ఆమోదించ కూడదనే అభిప్రాయం ఎక్కువమంది శాసనసభ్యులలో ఉన్నట్లు స్పష్టంగా బోధపడుతోంది. కనుక పంచాయితీద్వారా Election లు పెట్టించడానికైనాసరే, లేక మరేవిధంగా అయినాసరే ఖచ్చితంగా ఈ సమావేశంలోనే ఒక నిర్ణయానికివచ్చి జిల్లాబోర్డులయొక్క భవిష్యత్తు తేల్చాల్సిన అవసరం ఉన్నది.

Sri Pillalamarri Venkateswarlu] [25th September 1956

తెలంగాణలోకి పోయినతరువాత మనకు రాబోయేటటువంటి సమస్యలు చాల ఎక్కువగా ఉంటాయి. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుంటే దీనికి అవకాశమే లేకుండా పోవచ్చు. మద్రాసులో ఉండగా Elections పెట్టనుంటే ఆంధ్రరాష్ట్రంలో పెట్టుకోమన్నారు ఆంధ్రరాష్ట్రంలో పెట్టమంటే విశాలాంధ్రలో ఆలోచిస్తామనే స్థితివస్తున్నది. ఇలా ఎంతదూరం పోతుందో ఆలోచించమని మాత్రం మనవి చేస్తున్నాను. Bill లోని clause 4 లైనులే ఉన్నప్పటికి దాని effect మాత్రం చాలతీవ్రంగా ఉంటుందనే విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎవరు గెలుస్తారు, ఎవరు వస్తారనేది పెద్ద సమస్య కాదు. ఎవరో కొంతమంది గెలవడం, కొంతమంది ఓడిపోవడం జరుగుతుంది. ఎప్పుడు ఏ విషయం ఆలోచించుకొన్నా గెలవటం, ఓడటం ఓట్లు తప్ప ఇంకే విషయాలు వాళ్లకు పట్టినట్లు అవుపడడంలేదని నేను అనుకొంటున్నాను. పంచాయతీల ద్వారా పెట్టినా General Elections ద్వారా పెట్టిన కమ్యూనిస్టులు కొంతమంది వస్తారు. అలాంటప్పుడు అసలు రాకుండా ఉండాలని అనుకోవడం చాల పొరపాటు అవుతుంది. అట్లా అనుకోవడంవల్లనే క్రిందటితడవ ఎన్నికలలో కాంగ్రెసువారు ఓడిపోయారు. మళ్లీ ఆ స్థితే తెచ్చుకోవద్దు. ఈ సందర్భంలో ఈ బిల్లును ఏమాత్రం ఆమోదించలేమని, Election లు పెట్టాల్సిన అవసరం ఉన్నదని తెలియజేస్తున్నాను ఎన్నికలు జరపడానికి ప్రభుత్వము ఒక సూచన చేసేటట్లయితే దానిని గురించి ఆలోచించడానికి అవకాశంఉంటుందని విన్నవిస్తూ నేను ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :—అధ్యక్ష మహాశయా ! ఈ రాద్ధాంత సిద్ధాంతాలన్నీ District Boards చక్కగా జరగవనే ఉద్దేశ్యంతో చేసినవే. District Board non-officials స్వాధీనంలో ఉన్నప్పుడే ఏవో కొన్ని లోపాలు ఉన్నప్పటికి చక్కగా జరిగిందనే మన అందరి యొక్క అభిప్రాయము. అప్పుడు Government కు District Board కు సంబంధం ఉండేది. ఏదైన పని కావాలంటే District Board లో తీర్మానం చేయడమో లేక డబ్బు కావాలన్నప్పుడు President గారు Government కు వ్రాయడం గాని, లేక వారే M. L. A. గనుక ఆయన వచ్చినపుడు మంత్రిగారిని కలుసుకొని కావలసిన సౌకర్యాలు చెప్పుకోవడము చేసుకోవడము జరుగుతూ ఉండేది. ఆ విధంగా Government కు Distrit Board కు సంబంధం ఉంటూ ఉండేది. Special Officers ను వేసిన తరువాత ఆ సంబంధం విడిపోయింది.

Special Officer ను వేసిన తరువాత ఆసంబంధం పోయింది అయితే Special Officer ను ఎందుకు వేశారు అంటే, ఈ జిల్లాబోర్డులు అధోగతిలో ఉంచినందువల్లనే వారిని వేశారు. జిల్లాబోర్డులు చాలా అప్పులలో పడి ఉన్నందువలన

25th September 1956] [Sri R. B. Ramakrishna Raju

వీటిని మరల Non-officials చేతికి ఇస్తే, సక్రమంగా పనులు జరుగవేమో నని ఈలోటును పూడ్చుకోడానికి గాను మంచి Administrator చేతికి ఇస్తే, వారు చక్కగా Administration జరిపి, ఆదాయాన్ని అంతా సేకరించి, దానికి ఉండేటటువంటి అప్పులన్నీ తీర్చి జిల్లా బోర్డును మంచి స్థితికి తెస్తాడు అనే ఉద్దేశంతో Special Officer ను వేశారు. అయితే ఇప్పుడు ఏమి జరుగుతూఉన్నది అంటేDistrict Board కున్నూ, గవర్నమెంటుకున్నూ సంబంధం లేకుండ పోతూ ఉన్నది. మేము, M. L. As. ఇంకా ఇతర పలుకుబడిగలిగిన వారితో Special Officer వద్దకు పోయి, మేము ఏమి చెప్పినా నశేమిరా ఆయన చెవిలో వేసుకోవడంలేదు. గవర్నమెంటువారు ఒక బడ్జెటు తయారు చేసి పంపించినారు. దాన్ని తూ.చ తప్పకుండా అనుసరించ వలసియున్నదే గాని, దాంట్లో ఒక అక్షరము కూడ పొర్లించడానికి సాధ్యంకాదు అని వారు చెప్పుతున్నారు. అయ్యా రోడ్లకు డబ్బు లేదంటె, ఇంక పదివేలు రూపాయలు గవర్నమెంటును అడగండి అంటె, నేను అడగడానికి సాధ్యం కాదంటాను. గవర్నమెంటు వారు చెప్పినట్లు అక్షరాలా తూ.చ తప్పకుండా నడవలేనే గాని గవర్నమెంటును ఈ ప్రకారంగా చేయండి అని చెప్పడానికి అధికారంలేదు. అట్లు చెప్పితే, మాకే ఒక అపవాదంకూడ అవుతుంది అని వారు భయపడుతున్నారు. ఇటువంటి సందర్భంలో, ఇప్పుడు District Boards ను బాగు చేయవలెనంటే ఏమిచేయవలెను! రోడ్లు బాగుచేయవలెనంటె ఏమి చేయవలెను! వీటి యొక్క అధ్వాన్నస్థితేమో అందరికి తెలుసును. కాని డబ్బు లేదు. ఈ స్థితి ఎవరివల్ల వచ్చిందో, దానికి ఎవరు కారణమో దాన్ని గురించి చర్చించవలసిన అవసరం లేదు. ఇప్పుడు District Boards బాగుపడవలెనంటె, గవర్నమెంటు వాటికి కావలసిన డబ్బు ఇవ్వవలసి యుంటుంది. Special Officers నైనా పెట్టుకోండి, లేక మరెవరినైనా పెట్టుకోండి. కాని వారికి కావలసిన డబ్బు గనుక ఇచ్చినట్లయితే, అవి బాగుపడతాయి. అట్లు కాకుండా, ఇప్పుడు మీరంతా కోరినట్లు, Elections పెట్టి సభ్యులను, ప్రసిడెంటును ఏర్పాటు చేస్తే ఆ ప్రసిడెంటు ఏమి చేయగలడు? ఆయన ఏమి చేయడానికి సాధ్యము కాదు. ప్రసిడెంటును ఇప్పుడు వేయడానికి కాదు. వెంటనే వేయవలసిన అవసరం లేదు అని మీరు అభిప్రాయపడితేకూడ, ప్రస్తుత విధానాన్ని మీరు పొడిగించినాకూడ, మొట్టమొదట ఈ District Boards కు కావలసిన డబ్బు ఇవ్వండి. గవర్నమెంటు అప్పులు తీరకపోయినా నాకు సంతోషమే. వీటికి డబ్బు ఇచ్చినట్లయితే, నా అభిప్రాయములో వీటియొక్క deficit ను మొదట తీసిపారవేయండి. District Boards ఇకమీదటనైనా మంచి స్థితిలో ఉండేటట్లు చేయండి. వారికి వచ్చే డబ్బు వారు వినియోగించేటట్లు చేయండి. ఇప్పుడు ఒక జిల్లాబోర్డుకు

Sri R. B. Ramakrishna Raju] [25th September 1956

రావలసిన 10 లక్షల రూపాయలు సంపాదించడానికి ప్రయత్నం చేయకపోయి నట్లయితే, ఇంక నాలుగు సంవత్సరాలకు ఈ రోడ్లన్నీ పూర్తిగా పాడైపోయి, వాటిని బాగుచేయడానికి లక్షలకొలది డబ్బు ఖర్చుపెట్టవలసిన భారమంతా గవర్నమెంటుమీద పడుతుందని చెప్పుచున్నాను. కాబట్టి ఈ బాధంతా ఎందుకు, ఇప్పుడే ఈ deficit ను తీసిపారవేయండి. ఈ District Boards ను ఇక్లే Special Officers చేతిలో ఉంచిన, లేక ఎన్నికలు జరిపి ప్రసిడెంట్ల చేతిలో పెట్టినా, వాళ్లకు డబ్బు ఇచ్చినట్లయితేనే ఇవి బాగుపడతాయి. అప్పుడే District Boards సక్రమంగా తమ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చగలుగుతాయి. కనుక వాటికి కావలసిన డబ్బు ఇప్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అధ్యక్షా, సుమారు 18 మంది గౌరవసభ్యులు వారి వారి సూచనలు, సలహాలు ఇచ్చారు. అందుకు వారికి నా కృతజ్ఞతా పూర్వకమైన వందనములు. జిల్లాబోర్డులు ఏర్పాటు చేసే విషయములో ముఖ్యంగా రెండు అంశాలు తెచ్చారు - ఇవి ఉంచుతారా, లేక ఎత్తివేస్తారా అని. మన దేశములో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రులు ఈ మధ్యనే సభ జరిపి, జిల్లాబోర్డులు ఉండితీరాలనే నిశ్చయానికి వచ్చారు. కేంద్ర ప్రభుత్వముకూడ అదే అభిప్రాయపడుతున్నది. ఈ మంత్రివర్గము జిల్లాబోర్డులు ఉండితీరాలని అంతకుముందే నిర్ణయానికి వచ్చింది. అంతేగాని, ఏదో ఒక సాకుతో వీటిని ఎత్తివేయాలనే అభిప్రాయము ఈ మంత్రి వర్గానికి లేదని గట్టిగా గౌరవ సభ్యు లందరికి మనవి చేస్తున్నాను. క్రిందటితడవ extension కోరినప్పుడు, ఏ విధంగా ఎన్నికలు జరపాలనే ఆలోచనలో ఉండి వాయిదా అడిగాము. మేముకూడ చాల serious గా consider చేశాము. Direct Election ఉండాలా, Indirect Election ఉండాలా అని. అది నిశ్చయం కాలేదు కాబట్టి ఇవి postpone చేస్తున్నారని ఒక గౌరవ సభ్యులు చెప్పారు. అదికాదు కారణము. అది తీవ్రంగా మేము ఆలోచిస్తున్న సమయంలోనే తెలంగాణా మనలో కలవడం జరుగుతున్నది. అక్కడ మొన్ననే జిల్లాబోర్డుల Act pass అయిందని ఆ Minister గారు మొన్న Conference లో చెప్పారు. అక్కడ Nominated Boards పెట్టారు. మనదేమో Elected Boards అవుతాయి. కనుక అదీ, ఇదీ సమన్వయం చేసినతరువాత, ఇవి ఏర్పాటుచేస్తే బాగుంటుందనే అభిప్రాయముతో దీనిని తెచ్చామేగాని, కూర్మయ్యగారు చెప్పి నట్లు ఇదేమి కొందరు M. L. As యొక్క, మంత్రుల యొక్క conspiracy కాదు. అది చాలా పొరబాటు అభిప్రాయము. ఇందులో conspiracy ఏమిలేదు.

25th September 1956] Sri A. B. Nageswara Rao

Public గా అందరి గౌరవ సభ్యులముందర పెట్టి ఈ extension కోరబడుతున్నది. Special Officers ఎవరు మంత్రిగారి మేనత్తకొడుకులు కాదు. వారిని అల్లే ఉంచాలని అభిప్రాయపడుతున్నామనేందుకు. ఈ సందర్భంలో ఒక విషయము మనవి చేస్తున్నాను. ఇదివరలో District Board Presidents ఉన్నప్పుడు, ఒకటి, రెండు జిల్లాలలోతప్ప, అన్ని జిల్లాబోర్డులలోను deficit finance ఉండినది. అప్పుడు కంట్రాక్టర్లకు, 50, 60 లక్షలవరకు కూడ, జిల్లాబోర్డులు ఇవ్వవలసింది, ప్రభుత్వమే ఇచ్చి ఆ అప్పులు తీర్చవలసి వచ్చింది. రంగనాథ మొదలియార్ గారు చెప్పినట్లు ఇది finance question. తరువాత, జిల్లాబోర్డులను Special Oficers సరిగా నడిపించడంలేదనే మాట సరియైనది కాదు. ఎందుచేతనంటె, వాళ్లచేతిలో కొంత డబ్బుఉన్నది. ఆడబ్బును వారు సక్రమంగా ఖర్చు పెడుతున్నారా లేదా అనేదే ప్రశ్నగాని, రోడ్లు బాగలేవు, ఆస్పత్రులు బాగలేవు అంటె అందుకు వారిదేమి తప్పులేదు. రోడ్లు, ఆస్పత్రులు ఇవన్నీ బాగలేనిమాట నిజమే. నేను చాలా జిల్లాబోర్డులలో ఈ పరిస్థితులు చూచాను. అవి బాగలేనిమాట నిజమే. అందుకు కారణము మనయొక్క ఆర్థిక పరిస్థితి, జిల్లాబోర్డులకు డబ్బు ఇస్తామనుకొంటే, రాష్ట్ర ప్రభుత్వానికే అయిదుకోట్లు deficit ఉన్నదని అందరికి తెలుసును. జిల్లాబోర్డులు కూడా వాటివాళ్లమీద అవి తమ స్వశక్తితో నిలబడితేతప్ప వేరే మార్గము కన్పడడం లేదు. విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ "Railway Cess Fund నుంచి డబ్బు withdraw చేయడానికి Collector గారిని అడిగితే, ఆవిధంగా చేయడానికి వీలులేదన్నారని చెప్పారు." కాని వారికి తెలుసునో లేదోగాని, కిష్ణా జిల్లాబోర్డు, ఇంకా ఒకటి రెండు జిల్లాబోర్డుల విషయంలోను Railway Cess Fund నుంచి capital works క్రింద ఖర్చుపెట్టడానికి ప్రభుత్వము permission ఇచ్చింది. ఆ డబ్బుతో కొన్ని capital works కూడ చేస్తున్నారని వారికి మనవి చేస్తున్నాను రామక్రిష్ణరాజుగారు కూడ ఇది finance question అనే చెప్పారు. తరువాత District Boards కు ఖర్చు తగ్గించడానికిగాను District Boards నుంచి కొన్నిరోడ్లు High-ways కు, కొన్ని State Roads లోకి సంజీవరెడ్డిగారు తీసుకువచ్చారు. అంతేకాకుండా అదనంగా వారికి ఇచ్చిన allotment లో నుంచి 10 percent of the amount ఈ village roads కోసం, మరోదానికోసము వదలుకొన్నారు.

SRI R. B. RAMAKRISHNA RAJU:— ఆ 10 percent డబ్బు ఎంత అవుతుందో State మొత్తంమీద చెప్పగలరా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— సుమారు పదిలక్షలు లోపుగా ఉంటుందేమోనని నా అభిప్రాయము. అది వివరంగా చెప్పలేను. అందు

elected members of the District Planning and Development Committees from 10th December 1956 till 10th December 1957"

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అవును. అంటే అంతవరకూ Special Officers ఉండరు. (Interruption) అక్కరలేదు. అసలు main clause లో ఏమి ఉన్నదంటే Special Officers ఆ తేదీవరకు continue అవుతారు అని ఉన్నది.

Mr. SPEAKER:—No. It is not in order. I rule it out of order.

I now put clause 2 to the vote of the House.

Clause 2 was put and carried.

Clause 1 and the preamble were put and carried.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—I move Sir, that the annexure do stand part of the Bill.

SRI K. V. RAMANAYYA NAIDU:—What does it mean by saying that 'the Bill will come into operation at once'. Is it from to-day or from tomorrow?

Mr. SPEAKER:—You are right Mr. Naidu. The original Bill has already come into force. We are only extending it. Then where is the necessity for this annexure?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—I with draw the motion.

I move Sir, that the Bill be passed into law.

Mr. SPEAKER:—The question is:—

"That the Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1956 be passed into law."

The motion was carried and the Bill passed into law.

The House then adjourned to meet at 9 A. M., the next day.

APPENDIX I

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide answer to Legislative Assembly Question No. 295 Starred at page 59 supra)

EDUCATION AND ENDOWMENTS DEPARTMENT

G. O. Ms. No. 192, 28th January 1956.

Secondary Education—Improving the Standard of efficiency—Direct admission of pupils to Form II and III—Prohibition of—Prescription of age-limits—Orders passed.

Order—No. 192, Education and Endowments, dated 28th January 1956.

The Secondary Education Committee at its meeting held on the 11th and 12th of August 1955, discussed inter alia, the present deterioration of the standards of education in the State and the remedies to be adopted there for. It suggested the placing of certain checks on the admission of the students even at the commencement of the middle school stage with regard to their general equipment and age, etc. These suggestions were considered by the Government and a Press Note was issued on 24th September 1955 for the information of the public regarding the restrictions proposed to be placed on the direct admission of the students in lower forms from 1956-57 onwards.

2. Subsequently, one of the members of the Committee. Sri K. V. Punniah, Principal, Government Training College, Rajahmundry, made certain suggestions for amending some of the proposed conditions. The Government have carefully examined these suggestion and they have decided that the conditions recommended by the Secondary Education Committee need no alteration except in some slight regard They accordingly direct that with effect from the school year 1956-57, the following rules shall be observed for the admission of pupils into lower forms in Secondary Schools.

(1) From the school year 1956-57, no privately coached candidate shall be admitted in a form higher than the IInd Form. A candidate who is admitted in the second form should have completed 11 years on 15th August 1956.

(2) A privately coached candidate seeking admission into the I Form in 1956 should have completed 10 years on the 15th August 1956.

(3) From the school year 1957-58, no candidate who has been privately coached shall be admitted in a form higher than the I form.

[25th September 1956

A candidate who is admitted in the I form should have completed 10 years on the 15th August 1957.

(4) In subsequent years, a candidate who is admitted in the I Form should have completed 10 years on the 15th August of the year of the admission.

(5) No exemption shall be given to any privately coached candidate with regard to the age-limits prescribed above.

(6) The age restrictions referred to above shall not apply to pupils who seek admission into Form II in 1956, after having put in three years of study and satisfactorily completed at least the 6th standard in a Higher Elementary School. These restrictions shall not also apply to pupils who seek admission into the I Form in 1956 and in subsequent years after at least three years of study in a recognised Elementary School or two years of study in the Elementary Department of a Secondary School. The three years of study shall be in three different classes and not in the V standard alone or in the IV and V standards. The restriction shall not, however, apply to a pupil who has already joined the V standard in 1955 and wishes to seek admission into the I Form in 1956.

(7) In the case of candidates who seek admission into the I Form directly after receiving private coaching, the declaration of the age has to be signed by the father of the student concerned, and if the father is not alive, by the mother of the pupil, and if both the parents are not alive, by his legal guardian:

Provided that such declaration is not necessary in the case of a pupil who, after undergoing the full elementary education course, seeks admission in the I Form and that the date of birth recorded in his certificate given by the Headmaster of the Elemeatary School be taken as valid proof of his age.

3. The Director of Public Instruction is requested to submit necessary draft amendments to the Madras Educational Rules for the approval of Government.

(By order of the Governor)

S. A. IYENGAR,

Secretary to Government.

To the Director of Public Instruction (Andhra), Madras-6.
,, all Special Officers of District Boards.
,, all Executive Authorities of Municipal Councils.
,, the Inspector-General of Local Administration.

APPENDIX II

VIDE ANSWER TO QUESTIN NO 205 (STARRED) PUT BY SRI S. VEMAYYA, M. L. A., AT PAGE 65 SUPRA

Note on the work turned out by the Sanitary Engineering Department so far from its inception in the State for the provision of drinking water wells in rural areas.

The Public Health Engineering Department of this State started functioning under the direct control of the Chief Engineer, (General and Buildings). Subsequently the post of Sanitary Engineer was sanctioned in April 1955. The Sanitary Engineer is working under the supervision and control of the Chief Engineer. The National Water Supply and Sanitation Scheme for rural areas started functioning from 1st April 1955 under the administrative control of the Director of Public Heatlh and was transferred to the control of the Chief Engineer, Public Works Department (General and Buildings) with effect from *January 1956.* The work turned out by the Public Health Engineering Department for the provision of drinking water wells in rural areas is as follows:

The entire scheme was reoriented on proper lines and arrangements were made.

(1) for preliminary investigation of available water supply sources in all the villages, finally selected by the District Collectors;

(2) for conducting yield test of the existing water supply sources to see whether the existing supplies will be sufficient to cater to the needs of the existing population as well as ultimate population after 30 years;

(3) for getting analysis of water samples from existing sources to see whether the water is fit for human consumption;

(4) for preparation of plans and estimates for the villages finalised; and

(5) for procurement of the requisite materials well in advance as there was acute shortage of pipes, engines, pumps, M. S. Rods, etc, to enable field staff to go ahead with the work of providing protected water supply in the villages where the existing sources were found adequate and suitable and to investigate new sources for the villages, where there were no proper water supply sources or the existing water supply were unsuitable, all the 459 villages taken up in the four units under the National Water Supply and Sanitation Scheme for rural areas were divided into the following three categories:

Category I:—Villages, where the existing sources of supply was sufficient to cater to the needs of the village after qualitative analysis of water is conducted and where protected water supply could be provided straight away after completing the necessary appertinent works.

Category II:—Villages where the existing water sources were found insufficient, after conducting yield tests, necessitating deepening of wells, and improvements to the sources.

Category III:—Villages where there were no suitable water supply sources or where the existing source of supply was found unsuitable after qualitative analysis of water, and where investigation such as exploratory borings etc., would be necessary for providing new source of supply for the village.

As many villages as possible were inspected by the Sanitary Engineer and also by the Chief Engineer and detailed instructions were given to the Executive staff to proceed with the works. Details of progress made in the execution of the works started from March 1956 up to 10th Juny, 1956 are furnished below classifying the same under the three categories mentioned.

	Category I		*Category II*		*Category III*	
UNIT	works taken up	works completed	works taken up	works completed	wors taken up	REMARKS
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
Visakhapatnam	23	10	2	–	5	–
Macherla	8	4	4	–	3	–
Pattikonda	15	3	3	–	5	For two works the result of borings have been successful and excavation of wells started.
Kadiri	–	–	5	–	5	
Total	46	17	14	–	18	

It will be seen from the above statement that out of the sixty works taken up, 17 have been completed and protected water supply has been provided.

Confidential

APPENDIX III

[Vide Answer to Question No. 446 (starred) at page 68 supra]

GOVERNMENT OF ANDHRA

ABSTRACT

Panchayats: Temporary President—Appointment by District Panchayat Officers—Instructions issued.

Health & Local Administration Department

G. O. Ms. No. 931, L. A. Dated 27th June, 1956.

ORDER.

Under section 25 of the Madras Village Panchayats Act, the Inspector-General of Local Administation may appoint a member of the newly reconstituted Panchayat to discharge the functions of the president until the president is elected, the member so appointed being called a temporary president. In his Notification No. 504, dated 29-6-1951 the Inspector-General of Local Administration has delegated power to appoint temporary presidents to District panchayat Officers and Additional District Panchayat Officers. In his circular Roc. No. 33696/56 dated 19-5-1956, the Inspector-General of Local Administration has enjoined on District Panchayat Officers to exercise their best discretion in the matter of selecting and appointing members of the panchayat as temporary presidents. Complaints have been coming to the notice of Government that this discretion has not been exercised properly. The Government accordingly condsider it necessary to issue the following instructions for observance by the District Panchayat Officers in selecting members for appointment as temporary presidents:

(1) the oldest person among the elected members may be selected for appointment as temporary president; or

(2) the member who has held office as such for the longest period may be selected; or

(3) the most educated members may be so selected; or

(4) the retiring president or the ex-president of the panchayat if he is elected as member may be appointed.

2. The above does not indicate the order of priority but merely lays down the criteria for the selection of a member of the panchayat as temporary president. Where none of the above instructions are applicable, the District Panchayat Officer should make discreet enquiries

[25th September 1956

and select such person as may reasonably be expected to discharge his duties of temporary president properly.

(By Order of the Governor)
Sd/- E. L. JANARDHANA RAO,
for Secretary to Government.

To

The Inspector-General of the Local Administration, Andhra, Madras-14.

All District Panchayat Officers.

The Regional Inspectors of Municipal Councils and Local Boards.

APPENDIX IV

STATEMENT TO BE PLACED ON THE TABLE OF THE HOUSE IN REGARD TO LEGISLATIVE ASSEMBLY QUESTION NO. 296 (STARRED) BY SRI VAVILALA GOPALAKRISHNAYYA, M.L.A., (VIDE PAGE 71 SUPRA)

Sanskrit is taught in the following 93 ordinary High Schools.

Srikakulam District:

BOYS SCHOOLS

1. Board High School, Rajam
2. ,, Salur
3. ,, Mandasa
4. ,, Narasannapeta
5. ,, Tekkali
6. ,, Parvatipur
7. ,, Palakonda
8. Municipal High School, Srikakulam

Visakhapatnam District:

1. Municipal High School, Vizianagaram
2. Mrs. A. V. N. College, High School Vizianagaram
3. Board High School, Yellamanchili
4. ,, Chodavaram
5. ,, Narasipatnam
6. C. B. M High School, Vizagapatnam
7. B. P. M. Municipal High School, Vizianagaram.
8. Municipal High School, Bheemunipatnam.

25th September 1956]

East Godavary District :

1. Board High School Samalkot
2. ,, Ambajipeta
3. ,, Mandapeta
4. ,, Dowleswaram
5. ,, Ramachandrapuram
5. ,, Razole
7. ,, Amalapuram
8. ,, Narendrapuram
9. ,, Ryali
10. ,, Kothapeta
11. Municipal High School, Rajahmundry
12, M. S. N. C. High School, Jagannaikpur
13. U. L. C. M. High School, Peddapuram
14. V. T. High School, Rajahmundry

West Godavary District :

1. Board High School, Attili
2. ,, Akiveedu
3. ,, Chintalapudi
4. ,, Kovvur
5. ,, Kakaraparru
6. ,, Nidadavole
7. ,, Pedapadu
8. ,, Relangi
9. ,, Tanuku
10. ,, Tadepalligudem
11. ,, Undi
12. ,, Viravasaram
13. ,, Vegeswarapuram
14. S. T. V. N. High School, Pentapadu
15. Taylor High School, Narasapur
16. K. P. D. Theosophical High School, Eluru
17. S. J. M. High School, Bhimavaram
18. Municipal High School, Eluru
19. Municipal High School, Palacole

Krishna District (East)

1. Municipal High School, Gudivada
2. S. R. High School, Challapalli
3. Municipal Middle School, Gudivada
4. Board High School, Pamarru
5. Board High School Avanigadda
6. Hindu College High School, Masulipatam

[25th September 1956

7. Jai Hind High School, Masulipatam
8. Board High School, Kaikalur

Krishna District (West)

1. Gandhiji Municipal High School, Vijayawada
2. C. V. R. Municipal High School, Vijayawada
3. A. K. T. P. Municlpal High School, Tiruvur
4. Board High School, Tiruvur
5. „ Nandigama
6. „ Jaggayyapet
7. „ Nuzvid

Guntur District (North)

1. Hindu Collegc High School, Guntur
2. Majetty Guravaiah High School, Guntur
3. Taluk High School, Tenali

Guutur District (South)

MUNICIPAL SECONDARY SCHOOLS

1. M. H. School, Ongole
2. P. V. R. M. H. School, Ongole
3. M. H. School, Narasaraopet
4. N. R. & P. M. High School, Chirala
5. A. R. M. High School, Perala

DISTRICT BOARD SECONDARY SCHOOLS

6. Board High School, Vinukonda

AIDED SECONDARY SCHOOLS

7. B. B. High School, Vetapallem

Cuddapah District;

1. Municipal High School, Cuddapah
2. Municipal High School, Proddatur
3. Board High School, Rajampet
4. Sri Ramakrishna High School, Cuddapah

Kurnool District:

1. Board High School, Cumbum
2. Municipal High School, Kurnool
3. Municipal High School, Adoni

Anantapur District:

1. Board High School, Penukonda
2. Municipal High School. Tadpatri
3. Municipal High School, Hindupur

Nellore District:

AIDED SECONDARY SCHOOLS

1. V. R. C. High School, Nellore

DISTRICT BOARD SCHOOLS

25th September 1956]

2. Board High School, Kavali
3. ,, Gudur

Chittoor District:

1. Board High School, Chittoor
2. B. Z. High School, Chittoor
3. S. V. High School, Tirupathi

GIRLS SCHOOLS

I. Circle - Rajahmundry:

1. Municipal Girls High School, Visakhapatnam

II. Circle - Nellore:

2. B. H. H. G. H. School, Guntur
3. K. D. G. H. School, Nellore

In addition to this, provision also exists for the special study of Sanskrit in the Oriental Secondary and Middle Schools in the State. Orders have been issued instituting the study of Sanskrit in the following 11 more schools from the year 1956-57.

1. Samsthanam High School, Bobbili
2. Queen Mary's Secondary Training School for Women, Visakhapatnam
3. Municipal Girls High School, Kakinada
4. W. L. C. M. High School, Bhimavaram
5. Lady Ampthill Government Secondary and Training School for Women, Masulipatam
6, Stall Girls High School, Guntur
7. Board High School, Bhadrachalam
8. Board High School, Pakala
9. Board High School, Rayachoti
10. S. J. P. High School, Guntakal
11. Gandhi Memorial High School, Nandikotkur

The Government have a reed to bear the entire cost on account of this for a period of 3 years. With a view to encourage study by students in the Oriental Schools, it has been ordered that from the school year 1956-57, free tuition be allowed to all students studying in the Oriental Secondary Schools upto VI Form if the annual income of the parent is not more than Rs. 1,800.

Provision of Rs. 1,000/- has been made in the Budget for payment of scholarships to the Sanskrit students in the M. R. Sanskrit College of Vizianagaram.

*